




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 23 వెల : 4 ఆదివారం 05 జనవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12




## వ్యవసాయ భూములకే

# రైతు భరోసా

- 2వేలు పెంచుతూ...ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయం
- భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా సాయం
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం
- వ్యవసాయేతర భూములకు భరోసా లేదని స్పష్టీకరణ
- జనవరి 26 నుంచి పథకాల అమలుకు నిర్ణయం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,జనవరి4:** తెలంగా ణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవసాయేతర భూములను మినహా యించారు. రాళ్లు,రప్పలు, కొండలు, రోడ్లో పోయిన భేములు, క్రషర్లు నిర్వహిస్తునన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి. కేబినేట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్ మిగతా 2లో...

## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని

# కాంగ్రెస్

- గ్రామాల నుంచి పట్టణలకు పెరిగిన వలసలు
- గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉంది
- గ్రామిణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జనవరి 04:** వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలే దని ప్రధాని మోడీ విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయింద న్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇక, మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం మిగతా 2లో...

## కేసీఆర్ దేశాన్ని శాసించే

# రోజులు మళ్ళీ వస్తాయి

- చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలకలో ఓడిపోయాం
- ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయంగా మారింది
- సిఎం చేతకాని తనం బయపడుతోంది
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యలు



**/హైదరాబాద్,జనవరి4:** కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయని ..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి విశ్వాసం, చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం.. అన్నారు. ఏడాది అయినా కేసీఆర్ జపం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం దివాలా తీసిందని చెప్పే ముఖ్యమంత్రి.. పరిపాలన చేతకాకే మాట్లాడుతు న్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, మంత్రులకి సత్సంబంధాలు లేవని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ అప్పుల పాలు మిగతా 2లో...

# హైడ్రా మరో కీలక నిర్ణయం

- సమస్యలు పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్



**/హైదరాబాద్,జనవరి4:** హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఎల్లుండి (జనవరి 6) నుంచి హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలిసారిగా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదు స్వీకరించనున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్న 2:00 గంటల వరకు ఫిర్యాదులను హైడ్రా చీఫ్ స్వీకరించనున్నారు. అలాగే వారం రోజుల్లో హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. హైడ్రా పీఎస్ ఏర్పాటుపై రేపు (ఆదివారం) అధికారికంగా ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను 10 రోజుల్లోపు పరిష్కరించేలా నిర్ణయం తీసుకున్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. న్యాయ వివాదాలు లేకుండా పకడ్బందీగా ఫిర్యాదులను పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా మరో ముందడుగు వేసింది. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించేందుకు హైడ్ర గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసింది. ఇకపై హైడ్రా గ్రీవెన్స్ ప్రతీ సోమవారం ఉండనున్నట్లు సమాచారం. దీంతో పాటు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హైడ్రా పోలీస్‌స్టేషన్ కూడా సంక్రాంతికి ప్రారంభంకానుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఇకపై హైడ్రాకు సంబంధించిన కార్యకలాపాలు పూర్తిగా కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా నిర్వహించేందుకు వీలుగా హైడ్రా కమిషన్ రంగనాథ్ నిర్ణయం తీసుకున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా సేవలను అందుబాటులో ఉంచనున్నాయి. ఈ నేపథ్యంలో హైడ్రా గ్రీవెన్స్‌కు సంబంధించి ఫిర్యాదులను స్వీకరి ంచేందుకు అన్ని శాఖల అధికారులు గ్రీవెన్స్‌లో పాల్గొననున్నారు. బుద్ధభవన్‌లో జరుగనున్న ఈ గ్రీవెన్స్ లో ముఖ్యంగా నాలాలు, చెరువులు, ఇతర ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులు ఏవి వచ్చినా సరే న్యాయపరంగా ఇబ్బందులు కాకుంగా వారం నుంచి పది రోజుల్లోపు ఫిర్యాదుదారులు ఇచ్చిన కంప్లైంట్‌లను క్లియర్ చేసే విధంగా హైడ్రా ఓ ప్రణాళికను మిగతా 2లో...

## ఎప్పటికప్పుడు ఉద్యోగ ఖాళీల భర్తీ...


- 'ఫైర్' డ్రైవర్ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు


2లో

## చైనాలో హెచ్ఎంపీవీ

# వైరస్ వ్యాప్తి

- ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్క్ ధరించాల్సిందే



2లో

## బీసీ సంక్షేమ శాఖ బడ్జెట్‌పై

# మంత్రి పొన్నం సమీక్ష....

- బీసీ సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ శాఖాపరమైన బడ్జెట్ సన్నాహక సమావేశం



**/హైదరాబాద్,జనవరి4:**గత బడ్జెట్ లో బీసీ సంక్షేమ శాఖ ప్రతిపాదనలు, అమలు తదితర వాటిపై బీసీ సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ బడ్జెట్ పై శాఖాపరమైన సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో అధికారులను బడ్జెట్ కి కేటాయించే అంశాలపై తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీసీ సంక్షేమ శాఖ లో అమలు చేస్తున్న పథకాలను చేయూత ద్వారా వాటికి కేటాయించే బడ్జెట్ ప్రతిపాదనల పై పలు సూచనలు చేశారు. ఇప్పటికే ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు పెంచిందని దానిని మెనూ ప్రకారం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్‌లో పాఠశాలలు మిగతా 2లో...

## తొలి జాబితాను విడుదల చేసిన బీజేపీ పార్టీ



**న్యూఢిల్లీ, 04:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ తొలి జాబితాను విడుదల చేసింది. ఎన్నికల్లో పోటీ చేసే 29 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఈ మేరకు ఫస్ట్ లిస్ట్‌ను శనివారం రిలీజ్ చేసింది. న్యూ ఢిల్లీలో ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు పోటీగా మాజీ ఎంపీ పర్వేశ్ వర్మను బరిలోకి దింపింది. ఇక ఇటీవలే ఆప్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరిన ఢిల్లీ మాజీ మంత్రి కైలాశ్ గెహ్లాట్‌కు తొలి జాబితాలో చోటు దక్కింది. ఆయన్ని బిజ్వాసన్ స్థానం నుంచి పోటీకి దింపింది. కరోల్‌బాగ్ నుంచి దుశ్యంత్ చౌటాలా, రాజౌరీ గార్డెన్ నుంచి మాజిందర్ సింగ్, గాంధీ నగర్ నుంచి అరవిందర్ సింగ్ లవ్లీ పోటీ చేయబోతున్నారు.


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ప్రజాప్రతినిధుల క్వార్టర్లకు నోటీసులు

/హైదరాబాద్,జనవరి4: ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న ప్రజాప్రతినిధులకు తెలంగాణ అసెంబ్లీ అధికారులు నోటీసులు ఇచ్చారు. క్వార్టర్స్ ఖాళీ చేయా లంటూ నోటీసులు జారీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు హైదర్ గూడలోని కొత్త క్వార్టర్స్ కేటాయిస్తామని అధికారులు వెల్లడిం చారు. ఇప్పుడున్న క్వార్టర్స్ ప్రాంతంలో కాన్‌స్టిట్యూషనల్ క్లబ్ నిర్మించబోతున్నట్లు, అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి తలసాని , మాజీ ఎంపీ అంజనీ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా అన్ని క్వార్టర్స్‌కు నోటీసులు ఇచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు క్వార్టర్స్‌లో ఉన్న పలు షాపులకు సైతం అధికారులు నోటీసులు జారీ చేశారు.

## చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి

### - ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్క్ ధరించాల్సిందే




/హైదరాబాద్,జనవరి4: చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది. ఇప్పటివరకు రాష్ట్రంలో హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య శాఖ తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. హెచ్‌ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.

## హైడ్రా మరో కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించినట్లు తెలుస్తోంది. గత నెలలోనే హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభంకావాల్సి ఉంది. కొంత ఆలస్యమైనప్పటికీ కూడా హైడ్రా గ్రీవెన్స్‌తో పాటు హైడ్రా పోలీస్‌స్టేషన్ అందుబాటులోకి రానుంది. డీఎస్పీ స్థాయి అధికారి, ఎస్పీ స్థాయి అధికారితో పాటు సీఐలు, ఎస్ఐలు కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండనున్నారు. చెరువుల ఆక్రమణలు, నాలాల కబ్జాలు, కుంటల కబ్జాలపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తక్షణమే పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు ఐదువేలకు పైగా ఫిర్యాదు వచ్చాయి. ఇందులో అత్యధికంగా నగర శివారుల ప్రాంతాలైన మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల నుంచి ఎక్కువగా వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాలకు సంబంధించి స్థానిక ఎమ్మార్వోలు, రెవెన్యూ సిబ్బంది గ్రీవెన్స్‌లో పాల్గొనే అవకాశం ఉంది. వారు హాజరుకానిపక్షంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమాచారం ఇవ్వనున్నారు. మరోవైపు ఆక్రమణలపై హైడ్రా మరింత దూకుడుగా ముందుకు పోతోంది. ఇటీవల కాలంలో ఖాజాగూడ, మల్కాజ్‌గిరిలో ఆక్రమణలను హైడ్రా కూల్చివేసింది. హైడ్రా వద్దకు వస్తే తప్పకుండా సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఫిర్యాదుదారుడు అనుకోవాలనే ఉద్దేశంతో హైడ్రా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది.

## పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి సాయం

### - కేంద్రాన్ని కోరిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,జనవరి4: పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అన్ని రాష్ట్రాల వ్యవసాయశాఖ మంత్రులతో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల హాజరయ్యారు. 53,617 మెట్రిక్ టన్నుల సోయా సేకరించినట్లు తుమ్మల వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... వచ్చే ఐదేళ్లలో 4లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ విస్తరణ చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని అన్నారు. పసుపు, మిర్చి పంటకు మద్దతు ధర ప్రకటించాలని కోరారు.

## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూల గ్రామల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూల గ్రామాలకు అనుసంధానం చేశామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నాం.. పీఎం-కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుంది.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని వెల్లడించారు.

## వ్యవసాయ భూములకే రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబం వెయ్యేళ్లు జైలులో మగ్గాల్సి ఉంటుందని అన్నారు. అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల జోలికి పోకుండా ఇప్పుడు స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వివరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్ల పూర్తవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భంలో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివాతెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రి మండలి సుధీర్ఘ చర్చించింది. దీనితో పాటు పలు కీలక నిర్ణయాలకు మంత్ర మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను సీఎం మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్య మైన ప్రతి ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదించింది.

## కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయి

(మొదటి పేజీ తరువాయి)

చేసింది తప్పుడు ప్రచారం చేశారు.. పదేండ్లలలో నాలుగు లక్షల కోట్లు తాము అప్పులు చేస్తే, ఏడాదిలో లక్ష ముప్పై వేల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయం అయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. పిచ్చోడి చేతిలో రాయి అయ్యింది తెలంగాణ పరిస్థితని తెలిపారు. తన మీద ఆరు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేశారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కొట్లాడాలని కేటీఆర్ తెలిపారు. ఈ సంవత్సరంలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసి కమిటీలు వేసుకుందామన్నారు. ఆరు గ్యారంటీలలో అర గ్యారంటీ అమలు అయ్యిందా అని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ అమలు.. వందశాతం అమలు అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పానని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు పరిపాలన చాతనవడం లేదు.. సాతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.. నాలుగు లక్షల పెళ్ళిలు అయ్యాయి గానీ కళ్యాణలక్ష్మీ ఇవ్వలేదని ఆరోపించారు. 7500 రైతుబంధు కాదు.. 75 పైసలు ఇవ్వలేదని తెలిపారు. రైతు ప్రమాణపత్రం కేసీఆర్ హయంలో అడుగలేదు.. రైతుబంధు ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. 12 ధఫాలలో రూ. 80వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. రైతులని బదనం చేసే కుట్ర జరుగుతుంది.. రైతులని దొంగలాగా చిత్రికరించే కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఐటీ ఉంటే రైతు బంధు కట్ అంటున్నాడని.. సీఎం అంటే కట్టింగ్ సీఎం అయ్యారని విమర్శించారు. మరోవైపు.. కాళేశ్వరంని బదనం చేశారు.. మేడిగడ్డకి పర్రె పడడం కాదు.. రేవంత్ రెడ్డి బుర్రకి పర్రె పడ్డదని దుయ్యబట్టారు. కాళేశ్వరం పగుళ్ళు కాంగ్రెస్ కుట్రనేనని తెలిపారు. కోటిన్నర ఎకరాలకి నీళ్ళు ఇవ్వాల్సి వస్తుంది కాబట్టే కాళేశ్వరంని బాగు చేయడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

- ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన
- తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు
- సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే
- ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి



/హైదరాబాద్,జనవరి4: మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వహకులు సన్మానించారు. మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోఢీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. 'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించు కోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది.

## ఎప్పటికప్పుడు ఉద్యోగ ఖాళీల భర్తీ...

- 'ఫైర్' డ్రైవర్ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్,జనవరి4: రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలోని 'టీజీ ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇన్సిట్యూట్ 'లో శనివారం జరిగిన 196 మంది డ్రైవర్ ఆపరేటర్ల పాసింగ్ అవుట్ పరేడ్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 'గత పదేళ్లుగా నిలిచిపోయిన ఉద్యోగాల భర్తీని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తిరిగి పట్టాలెక్కించింది. భర్తీ ప్రక్రియలో ఏర్పడిన న్యాయపరమైన ఇబ్బందులను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ నియామక పత్రాలను అందజేస్తున్నాం. ఈ విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుంది. హోంశాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు' అని పేర్కొన్నారు. 'అగ్నిమాపక శాఖా సిబ్బంది సేవలు అభినందనీయం. ముఖ్యంగా ఖమ్మంలో వరదలు తలెత్తినప్పుడు వీరు కీలకంగా వ్యవహరించారు. ఎక్కడ విపత్తు తలెత్తినా మేమున్నామంటూ రంగంలోకి దిగి ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారు. అన్నగా.. పెద్దన్నగా నిలుస్తున్నారు' అని ప్రశంసించారు. ' ఏడాది వ్యవధిలోనే అగ్నిమాపక శాఖకు సంబంధించిన విభాగాల్లో 878 మందిని రిక్రూట్ చేశాం. రాబోయే రోజుల్లో ఈ శాఖను మరింత బలోపేతం చేస్తాం. అగ్నిమాపక శాఖ సిబ్బందిపై గురుతర బాధ్యత ఉంది. విపత్తులు తలెత్తినప్పుడు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ముందుండాలి' అని సూచించారు. '4 నెలల కఠోర శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 196 మంది డ్రైవర్ ఆపరేటర్లకు అభినందనలు ఉద్యోగాల్లో చేరిన తర్వాత నీతి, నిజాయితీగా వ్యవహరించాలి. మీ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి. ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి' అని సూచించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ దయానంద్, హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా, ఫైర్ డీజీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ శాఖ బడ్జెట్‌పై మంత్రి పొన్నం సమీక్ష...

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభం అయ్యేలోపు వారికి అందించే యూనిఫామ్స్ , పుస్తకాలు ఇతర వస్తువులు అందించాల న్నారు. బీసీ గురుకుల పాఠశాలలకు నూతన భవనాల కోసం ప్రతిపాదనలు పెట్టాలన్నారు. ఇప్పటికే గీతా కార్మికుల కోసం 10 వేల మందికి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ జరిగిందని దానిని అధిక మొత్తంలో పెంచుతామన్నారు. ఇప్పటికే సికింద్రాబాద్ లో ఏర్పాటు చేసిన విధంగా మోడ్రన్ దోభిఘట్ లు ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కుల వృత్తులకు ప్రాధానత్య ఇవ్వాలని సూచించారు. కుల వృత్తులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. కుమ్మరి వృత్తి వారి నుండి అధునాతన వస్తువులు మట్టి పాత్రలు కప్స్ , వాటర్ బాటిల్స్ తయారు చేసి మట్టి పాత్రల పై అవగాహన కల్పించాలని సూచించారు.

# ల్యాబ్ టెక్నీషియన్లకు, మేల్ ఆరోగ్య కార్యకర్తలకు సమీక్ష సమావేశం

## - జిల్లా వైద్యాధికారిణి డా.అన్నప్రసన్న కుమారి



**మంథని / పెద్దపల్లి, చేరాల రవీందర్ నేత, జనవరి-4 (న్యూస్ 9):** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నందలి కాన్ఫరెన్స్ హాలులో శనివారం ల్యాబ్ టెక్నీషియన్ లు, పురుష ఆరోగ్య కార్యకర్తలకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డా. జి. అన్నా ప్రసన్న కుమారి మాట్లాడుతూ.... పురుష ఆరోగ్య కార్యకర్తలు (ఎం పి హెచ్ ఏ మేల్ ) వారి జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వహించాలి, ఆ తరువాత వైద్య అధికారి ఆదేశించిన ఇతర సేవలలో, డాటా ఎంట్రీ పనిలో పాల్గొనాలి అని అన్నారు. మలేరియా నివారణ కార్యక్రమములో భాగంగా జనాభాలో 10 శాతం రక్త నమూనాలను సేకరించాలి అని అన్నారు. సమయ పాలన పాటించాలి, టూర్ ప్రోగ్రాం ప్రకారం విధులు నిర్వహించాలి అని, తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్దతులు కండోమ్ వాడడం పై అవగాహన కల్పించి పురుషులకు కుటుంబ నియంత్రణ కొరకు ప్రోత్సహించాలి, వారికి ఎన్. ఎస్ .వి. అనగా కోత,కుట్టులేని కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించాలి. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమములో భాగంగా సంబంధిత గ్రామాలలో జరిగే నిక్షయ్ శిబిరం లలో పాల్గొని 100 శాతం తెమడ పరీక్షలు చేయించుకునేలా చూడాలి అని అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్లు వైద్య అధికారి సిఫార్సు చేసిన వారి రక్త నమూనాల సేకరణ, నమూనాల పై వివరాల నమోదు విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించి రక్త నమూనాలు వృధా కాకుండా చూసి మళ్ళీ రక్త నమూన సేకరించవలసిన అవసరం లేకుండా జాగ్రత్త వహించాలి అని అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్లు లేని దగ్గర స్టాఫ్ నర్సు లు రక్త నమూనాలు సేకరించాలి అని అన్నారు. సంబంధిత రిపోర్ట్స్ అదే రోజు వీలు అయినంత తొందరగా రోగులకు అందేలా చూడాలి అని టి-హబ్ సిబ్బందిని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. బి శ్రీరాములు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే పోటీల్లో బంగారు, వెండి పతకలు సాధించిన మంథని విద్యార్థిని మెట్టు హాసిని రాష్ట్రరిఫరీ కమిషన్ కావేటీ సమ్మయ్య



**మంథని, చేరాలరవీందర్, జనవరి -04(న్యూస్ 9):** డిసెంబర్ 29,30,31 తేదీలలో మూడు రోజులపాటు మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్లో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో శిక్షకులు రాష్ట్రరిఫరీ కమిషన్ కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలోతెలంగాణ పెద్దపల్లి జిల్లామంథని కి చెందిన జపాన్ సిటోరియు కరాటే అకాడమీ విద్యార్థిని మెట్టు హాసిని సీనియర్ 66 కేజీలు 18 సంవత్సరాల కథ లో బంగారు పతకం, కుమితే విభాగంలో వెండి పతకం సాధించారని కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకాలు సాధించిన విద్యార్థిని జపాన్ సిటోరియు కరాటే జాతీయ ఉపాధ్యక్షులు పాలకుర్తి పాపయ్య, రాష్ట్ర కార్య నిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, కాయ్ రాష్ట్ర అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ ప్రసన్న, ఇన్స్ట్రక్టర్స్ నాగెల్లి రాకేష్, కావేటి శివ గణేష్, జడగల శివానిలు అభినందించారు.

# ‘ఫైర్’ డ్రైవర్ల పాసింగ్ అవుట్ పరేడ్ లో ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**- ఖాళీగా ఉన్న ప్రభుత్వోద్యోగాలను ఎప్పటికప్పుడు భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు....**

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు**







**మంథని, చేరాలరవీందర్, జనవరి -04 (న్యూస్ 9):** రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలోని ‘టీజీ ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ’లో శనివారం జరిగిన 196 మంది డ్రైవర్ ఆపరేటర్ల పాసింగ్ అవుట్ పరేడ్ కు ఆయన ముఖ్యఅతిథిగాహాజరయ్యారు.గత పదేళ్లుగా నిలిచిపోయిన ఉద్యోగాల భర్తీని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తిరిగి పట్టాలెక్కించింది. భర్తీ ప్రక్రియలో ఏర్పడిన న్యాయపరమైన ఇబ్బందులను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ నియామక పత్రాలను అందజేస్తున్నాం. ఈ విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుంది. హోంశాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు’ అని పేర్కొన్నారు. ‘అగ్నిమాపక శాఖా సిబ్బంది సేవలు అభినందనీయం. ముఖ్యంగా ఖమ్మంలో వరదలు తలెత్తినప్పుడు వీరు కీలకంగా వ్యవహ రించారు.ఎక్కడ విపత్తు తలెత్తినా మేమున్నామంటూ రంగంలోకి దిగి ప్రజల



ప్రాణాలను కాపాడుతున్నారు. అన్నగా, పెద్దన్నగా నిలుస్తున్నారు’ అని ప్రశంసించారు. ‘ ఏడాది వ్యవధిలోనే అగ్నిమాపక శాఖకు సంబంధించిన విభాగాల్లో 878 మందిని రిక్రూట్ చేశాం. రాబోయే రోజుల్లో ఈ శాఖను మరింత బలోపేతం చేస్తాం. అగ్నిమాపక శాఖ సిబ్బందిపై గురుతర బాధ్యత ఉంది. విపత్తులు తలెత్తినప్పుడు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ముందుండాలి’ అని సూచించారు. ‘4 నెలల కఠోర శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 196 మంది డ్రైవర్ ఆపరేటర్లకు అభినందనలు ఉద్యోగాల్లో చేరిన తర్వాత నీతి, నిజాయితీగా వ్యవహరించాలి.మీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి. ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి’ అని సూచించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ దయానంద్, హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా, ఫైర్ డీజీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారిని ఛాయాదేవి పదవి విరమణ మహోత్సవం

**ఛాయాదేవి గ్రీన్ కోడ్ అవార్డు గ్రహీత...**
**ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉత్తమ ప్రధానోపాధ్యాయుల అవార్డు**
**జిల్లా ఇంచార్జ్ విద్యాధికారి వాలుక హన్మంత్**





**మంథని / పెద్దపల్లి, చేరాలరవీందర్, జనవరి -04 ( న్యూస్ 9):**పెద్దపల్లి జిల్లా, ధర్మారం: గత ఎనిమిదేళ్లుగా ధర్మారం మండలానికి ఎంఈవో గా ధర్మారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తూ నేడు పదవీ విరమణ చేస్తున్న ఫినుమల్ల ఛాయాదేవి సేవలు ఆదర్శనియమనీ, మరువలేనివని ఇంచార్జి జిల్లా విద్యాధికారి, డి.సి.ఈ.బి సెక్రెటరీ వాలుక హన్మంతు శనివారం ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసి మాట్లాడారు. 1984 సంవత్సరంలో కేవలం 398 రూపాయల వేతనం తో ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగుపెట్టిన ఛాయాదేవిది సామాన్య మధ్యతరగతి కుటుంభం అనీ,పెద్దపల్లి స్వస్థలం.స్వాతంత్ర్య సమరయోధులైన తండ్రి శంకరయ్య గారి ప్రోత్సాహంతో ఉన్నత చదువులు చదివి మొదటగా ప్రాథమిక ఉపాధ్యాయురాలిగా పెద్దపల్లి మండలం లోని చందపల్లిలో తన ఉపాధ్యాయ ప్రస్థానాన్ని ప్రారంభించి,తర్వాత జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా, మండల విద్యాధికారిణిగా విద్యారంగంలో ఎనలేని సేవలను అందించిందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో శ్రమించిందనీ,ప్రధానోపాధ్యాయురాలిగా తను పనిచేసిన జూలపెల్లి,ధర్మారం ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థుల జీవితాల్లో చెరగని ముద్ర వేసిందనీ,పని చేసిన ప్రతీ పాఠశాలలో విద్యార్థులకు కేరిర్ గైడెన్స్ క్లాసులు, ప్రేరణా తరగతులు, వ్యక్తిత్వ వికాశ శిక్షణలు ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రోత్సాహించారనీ, విద్యాభివృద్ధితో బాటు ప్రతీ సంవత్సరం వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించి విద్యార్థుల్లో శాస్త్రీయ భావనలు పెంపొందించింద న్నారు.అలాగే ప్రతీ సంవత్సరం విద్యార్థుల్ని జిల్లా స్థాయి నుండి ఢిల్లీ వరకు ఎర్రకోట,అక్షరధామ్, పార్లమెంట్, తాజ్ మహల్, మధుర శ్రీకృష్ణ టెంపుల్,గోల్డెన్ టెంపుల్, వాఘా సరిహద్దులో సైనిక శిభిరాల సందర్శన,రెండు తెలుగు రాష్ట్రల్లోని రామప్ప, బాసరా, భద్రాచలం, పాపికొండలు, గోల్కొండ, చార్మినార్ వంటి అనేక చారిత్రక ప్రదేశాలకు విద్యార్థుల్ని విజ్ఞాన విహార యాత్రలకు తీసుకువెళ్లినారని పేర్కొన్నారు.. అలాగే ప్రతీ సంవత్సరం వివిధ పండుగల నిర్వహణ, మాక్ ఎన్నికల నిర్వహణ,వార్షికోత్సవాలను నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను ప్రదర్శింపజేసేవారనీ,పర్యావరణ పరిరక్షణలో భాగంగా నేషనల్ గ్రీన్ కోర్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిరక్షణ,కాలుష్య నివారణ,డెంగ్యూ నివారణ, అంటువ్యాధుల నిర్మూలన వంటి అంశాలపై అనేక అవగాహన సదస్సుల నిర్వహించటం చేశారన్నారు.ముఖ్యంగా పాఠ్యంశాలలో ఉన్న విషయాలను నిజజీవితంలో వినియోగపడేలా అవగాహన కల్పించేవారనీ,వీరి సేవలను గుర్తించిన ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ఛాయాదేవికి గ్రీన్ కోర్ అవార్డు ఇవ్వటం జరిగిందన్నారు.ధర్మారం మండల తహసీల్దార్ ఆరిపోద్దీన్ మాట్లాడుతూ.... సామాజిక సేవలో భాగంగా ఛాయాదేవి కొరమండల్ ఇంటర్నెషనల్, లయన్స్, ఆలయన్స్ క్లబ్బుల సహకారంతో పాఠశాల స్థాయిలో మండల స్థాయిలో అనేక కార్యక్రమాలను నిర్వహించటం గొప్ప విషయం అన్నారు పదవ తరగతిలో 10 జిపియే సాధించిన విద్యార్థులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర స్థాయిలో విమానయాణం చేసే అదృష్టాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందజేశారన్నారు. వందేమా తరం పౌండషన్ నిర్వహణలో రాష్ట్ర స్థాయిలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు తేవటంలో ఛాయాదేవి కృషి మరువలేని దన్నారు .తన వద్ద విద్యనభ్యసించిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రవేటు ఉద్యోగాల్లో ఉన్నత స్థాయిలో ఉండటం వారి ఉత్తమ సేవలకు తార్కాణమని పేర్కొన్నారు.జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సమయంలో పేదవాడి ఫిల్టర్, వ్యర్థలా పుట్టుక-సక్రమ నిర్వహణ పట్టిక, వంటి వినూత్న కార్యక్రమాలు విద్యార్థులతో చేయించి అనేక ఇన్స్పయిర్ అవార్డులు గెలుపొందటం వారి ప్రతిభకు నిదర్శమన్నారు.ప్రధానోపాధ్యా యురాలిగా పాఠశాల నిర్వహణలో ఉపాధ్యాయుల్ని సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి బాటలో నడిపారన్నారు . ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం గల ఛాయాదేవి తాను చేపట్టిన కార్యక్రమాలు అన్ని విజయవంతం కావటం లో తోటి ఉపాధ్యాయుల సమిష్టి కృషి మరువలేనిదని పేర్కొనటం ఛాయాదేవి గొప్పదనానికి నిదర్శనమన్నారు.వీరి యొక్క విశేష సేవలను గుర్తించిన విద్యాశాఖ ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒకసారి పెద్దపల్లి జిల్లా స్థాయిలో అవార్డులు రావటం వారి కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చి తన అసమాన్య ప్రతిభతో ఉత్తమ సేవలను అందించినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు చాయదేవికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్. మాలతిలత మండల నోడల్ ఆఫీసర్ పోతు ప్రభాకర్, డిప్యూటీ తహసీల్దార్ ఉదయ్ కుమార్,ఏఏపిసి చైర్ పర్సన్ లహరి,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, వివిధ మండలాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు నంద్యాల ఊరంతా పండుగ సంబరం

**ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన సందర్బంగా టీ బి రోగులకు పౌష్టికఆహార కిట్లు పంపిణి**





నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, టీడీపీ లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన సందర్భంగా నంద్యాల పట్టణం బొమ్మలసత్రం లోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంట్లో శనివారం ఘనంగా జన్మదిన వేడుకలను అభిమానులు కేక్ కట్ చేసి, పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో పెద్ద పెద్ద బ్యానర్లు, కటౌట్లు, వాల్ పోస్టర్లు వేసి జరుపుకు న్నారు. ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి ఇంటి ఆవరణలో టీ బి రోగులకు నంద్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్. వెంకటరమణ, జిల్లా టీ బి, కుష్ఠ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ శారదాబాయ్, డి పి ఎం ఓ డాక్టర్ అంకిరెడ్డి, టీ బి వ్యాధి జిల్లా ఆఫీసర్ డాక్టర్ వినయ్ లు కందిపప్పు, వేరుశెనగ పప్పు, బెల్లం, రాగిపిండి, ఫ్రీడమ్ ఆయిల్ తదితర పౌష్టిక ఆహార కిట్లు టీ బి రోగులకు అందించారు. అనంతరం రోగులకు, నిరుపేదలకు బి ఎస్ ఎన్ ఎల్ ( టెలికామ్ సంస్థ ) సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, శ్రీనివాసులు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఆఫీస్ ఇంచార్జి, టీడీపీ నాయకులు నరహరి విశ్వనాధ్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా గౌరవాధ్యక్షులు శశి శేఖర్ శర్మ, బైరెడ్డి శంకరమ్మ, కోడూరు సంజీవరెడ్డి, అజయ్, సూరి, కృష్ణారావు, భగీరథరెడ్డి, పోలిరెడ్డి, పుల్లయ్య, డి.నాగేశ్వరరెడ్డి, గోపాల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, పి శ్రీనివాసులు, శ్రీ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

**"తలసేమియా చిన్నారులకు, గర్భిణీ మహిళలకు రక్తదానం "**

ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభిమానులు దినేష్ రెడ్డి, మనోజ్ రాయల్ ల ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ప్రభుత్వం ఆసుపత్రి ఆవరణలోని బ్లెడ్ బ్యాంకు వద్ద తలసేమియా చిన్నారులకు, గర్భిణీ మహిళలకు రక్తదానం, స్నేహ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, అయ్యప్ప దీక్ష స్వాములకు బిక్ష ఏర్పాటు చేసి, సంఘమిత్ర బాలుర ఆవాస కేంద్రంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, దుప్పట్లు దినేష్ రెడ్డి, మనోజ్ లు పంపిణి చేశారు.అలాగే టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, అజయ్ ల ఆధ్వర్యంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన కేక్ కట్ చేసి రోగులకు పండ్లు, బ్రెడ్లు అందించి, రోగులకు, వారి బంధువులకు అన్నదానం చేశారు.అదేవిధంగా పాణ్యం మండలం మద్దూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం టీడీపీ నాయకులు గణపం పుల్లారెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు ను పురస్కరించుకొని కేక్ కట్ చేసి, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిల్లు అందించి, మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటి చైర్మన్ చాట్ల విజయ, చాట్ల జయగోపాల్, జయ నితున్ రెడ్డి, బి ఎస్ ఎన్ ఎల్ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, కొనిదేడు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కాలేజీలకు మధ్యాహ్న భోజనం అమలు



**విస్సన్నపేట:న్యూస్ -9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ రోజు నుండి కూటమి ప్రభుత్వ ఉత్తర్వుల దృశ్యా యధావిధిగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో జరిగినట్లు మధ్యాహ్న భోజన పథకం అమలవుతుందనీ తెలియ చేస్తూ ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నరసింహారావు,మండల విద్యా శాఖ అధికారి సుధాకర్,కళాశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,కళాశాల సిబ్బంది,పలువురు పాల్గొనడం జరిగింది,ఈ మధ్యాహన్న భోజన పథకానికి శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఉపయోగించుకుని విద్యార్థులు అందరూ తప్పనిసరిగా ప్రతి రోజూ కళాశాల తరగతులకు హాజరై చక్కగా విద్యాభ్యాసం చేసి అత్యధిక మార్కులు సాధించి కళాశాల కు మంచి ఉత్తీర్ణత సాధించాలి అని ఎంఇఓ సుధాకర్ విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు.

## టిపిసిసి అధ్యక్షునికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట, జనవరి 4 (న్యూస్ 9)** హైదరాబాద్ లోని హయత్నగర్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగలి వెంకట్రాం నరసింహ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి

# కిశోరి వికాసం-2 వ శిక్షణ కార్యక్రమం

**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** ఎన్టీఆర్ జిల్లా,విస్సన్నపేట మండల వెలుగు కార్యాలయ ఆడిటోరియంలో జరిగిన కిశోరి వికాసం-2 వ మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ అధికారులు 11 ఏళ్ల నుండి 18 ఏళ్ల వరకు విద్యా,వైద్యం,ఆత్మ రక్షణ,బాల్య వివాహాలను అరికట్టుట,లైంగిక వేధింపులు,వ్యక్తిగత ఋతు స్రావ పరిశుభ్రత,లింగవివక్ష మొదలగు నైపుణ్యం అంశాలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మన సమాజంలో అత్యంత తీవ్రమైన సమస్య ఆడపిల్ల భద్రత అని21వ శతాబ్దంలో ఉన్నా కూడా లింగ వివక్ష ఉందని మనం ఆధునిక సమాజంలో ఉన్నామా,ఆటవిక సమాజంలో ఉన్నామా అనేలాలింగ వివక్ష ఎక్కడ ఉంటుందో అక్కడ ఆర్థిక అసమానతలు నెలకొంటాయని ఏ కుటుంబంలో అయిన పిల్లలందర్నీ సమనత్వంగా చూడాలి అప్పుడే లింగ వివక్ష రూపు మాపబడుతుందని దీనికి తోడు దేశంలో 60 శాతం మంది మహిళలు రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారనీ మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే రుచికరమైన ఆహారాన్ని వదిలేయాలనీ,ఆరోగ్యంగా ఉండే ఆహారాన్నే మాత్రమే తీసుకోవాలనిలైంగిక వేధింపులు లేని సమాజం కావాలనీ అందుకు ప్రతి కుటుంబంలో తల్లి తండ్రులు కొడుకులకు నేర్పించాల్సిన అంశం ఆడ మగ అన్న లేకుండా పెంచాలని బాల్యం వివాహాలు అరికట్టాలంటే ఉద్యోగం వచ్చే వరకు చడివించటం అవసరమని,ఇలా అనేక అంశాలపై శిక్షణ కేంద్రంలో క్షుణ్ణంగా సంబంధిత అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ జి.సత్యవతి,ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.శివకుమారి,ఏపిఎం ఏ జమలయ్య ఎంఈఓ ఈ సుధాకర్,ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎస్ కే బాజీ,పి.చైతన్య భవాని,తదితరులు పాల్గొన్నారు.



న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తాతకుంట్ల గ్రామ రెవెన్యూ సదస్సు





విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్) ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలంలోని తాతకుంట్ల గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించిన మండల తహసీల్దార్ కె లక్ష్మీ కళ్యాణి ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రైతులు ఎవరు అధర్య పడొద్దు అని భూమి పట్టాదార్ పాస్ పుస్తకాల విషయంలో ఉన్న అన్ని సమస్యలకు త్వరిత గతిన పరిష్కారం చేస్తామని విస్సన్నపేట మండల తహసీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి రైతులకు హామీ ఇచ్చారు ఇప్పటి వరకూ విస్సన్నపేట మండలంలో రెవెన్యూ సదస్సులు దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందని రైతుల ధన్యం విషయంలో అమ్మకాలు కొనుగోలు జరిగేటప్పుడు కొన్ని తప్పులు జరిగి ఉంటాయి వాటి యొక్క సమస్యలను పరిష్కారం రెవెన్యూ శాఖ తరఫున పూర్తి చేస్తామని ఇప్పటి వరకు విస్సన్నపేట మండలంలో మొత్తం 11 రెవెన్యూ సదస్సులు పెట్టి రైతులు సమస్యలు తెలుసుకున్నామని వాళ్ల సమస్యలు పరిష్కారం దిశగా పనిచేస్తామని విస్సన్నపేట తహసీల్దార్ ఆమె తెలిపారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పులు ఇప్పుడు జరగకుండా చూస్తామని అన్నారు,తాతకుంట్లకు చెందిన రైతు దమ్మలపాటి శివరామకృష్ణకి సంబంధించిన సమస్యను తహసీల్దార్ కు వివరించగా మీ ఒక్కరి సమస్య మాత్రమే కాదు రైతులందరి న్యాయమైన అన్ని సమస్యలు తీరుస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తాతకుంట్ల గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరరావు,తాతకుంట్ల ఎంపీటీసీ మేడా తిరుపతిరావు,గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఎన్టీ వెంకటేశ్వరరావు,తెలుగుదేశం పార్టీ నాయకులు నెక్కల్లపు శ్రీనివాసరావు(దాబా శ్రీను)గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేడా రాజశేఖర్, వీరమాచినేని కృష్ణ ప్రసాద్, యస్.సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కోలేటి రంగారావు,సత్యం,దమ్మలపాటి మురళీకృష్ణ,గ్రామ పంచాయతీలోని రైతులు,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ డాక్టర్ సత్యశారధా ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాన్ - గెజిటెడ్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి



వర్ధన్నపేట, జనవరి 4 (న్యూస్ 9)తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ - గెజిటెడ్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారధా ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరు మంచిగా కష్టపడి పనిచేసి జిల్లాకు మంచిపేరు తేవాలని తెలియజేసినారు అలాగే అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయ లక్ష్మి, రెవెన్యూ డివిజనల్ అధికారి సత్యపాల్ రెడ్డి మరియు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విశ్వప్రసాద్ లను కూడా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా నరసింహ నాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షులు భూక్యా కస్నా నాయక్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య, గౌరవాధ్యక్షులు పొట్టపెల్లి రవీందర్ రావు, కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కల సాంబరాజు, ఎర్ర మురళి, భద్రపురి రమేష్, గుంటుక ఐలయ్య, సారంగపాణి, రాఘవులు రాజేందర్ మరియు తదితర ఉద్యోగులు పాల్గొన్నారు

# పల్నాడు బాలోత్సవంలో - ఐగ్రో పాఠశాలకు 21 బహుమతులు







పల్నాడు జిల్లా నరసరావుపేట పి.ఎన్.సి.అండ్ కే.ఆర్.ఇనిస్టిట్యూషన్స్ ప్రాంగణంలో 2024 డిసెంబర్ 28,29 తేదీలలో నిర్వహించబడిన పల్నాడు బాలోత్సవంలో వివిధ సాంస్కృతిక పోటీలలో ఐగ్రో అంతర్జాతీయ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాటల పోటీలు, సెల్ఫ్ బి,ఫోక్ డాన్స్, క్లాసికల్ డాన్స్, ఫ్యాన్సీ డ్రెస్,మెమొరీ కాంటెస్ట్, స్టోరీ టెల్లింగ్, మ్యాప్ పాయింటింగ్, పోస్టర్ ప్రజెంటేషన్, బుర్రకథ, క్విజ్ ఆయా సంస్కృతిక పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సలేషన్ అన్ని కలిపి 21 బహుమతులుసాధించారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్ మాట్లాడుతూ తమ పాఠశాలలో కేవలం చదువుకే కాక వివిధ రంగాలలో పిల్లలు రాణించే విధంగా శిక్షణ ఇస్తున్నామని, చదువు,ఆట,పాటల విషయంలో టీచర్లు మరియు మేనేజ్మెంట్ వారు చెప్పగానే సహకరిస్తున్న పిల్లలకు,వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,బహుమతులు గెలిచిన విద్యార్థిని,విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. పాఠశాల వైస్ చైర్మన్ పల్లబోతుల మురళి బాబు అమెరికా దేశం నుండి వర్చువల్ ద్వారా మాట్లాడుతూ ఈ విజయానికి కృషి చేసిన స్కూల్ మ్యూజిక్ టీచర్ మౌలాలి, డాన్స్ టీచర్ సుహాసిని, యాక్టివిటీస్ కోఆర్డినేటర్ మాధవి టీచర్, పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయటానికి బాలోత్సవం కమిటీ వారికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. ప్రిన్సిపల్ డి.వి.శేషశాయి మాట్లాడుతూ పిల్లల పండుగ బాలోత్సవం లో పాల్గొన్న విద్యార్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎండ్లూరి చంద్రబాబు, స్కూల్ అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది విశ్వనాథ్, సాయిబాబా, సాయి, డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం డెవలప్మెంట్ సొసైటీ అడ్వైజర్ మరియు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మాజీ ఇన్చార్జి సభ్యులు యస్.కె. జిలానీ మాలిక్, వేల్పుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.౦

# స్థానిక గ్రామ పంచాయతీ వీధిలో ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్ అది శిలాఫలకం ఉన్న భవనం అది

**తాళన్ని పట్టుకెళ్లె దౌర్జన్యంగా**
**కమ్యూనిటీ హాల్ కి మోటూరి వారి రామాలయమని పేరు పెట్టారని**
**ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికార యంత్రాంగం.**
**అది ప్రభుత్వం నిర్మించినట్లు ఆ భవనానికి శిలాఫలకం ఉంది.**
**ఎన్నికల కోడ్ వచ్చినప్పుడల్లా శిలాఫలకానికి ముసుగులు వేస్తారు..**
**కమ్యూనిటీ హాల్ ప్రభుత్వానిదా**
**మోటూరి వారిదా తేల్చని అధికారులు..**
**ఇది మాది.మా అడ్డా.. కమ్యూనిటీ హాల్ మా స్థలం.**
**అది ప్రభుత్వం భవనం కాదు మా మోటూరి వారి రామాలయం అంటూ ఎప్పటికప్పుడు గొడవలకు దిగుతు చుట్టుప్రక్కల ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్న**
**మోటూరి వారు.. మండల పరిషత్ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనంకు మోటూరి వారి రామాలయం అని పెట్టారని**
**ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారించని అధికారులు.**









**రావులపాలెం** మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలోని స్థానిక గ్రామ పంచాయతీ వీధిలో ఉన్నది కమ్యూనిటీ హాల్ భవనం అది 2006.2008లో ప్రభుత్వం మండల పరిషత్ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ అది.భవనం తాళాలు ప్రక్కన నివాసం ఉంటున్న గంట్రోతు వీరగోవిందరావు దగ్గర ఉండేవి. ప్రజావసరాల నిమిత్తం ఆ తాళాలు ఆయన వద్దనే ఉంచారు ఈ భవనంలో అనేక సేవా కార్యక్రమాలు సామాజిక సమావేశాలు భక్తి కార్యక్రమాలు నిర్వహించేవారు పంచాయతీ శిథిలం కావడంతో నూతన పంచాయతీ నిర్మాణం కోసం కొన్నాళ్లు కమ్యూనిటీ హాల్ భవనంలో పంచాయతీ కార్యాలయంగా విధులు నిర్వహించారు కరోనా సమయంలో హెల్త్ సిబ్బంది ఇందులోనే ఉండి ప్రజలకు వైద్య సేవలను అందించారు పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు కమ్యూనిటీ హాల్లో పంచాయతీ కాళీ చేసి తిరిగి తాళాలను ఇచ్చేశారు కార్యక్రమాలను నిర్వహించినప్పుడల్లా వీరగోవిందరావు వద్ద నుండి కమ్యూనిటీ హాల్ తాళాలను పట్టుకెళ్లి తిరిగి అప్పజెప్పేవారు.ఈ భవనం అద్వాన్నంగా తయారుకావడంతో ప్రజలందరు కలిసి కమ్యూనిటీ హాల్ ని అభివృద్ధి పరచుకున్నారు స్థానికులు పెద్దలు ప్రజలందరి కోరిక మేరకు ప్రజలందరి ఆమోదంతో 2022 మే 12 రాముల వారి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని దర్శించుకుంటున్నారు పంచాయతీ వీధిలోనే కమ్యూనిటీ హాల్ ఉండటం శిలాఫలకం ఉండటం భవనంలో రాములు వారిని ఏర్పాటు చేయడంతో ప్రజలంతా పంచాయతీ వీధి కమ్యూనిటీ హాల్ రామాలయంగా. కమ్యూనిటీ హాల్ రామాలయంగా పిలుచుకుంటున్నారు. గ్రామానికి చెందిన మోటూరి దుర్గారావు అనే వ్యక్తి మోటూరి వారి కుటుంబ సభ్యులు రాములవారిని దర్శించుకుంటామని చెప్పి 2024 మే 3 తేదీన గంట్రోతు వీరగోవిందరావు ఇంటి నుండి కమ్యూనిటీ హాల్ భవనం తాళాలను పట్టుకెళ్లారు ఆ తాళాలను తిరిగి వీరగోవిందరావుకు ఇవ్వకుండా ఎవరు లేని సమయం చూసి ప్రభుత్వం నిర్మించిన శిలాఫలకంమున్న కమ్యూనిటీ హాల్ భవనంకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా మోటూరి వారి శ్రీకోదండ రామాలయం అని స్టీల్ అక్షరాలతో మోటూరి ఇంటి పేరును ఏర్పాటు చేసారు విషయం తెలుసుకున్న చుట్టుపక్కల వారు వీరగోవిందరావు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు కానీ అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కరించలేకపోవడంతో కమ్యూనిటీ హాల్ విషయంలో రోజురోజుకి వివాదాలు ముదురుతున్నాయి అది కమ్యూనిటీ హాల్ కాదు మా మోటూరి వారి రామాలయం అంటూ మోటూరి వారి ఇంటి పేర్లను ఏర్పాటు చేసి రాజకీయ నాయకులు ఫోటోలను అడ్డుపెట్టుకుని పండుగల పేరుతో శు భాకాంక్షలు తెలియజేస్తూ వివాదాలకు ప్రధాన మూలకారకుడు మోటూరి దుర్గారావు.మోటూరి గణేశ్వరావు.మోటూరి విశ్వేశ్వరరావు.మోటూరి మహేంద్ర.మోటూరి శ్రీను.మోటూరి సత్తిపండు. మోటూరి నరేష్.మోటూరి సత్య వెంకట్. మోటూరి నరేష్.మోటూరి పుల్లయ్య. మోటూరి వెంకన్న.మోటూరి శ్రీనివాస్ అదే పనిగా ప్రభుత్వపు కమ్యూనిటీ హాల్ భవనం విషయంలో గొడవలకు దిగుతు ప్రశాంతంమైన పచ్చని వాతావరణంలో ఆ అవరణలో నిత్యం దౌర్జన్యంగా ప్రవర్తిస్తు రోజు రాత్రి వేళల్లో మోటూరి వారి ఇంటి పేరుతో గొడవలకు దిగుతున్నారు వీరంతా ఎప్పుడు ఆ భవనం వద్దగానీ భవనం సమీపంలో గానీ ఇన్ని సంవత్సరాలలో కూర్చున్న దాఖలాలు లేవని చుట్టుపక్కల ప్రజానీకం వాపోతున్నారు . ఈ మధ్య కాలంలోనే మోటూరి వారు యువకులు పెద్దలు అక్కడికి వచ్చి కూర్చుంటు ఇది మా మోటూరి రామాలయం. ఇది ప్రభుత్వపు కమ్యూనిటీ హాల్ కాదు. ఇది మా అడ్డా.ఇది మా స్థలంమంటూ గొడవలు సృష్టిస్తున్నారు. కమ్యూనిటీ హాల్ భవనంకు ఉన్న శిలాఫలకాన్ని మోటూరి వారి ఇంటి పేరుకు చెందిన కొంతమంది మోటూరి వారి కుటుంబ సభ్యులు దౌర్జన్యంగా శిలాఫలకాన్ని తొలగించేందుకు పలుమార్లు ప్రయత్నించగా తొలగించడం సరికాదని చుట్టుపక్కల ప్రజానీకం మోటూరి వారిని అడ్డుకున్నారు.రాజకీయ నాయకుల ఫోటోలను అడ్డుపెట్టుకుని పండుగల వేళ సంబరాల వేళల్లో యువకులు రెచ్చకొట్టి మోటూరి వారు మోటూరి వారి రామాలయం అని ఫ్లెక్సీలను ముద్రించి ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి కమ్యూనిటీ హాల్ వద్ద గొడవలు వివాదాలు సృష్టించి జారుకుంటారు మోటూరి వారి ఇంటి పేరుతో మోటూరి వారి రామాలయం అనేది గ్రామంలో ఎక్కడ లేనే లేదు కావాలనే మోటూరి వారి ఇంటి పేరుతో మోటూరి వారు రగడ చేస్తు దౌర్జన్యం చేస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి శిలాఫలకం ఉన్న కమ్యూనిటీ హాల్ భవనంకు స్టీల్ అక్షరాలతో కమ్యూనిటీ హాల్ అని పేరును ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఎటువంటి సంఘటనలు తలెత్తకుండా సమస్యను పరిష్కరించాలని చుట్టుపక్కల ప్రజలుకోరుతున్నారు

# దేవరపల్లి ప్రజలకు పరిశుభ్రమైన మంచినీరు సరఫరా - గ్రామ కార్యదర్శి శ్రీనివాస్



రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన, రక్షిత త్రాగునీరు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని గ్రామ కార్యదర్శి మట్ట శ్రీనివాస్ తెలిపారు. శనివారం వాటర్ టెస్టింగ్ కిట్ల ద్వారా చేపట్టే పరీక్షలు, క్లోరినేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ అసిస్టెంట్, ఏఎన్ఎం తదితర సిబ్బంది సమక్షంలో ప్రతిరోజు క్లోరినేషన్, పరీక్షలు చేస్తామని, ఈ వివరాలను పి.ఆర్ వన్ యాప్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పంచాయితీలో అందుబాటులో ఉన్న వాటర్ టెస్టింగ్ కిట్స్ ద్వారా బ్యాక్టీరియా కాలుష్యం ,ఫ్లోరైడ్ స్థాయిలు, వాటర్ బోర్న్ వ్యాధులకు సంబంధించి ఇతర పరీక్షలు కూడా నిర్వహిస్తామన్నారు. తదుపరి ఆరోగ్య సిబ్బంది ద్వారా హెచ్ టు ఎస్ వైల్స్ ఉపయోగించి ప్రతి బుధవారం వాటర్ టెస్టింగ్ చేసి యాప్ లో అప్ లోడ్ చేస్తామన్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, త్రాగునీరు సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టామని శ్రీనివాస్ తెలిపారు.

# గడ్డం వివేక్ పై వ్యక్తి గత విమర్శలు మానుకో!

-మందకృష్ణ మాదిగకు మాల మహాసభ నాయకులు హెచ్చరిక



తిరుపతి,జనవరి 4 (న్యూస్9 ప్రతినిధి ప్రవీణ్) తెలంగాణ రాష్ట్రం, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ పై ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వ్యక్తిగత దూషణలు చేస్తే సహించబోమని తిరుపతి జిల్లా మాల మహాసభ సీనియర్ నాయకులు మల్లారపు మధు, పుతలపట్టు ప్రభాకర్ లు హెచ్చరించారు. శనివారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అనేది సుప్రీంకోర్టు పార్లమెంటుకు సంబంధించిన విషయమని,ఇది ఒక్క మందకృష్ణ మాదిగ ఒకరి నిర్ణయం కాదని స్పష్టం ఎస్సీ వర్గీకరణ కారణంగా ఇంతకాలం ఐకమత్యంగా కలిసి ఉన్న మాల మాదిగల మధ్య విభేదాలు సృష్టించడానికి.. మందకృష్ణ మాదిగ వర్గీకరణ అంశాన్ని తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు.మాల మాదిగలను సమానంగా గౌరవించి వారికి సహాయ సహకారాలు అందించిన కుటుంబం దివంగత మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి కుటుంబం అని అన్నారు.అటువంటి కుటుంబం నుంచి వచ్చిన ఎమ్మెల్యే వివేక్ ను వ్యక్తిగతంగా దూషించడం యావత్ ఉభయ తెలుగు రాష్ట్రాల మాల సంఘాలు తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటివి పునరావృతం అయితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని మందకృష్ణ మాదిగను హెచ్చరించారు.

# 7,8 తేదీలలో వ్యక్తిత్వ వికాస అభివృద్ధి కార్యక్రమాలు

-డాలర్స్ దివాకర్ రెడ్డి పిలుపు



తిరుపతి, జనవరి 4 (న్యూస్9 ప్రతినిధి ప్రవీణ్) ఈనెల 7,8 తేదీలలో (సోమ,మంగళ వారాలు) స్థానిక మహతి కళాక్షేత్రం నందు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు డాలర్స్ గ్రూప్ సమర్పణలో తిరుపతికి చెందిన "మెగా ఇంపాక్ట్"సంస్థ ఆధ్వర్యంలో యువతకు రెండు రోజులపాటు వ్యక్తిత్వ వికాస అభివృద్ధి పై కార్యక్రమం నిర్వహిస్తామని డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను "మెగా ఇంపాక్ట్" సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఈ వ్యక్తిత్వ వికాస అభివృద్ధి కార్యక్రమం ద్వారా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని యువతీ యువకులలో నిబిడీకృతమై ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికి తీసేందుకు మేధావులైన విజ్ఞాన వేత్తలు పలు అంశాలలో నిష్ణాతులైన వారిని ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం తిరుపతి నగరంలోని యువతీ యువకులతో పాటు, గ్రామీణ ప్రాంతాలలోని యువత కూడా ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో సత్తి నారాయణ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# 12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం! -ఒకరు అరెస్టు



తిరుపతి,జనవరి 4 (న్యూస్9 ప్రతినిధి ప్రవీణ్) తిరుమల శేషాచలం అటవీప్రాంతంలో 12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని, ఒకరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు.టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్,తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు,టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పి. శ్రీనివాస్ గారు ఆధ్వర్యంలో డీఎస్పీలు జి.బాలిరెడ్డి,వి. శ్రీనివాసరెడ్డి,ఎండీ.షరీఫ్ ల మార్గ నిర్దేశంలో ఆర్ ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ విష్ణువర్ధన్ కుమార్ టీమ్ శుక్రవారం రాత్రి నుంచి తిరుమల శేషాచలం అడవుల్లో కూంబింగ్ చేపట్టారు. శనివారం ఉదయం ఒక ప్రాంతంలో ఒక వ్యక్తి కనిపించాడు. అతను పారిపోయే ప్రయత్నం చేయగా పట్టుకున్నారు.అతనిని విచారించగా ఒక డంప్ లో దాచి ఉంచిన 12 ఎర్రచందనం దుంగలు చూపించాడు.అతనిని తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించి అరెస్టు చేశారు.అతనిని దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు.సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కారంపూడి సర్పంచ్ సరస్వతీ- బాలు నాయక్



న్యూస్ 9 మాచర్ల ప్రతినిధి:- కారంపూడి పట్టణంలోని స్థానిక తండా కాలనీలో సీసీ రోడ్ పనులను శనివారం గ్రామ సర్పంచ్ సరస్వతి - బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి గ్రాండ్స్ లు రావడంతో సీ.సీ రోడ్ పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు.గ్రామంలో సీ.సీ రోడ్లు లేని చోట సీసీ రోడ్లు వేస్తున్నామని సర్పంచ్ సరస్వతి- బాలు నాయక్ తెలిపారు. నాణ్యత గల పనులు చేస్తున్నామని వారు అన్నారు. మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డి చొరవతో మేజర్ పంచాయతీ అయినా కారంపూడిని అభివృద్ధి బాటలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగుల నాయక్, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహణ




**రావులపాలెం:** సత్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మండలం పరిధిలోని గోపాలపురంలో శ్రీ సరస్వతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులకు శనివారం నాడు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. వైట్ బెల్ట్ 13మంది ఎల్లో బెల్ట్..23మంది ఉత్తీర్ణ సాధించారు ఈ కార్యక్రమంలో ఎగ్జామినర్ గా సత్య మార్షల్ ఆర్ట్స్ ఫౌండర్ సీనియర్ మాస్టర్ సత్యశ్రీ ముఖ్య అతిథిగా శ్రీ సరస్వతి విద్యానికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యమహాలక్ష్మి విచ్చేశారు ఈ కార్యక్రమంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్, స్కూల్ విద్యార్థులు కరాటే పోటీల్లో విజయం సాధించారని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్కూల్ యాజమాన్యం,కరాటే మాస్టర్ సంధ్యారాణి,తదితరులు పాల్గొన్నారు

# నిషేధిత చైనా మంజా అమ్మితే చర్యలు

**- జిల్లాలో చైనా మంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్**
**- సీపీ డా. అనురాధ**







**సిద్దిపేట జనవరి 04:**

నిషేధిత చైనా మాంజా ను అమ్మిన, వినియోగించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డా. అనురాధ హెచ్చరించారు. శనివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా పరిధిలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. చైనా మాంజాతో తలెత్తే అనర్థాలపై అంద రికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధం చారని అన్నారు. చైనా మాంజాను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు గాని, డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలని సూచించారు.

# కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాము :టీడీపీ నేతలు

**న్యూస్ 9 మాచర్ల ప్రతి నిధి:-** కారంపూడి మండలంలోని చినకొదమగుండ్ల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త గొర్రేమల్ల ఆవులయ్య కు చెందిన కూల్ డ్రింక్ షాప్ ను శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టారు. శనివారం ఉదయం విషయం తెలుసుకున్న టీడీపీ నేతలు గ్రామానికి వెళ్ళి దగ్ధం చేసిన షాప్ ను చూసి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు బాధితుడు ఆవులయ్యకు పంగులూరి అంజయ్య, గోళ్ల సురేష్ యాదవ్



పది వేలు తక్షణ సాయం అందించారు. అనంతరం కారంపూడి సిఐ టీవీ శ్రీనివాస్ రావు కి విషయం తెలియచేసి ఈ ఘటనకు పాల్పడిన వారిని గుర్తించి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధికార ప్రతినిధి గోరంట్ల నాగేశ్వరరావు, బోల్లినేడి హరి, గ్రామ టీడీపీ నాయకులు యరగూని మల్లిఖార్జునరావు,జక్కుల గురువులు, వెన్నా హనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మీకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్న

**- చేర్యాల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించా**
**- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**
**- చేర్యాలలో 97 మందికి సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ**



**చేర్యాల, జనవరి 4**
చేర్యాల ప్రాంత వాసులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలోని రేణుక గార్డెన్ లో చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, ధూల్మిట్ట మండలాలకు సంబంధించి 97మందికి రూ. 23 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందచేశారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం రూ.178 కోట్లు కేటాయించండని, రిజర్వాయర్లు నింపాలని, రైతన్నలను కాపాడండని, హాస్పిటల్ బాగుచేసి పేదలకు వైద్యం అందించాలని అసెంబ్లీలో స్పీకర్ ద్వారా మంత్రులకు విజ్ఞప్తి చేశానని చెప్పారు. సీఎం రిలీఫ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆనంతుల మల్లేశం, మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం, మండల నాయకులు శనిగరం లక్ష్మణ్, బీఆర్ఎస్వీ ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు, కాల్వల రాజిరెడ్డి, యూత్ అధ్యక్షులు ఆకుల రాజేశ్, యూత్ నాయకులు తాండ్ర సాగర్, సోషల్ మీడియా అధ్యక్షులు కిరణ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఏ ఉద్యోగులకిచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి



**- ఎస్ఎస్ఏల సమ్మెను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం**
**- టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి**
**- ఎస్ఎస్ఏల సమ్మెకు సంఘీభావం**



**సిద్దిపేట, జనవరి 4** ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ప్రభు త్వం ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి డిమాండ్ చేశారు. సిద్దిపేట కలెక్టరేట్ వద్ద సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మల్లారెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హామీనిచ్చిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో హామీని అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకొని ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. వారి కోరికలు న్యాయమైనవని, వెంటనే వారిని రెగ్యులర్ చేయాలన్నారు. గత నెల రోజులుగా చేస్తున్న సమ్మెకు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులకు తాను అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బడ్జెట్ పాఠశాలల జిల్లా ప్రతినిధులు సంపత్, రమేశ్, శ్రీకాంత్, రవీందర్ రెడ్డి, సికిందర్, బాలకృష్ణ, సికిందర్, సంతోశ్ కుమార్, వెంకటేశ్, సాగర్, శ్రీపాల్, తదితరులు పాల్గొన్నారు.

# జిఆర్ గార్మెంట్ కు వరించీన సావిత్రి బాయీ పూలె అవార్డు



**సిద్దిపేట జనవరి 04:**

గత 8 సంవత్సరాల నుండీ ఎన్నో ఓడీ దుడూకులను ఎదుర్కొంటు ముందుకూ సాగుతున్న జి. ఆర్. గార్మెంట్ కి సావిత్రి బాయీ పూలె అవార్డు వరించింది. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ఎమ్మెల్సీ చేతుల మీదుగా సావిత్రిబాయి పూలే పురస్కారాన్ని సిద్దిపేటకి చెందిన జి.ఆర్. గార్మెంట్స్ నిర్వాహకురాలు కోల ఉమాదేవి అందుకున్నారు. మిట్టపల్లిలో మహిళలకు చేయూతనిచ్చే ఉద్దేశ్యం తో జి.ఆర్ గార్మెంట్స్‌ను గత8 సంవత్సరాలుగా ఉమాదేవి నిర్వహిస్తు న్నారు. 8 సంవత్సరాలుగా సుమారు 20 మంది మహిళలకు ఉపాధిని కల్పిస్తూ, వారిలో సామాజిక చేతనను నింపుతున్నారు. వారి సేవలను గుర్తించి సావిత్రిబాయి ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు అవార్డును హైదరాబాద్ రవీంద్ర భారతిలో అందజేశారు. ఈ అవార్డు వరించినం దుకు ఆమె ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో రెట్టిం పు ఉత్సాహంతో ఎంతోమంది మహిళల అభివృద్ధి కేంద్రంగా పనిచేస్తానని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం : టీడీపీ నేతలు



**న్యూస్ 9 మాచర్ల ప్రతినిధి:-** కారంపూడి మండలంలోని గాదేవారిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త సుంకర లాజర్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. శనివారం విషయం తెలుసుకున్న టీడీపీ నేతలు గ్రామానికి వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పది వేలు ఆర్థికసాయం అందించడం జరిగింది. వారి కుటుంబానికి పార్టీ అన్నివిధాలుగా అండగా వుంటుంది అని ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పంగులూరి అంజయ్య, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్,బీసీ సెల్ అధికార ప్రతినిధి గోరంట్ల నాగేశ్వర రావు,దోర్నాల బ్రహ్మ రెడ్డి,నాగిరెడ్డి,ఆంజనేయులు టీహెచ్. జానీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో అన్న ప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం



**న్యూస్ 9 మాచర్ల ప్రతినిది:-** కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో ఈ వారం దాతలు దేవరశెట్టి మల్లికార్జున రావు ధర్మపత్ని పార్వతి దేవి, కాసుల రామ లక్ష్మయ్య ధర్మపత్ని లక్ష్మీ వెంకట పద్మావతి, మద్దు హనుమంతరావు ధర్మపత్ని హైమావతి, కొత్తూరి శ్రీనివాసరావు ధర్మపత్ని అంజనీకుమారి, నాగ నాగేశ్వరరావు ధర్మపత్ని గంగమ్మ, బొగ్గవరపు అమర నాగ సుబ్బారావు ధర్మపత్ని గజలక్ష్మి వీరి సహకారంతో 300 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ నిర్వహించడం జరిగినది. ఈ నారాయణ సేవ కార్యక్రమంలో ముఖ్యఅతిథి పిడుగురాళ్ల ఆర్యవైశ్య నాయకులు జూలకంటి సుబ్రహ్మణ్యం, అన్న ప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, వాసవి సేవాదళ్ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి చిన్ని లక్ష్మి ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత, కన్వీనర్ భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, కొల్లిపోర వెంకటలక్ష్మి కుమారి, చిన్ని అనంతలక్ష్మి, గుండా ప్రసన్న, చింతల శారద, ఊటుకూరి వాణి, ఆత్మకూరి లక్ష్మి, చిట్టిప్రోలు కృష్ణకుమారి, పల్లా పద్మ, ఊటుకూరి వెంకాయమ్మ తదితరులు నారాయణ సేవా కార్యక్రమాలు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## కారంపూడి చెన్నకేశవ దేవాలయం హుండీ ఆదాయం రూ.1,31,046 వేలు



**న్యూస్ 9 మాచర్ల ప్రతినిధి:-** కారంపూడి చెన్నకేశవ ఆలయంలో హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు చెన్నకేశవ దేవాలయం ఈఓ కొల్లి హనుమంతరావు, సింగరెట్ల దేవాలయం ఈఓ సిహెచ్ శివనాగిరెడ్డి తెలిపారు. కారంపూడి పట్టణంలో చెన్నకేశవ ఆలయంలో శనివారం కమిటీ సమక్షంలో హుండీ లెక్కింపు చేశారు. ఈ సందర్భంగా ఈఓ కొల్లి హనుమంతరావు, సింగరెట్ల ఈఓ సిహెచ్ శివనాగిరెడ్డి మాట్లాడుతూ హుండీ లెక్కించగా ఒక్క సంవత్సరం గాను రూ1, 31,046/- ఆదాయం వచ్చినట్లు అన్నారు. ఈ మొత్తం ను బ్యాంక్‌లో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కోమండూరి సత్యనారాయణ చారి, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ అనుమతిని రద్దు చేయాలి



**వరంగల్ :** అజంజాహి మిల్ కార్మిక భవ నంలో అక్రమంగా ఇచ్చిన భవన నిర్మాణ అనుమతి, ఇంటి నంబర్ను రద్దు చేయాలి వరంగల్ కలెక్టర్, బల్దియా కమిషనర్ లను కలిసినఎమ్మెల్సీ బస్వ రాజు సారయ్య, కార్పొరేటర్ నరేందర్తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేత.త్వరితగతిన కార్మికుల భవనం చేపట్టాలని విజ్ఞప్తి

## నేడు శ్రీ సోమేశ్వర ఆలయంలోడ్రా మరియు సీల్డ్ టెండర్లు..



**జనగాం జిల్లా :** పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో జనవరి 4న శనివారం ఉదయం 11 గంటలకు డ్రా మరియు సీల్డ్ టెండర్లు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

2025 సంవత్సరానికి శ్రీ స్వామి వారి పేరుతో గల జూట్ బ్యాగ్ తో అభిషేకం, వాహన పూజ సామాగ్రి సప్లై చేయుటకు టెండర్లను డ్రా పద్ధతిలో, తడకలు పందిర్లు, క్యూ లైన్, ఏర్పాటు, స్వామి వారి శేష వస్త్రాలు సప్లై చేయుటకు, మహాశివరాత్రి ఇతర పర్వదినములలో పూల అలంకరణ, లైటింగ్ డెకరేషన్, టికెట్ బుక్స్ ఇతర ప్రింటింగ్ పనులు, రంగులు మరియు సున్నంలో సప్లై చేయుటకు, రంగులు సున్నాలు మొదలగు వాటికి సీల్డ్ టెండర్ ద్వారా నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు.

**కొబ్బరి చిప్పల వేలంపాట వాయిదా** శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు లైసెన్స్ కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం శుక్రవారం ఉదయం 11గంటలకు ఆర్ జె సి ,దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయం, హైదరాబాద్ లో బహిరంగ వేలం నిర్వహించగా సరైన పాట రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఆలయ ఈఓ మోహన్ బాబు తెలిపారు. తిరిగి ఈనెల 09 జనవరి 2025 న వేలం పాట నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. ఈ వేలంపాటలో దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి,సూపర్డెంట్ వెంకటయ్య, పాటదారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు..

## 07-01-25 నాడు సహస్రాధికరుచికర చిత్రాన్న పూజ




**కాజీపేట:** స్వయంగా భగవంతునికి భోజనం పెట్టె ఈ సదావకాశమును వినియోగించు కొనగలరు. తెలంగాణగణపతిగా భాసిల్లుతోన్న కాజీపేటశ్వేతార్కగణపతి స్వామివారి సన్నిధిలో 07.01.2025 మంగళవారం సా.6గం ల నుండి సహస్రాధిక రుచికర చిత్రాన్న పూజ జరుపబడుచున్నది. ఇందులో ప్రతి ఒక్కరు పాల్గొనవచ్చు. ఈ దేవాలయ క్షేత్రములో ఎప్పుడూ కూడా బయటి నుంచి తెచ్చే భోగములు ప్రసాదములు నివేదించడంకు అనుమతించబడదు . కానీ సంవత్సరమునకు ఒకసారి మాత్రమే ఈ అవకాశము భక్తులకు కల్పించబడుచున్నది. భక్తులు తమ ఇంటి నుండి కేవలం చింతపండుతో మాత్రమే తయారు చేసిన ఒక కిలోమ్భావు ప్రమాణము కలిగిన పులిహోరలు తీసుకొని వచ్చి సాయంత్రం 5 గంటల లోపల దేవాలయములో అందించాలి . అలా భక్తుల నుండి సేకరించబడిన పులిహోర శ్రీస్వామివారి ఎదురుగా ఒక రాశిగా పోసి నివేదన చేయడం జరుగుతుంది. ముందుగా అన్నపూర్ణాదేవి పూజలు జరిపి పౌష్యలక్ష్మి ఆవాహన చేసి ఈ పూజను జరుపబడుతుంది. ఈ పూజా కార్యక్రమమునకు తెలంగాణ రాష్ట్రములోని వివిధ జిల్లాల నుంచి మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ కర్నాటక ,మహారాష్ట్ర నుంచి భక్తులు విచ్చేసి ఈ పూజల్లో పాల్గొంటారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగలరు స్వయంగా భగవంతునికి భోజనం పెట్టె ఈ సదావకాశమును వినియోగించుకొనగలరు.




## ఏసిపి నందిరాం నాయక్ ఆకస్మిక తనిఖీలు

**వరంగల్** పరిధిలోని ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ లో, వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్టేషన్లో వివిధ కేసులకు సంబంధించిన ఫైల్స్, కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు స్టేషన్ సిబ్బంది పనితీరు, కేసుల విచారణ గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇంతేజార్గంజ్ సీఐ, ఎస్ఐ లు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పానెల్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్ల రెండు రోజుల శిక్షణ






**వరంగల్:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ మరియు హనుమకొండ జిల్లాల కార్యదర్శులు యం.సాయి కుమార్ మరియు క్షమా దేశ్ పాండే ల అధ్యక్షతన నిర్వహించిన పానెల్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్ల రెండు రోజుల శిక్షణ కార్యక్రమములో భాగంగా మొదటి రోజున "జాతీయ న్యాయ సేవాధికార సంస్థ యొక్క "నాల్సా (మానసిక అనారోగ్యం మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు) పథకం, 2024"-లిపథకం పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా ఇంఛార్జి ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణా దేవి పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణా దేవి మాట్లాడుతూ " న్యాయ సేవా సంస్థల ప్యానల్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు న్యాయ సేవాధికార సంస్థలకు వారధిగా నడుచుకోవాలని తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థల విధులను, లక్ష్యాలను ప్రజలకు తెలియజెప్పి, ఏ పౌరుడూ న్యాయాన్ని కోల్పోకుండా బాధ్యత తీసుకోవాలని తెలిపారు. మానసిక అనారోగ్యం మరియు మేధో వైకల్యం ఉన్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు అందుబాటులో ఉన్నాయని ప్యానల్ లాయర్లు మరియు పారా లీగల్ వాలంటీర్లు వాటిని క్షుణ్ణంగా తెలుసుకొని ప్రజలకు ఉపయోగపడాలని తెలిపారు. వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ కార్యదర్శి యం.సాయి కుమార్ నాల్సా పథకం యొక్క విధి విధానాలను, దీనిలో భాగంగా సంబంధికులు నిర్వర్తించాల్సిన విధులను వివరించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి క్షమాదేశ్ పాండే మరియు ట్రైనర్లుగా ఛీఫ్ లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్. సురేష్ , డిప్యూటి లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వరంగల్ జిల్లాకు చెందిన పానెల్ న్యాయవాదులు పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అద్భుతం.. యాదాద్రి రైల్వే స్టేషన్ రూపురేఖలు మారబోతున్నాయ్!




**హైదరాబాద్ :** అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. తాజాగా.. యాదాద్రికి సంబంధించి సౌత్ సెంట్రల్ రైల్వే కీలక ప్రకటన చేసింది. యాదాద్రి రైల్వే స్టేషన్ ప్రతిపాదిత డిజైన్ లను విడుదల చేసింది. ఆలయం రూపంలో ప్రతిపాదిత డిజైన్ ఉంది.యాదాద్రి రైల్వే స్టేషన్ ప్రతిపాదిత డిజైన్అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. యాదాద్రి రైల్వే స్టేషన్ను పునర్ అభివృద్ధి చేస్తున్నట్టు.. దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. రూ.24.5 కోట్లతో..యాదాద్రి స్టేషన్ను అభివృద్ధి చేయబోతున్నట్టు వివరించింది. దీనికి సంబంధించిన ప్రతిపాదిత డిజైన్‌లపై విడుదల చేసింది. ఆలయం రూపం వచ్చేలా యాదాద్రి స్టేషన్ను అభివృద్ధి చేయనున్నారు. ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.దేశంలోని రైల్వేస్టేషన్ల సామర్థ్యాన్ని పెంచడం, ప్రయాణికుల అవసరాలకు తగ్గట్లుగా అధునాతన సౌకర్యాలు కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకాన్ని ప్రారంభించింది. రైల్వే స్టేషన్ల అప్ గ్రేడేషన్ ప్రక్రియలో భాగంగా.. తెలంగాణలో మొత్తం 39 స్టేషన్లను రైల్వేశాఖ గుర్తించింది. వీటిని పూర్తిగా ఆధునీకరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మొదటి విడతలో తెలంగాణ నుంచి 21 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు.మొదటి విడతలో 21..యాదాద్రి (యాదాద్రి భువనగిరి)- రూ.24.5 కోట్లుహైదరాబాద్ (నాంపల్లి) - రూ.309 కోట్లునిజామాబాద్ - రూ.53.3 కోట్లుకామారెడ్డి - రూ.39.9 కోట్లుమహబూబ్‌నగర్ - రూ.39.9 కోట్లుమహబూబాబాద్ - రూ.39.7 కోట్లుమలక్‌పేట్ (హైదరాబాద్)- రూ.36.4 కోట్లుమల్కాజ్‌గిరి (మేడ్చల్) - రూ.27.6 కోట్లుఉప్పుగూడ (హైదరాబాద్)- రూ.26.8 కోట్లుహఫీజ్ పేట (హైదరాబాద్) - రూ.26.6 కోట్లుహైటెక్ సిటీ (హైదరాబాద్) -రూ. 26.6 కోట్లుకరీంనగర్ - రూ.26.6 కోట్లురామగుండం (పెద్దపల్లి)- రూ.26.5 కోట్లుఖమ్మం - రూ.25.4 కోట్లుమధిర (ఖమ్మం) - రూ.25.4 కోట్లుజనగాం - రూ.24.5 కోట్లుకాజీపేట జంక్షన్ (హన్మకొండ)- రూ.24.5 కోట్లుతాండూర్ (వికారాబాద్)- రూ.24.4 కోట్లుభద్రాచలం రోడ్ (కొత్తగూడెం)- రూ.24.4 కోట్లుజహీరాబాద్ (సంగారెడ్డి)- రూ.24.4 కోట్లుఆదిలాబాద్ - రూ.17.8 కోట్లుం చేస్తారు..రైల్వే స్టేషన్ల ఆధునీకరణ కోసం ప్రారంభించిన 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకంలో భాగంగా.. స్టేషన్లను ఆధునీకరించడంతో పాటు స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం, స్టేషన్లో స్వచ్ఛత ఉండేలా చూడటం, ప్రయాణికుల వెయిటింగ్ హాల్స్ , టాయిలెట్స్, లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఉచిత వై-ఫై సదుపాయాన్ని కల్పిస్తారు. స్థానిక ఉత్పత్తులకు సరైన గుర్తింపు కల్పించేందుకు 'వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్' షాపులు, ప్రయాణికులకు అవసరమైన సమాచారం అందించే వ్యవస్థలు, ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు, స్టేషన్ ముందు, వెనక భాగాల్లో మొక్కల పెంపకం, చిన్న గార్డెన్లు వంటివి ఏర్పాటు చేస్తారు.రైల్వే స్టేషన్ లో బిజినెస్ మీటింగ్స్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేయనున్నారు. దీంతోపాటు అవసరమైన నిర్మాణాలు చేపట్టడం, నగరానికి ఇరువైపులా ఉన్న ప్రాంతాలను అనుసంధానం చేయడం, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, సుస్థిర-పర్యావరణ అనుకూల పరిష్కారాలు, పట్టాలకు ఇరువైపులా కాంక్రీట్ బాటలు, రూఫ్ ప్లాజాలు, అవసరమయ్యే ఇతర వసతులను కూడా 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకంలో భాగంగా చేపట్టనున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ను అంతర్జాతీయ ప్రమాణాలతో వచ్చే 40 ఏళ్ల అవసరాలు తీర్చేవిధంగా అభివృద్ధి చేసేందుకు తెలిసిందే.

## హైదరాబాద్ నగరంలో మరో 3 స్కైవాక్‌లు.. ఈ ప్రాంతాల వారికి గుడ్‌న్యూస్



**హైదరాబాద్ :** ప్రభుత్వం హైదరాబాద్ సిటీపై ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనపై రేవంత్ సర్కారు పట్టుదలగా పనిచేస్తోంది. రోడ్లు, అండర్ పాస్‌లు, స్కైవాక్‌లు నిర్మిస్తున్నారు. తాజాగా నగరంలో మరో 3 స్కైవాక్‌లు నిర్మించాలని అధికా రులు ప్లాన్ చేశారు. ఉప్పల్‌లో నిర్మించింది ఉపయో గకరంగా ఉంది.ఉప్పల్ స్కైవాక్తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ నగరం వరం అనే అభిప్రాయం విస్తృతంగా ఉంది. అందుకే ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. హైదరాబాద్ అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్ పెడుతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. హైదరాబాద్ నగరంలో రోడ్లు, ఫ్లైఓవర్లు, స్కైవాక్‌లు నిర్మించింది. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఆ పనులను కొనసాగిస్తోంది. దీంతో హైద రాబాద్ అభివృద్ధి పరుగులు పెడుతోంది.తాజాగా.. హైదంాబాద్ నగరంలో మరో మూడు కొత్త స్కైవాక్‌లను నిర్మించాలని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వాటికి అనుమతి రాగానే పనులు మొదలుపెట్టనున్నారు. అల్విన్‌కాలనీ చౌరస్తా, మియాపూర్, ఆరాంఘర్ కూడళ్ల కొత్తగా స్కై వాక్‌ల నిర్మా ణానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. పరిపాలన అనుమతులు రాగానే ఇక్కడ స్కైవాక్‌లు నిర్మించనున్నారు.ఉప్పల్‌లో ఉపయోగకరంగా..హెచ్-సిటీలో భాగంగా ఇప్పటికే ఉప్పల్ కూడలిలో స్కై వాక్ అందుబాటులోకి వచ్చింది. రూ.25 కోట్లత వ్యయంతో రామంతాపూర్ రోడ్డు, నాగోల్, వరంగల్ రోడ్డు, మెట్టుగూడ మార్గాలతోపాటు.. ఉప్పల్ మెట్రోరైలు స్టేషన్ను కలుపుతూ ఈ స్కైవాక్ నిర్మించారు. అన్ని వైపులా మెట్లు, లిఫ్టులు ఏర్పాటు చేశారు. రహేజా మైండ్‌స్పేస్ ప్రాంగణ ంలోనూ ఇలాంటి నిర్మాణం ఉపయోగకరంగా ఉందనే అభిప్రాయాలు ఉన్నాయి. అందుకే మరిన్ని స్కై వాక్‌లు అవసరమని జీహెచ్ఎంసీ ఇటీవల ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది .వేగంగా నిర్మాణాలు..హెచ్ సిటీ ప్రాజెక్టు కింద తాజాగా మున్సిపల్ శాఖ రూ.5,942 కోట్ల అంచనా వ్యయంతో 23 పనులు చేపట్టాలని హెచ్ఎండీఏకు పరిపాలన అనుమతి ఇచ్చింది. మొదట 2 కూడళ్ల వద్ద.. గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ కూడలిలో రూ.459 కోట్లతో 2 ఫ్లైఓవర్లు, 2 అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. రూ.158 కోట్లతో విప్రో చౌరస్తాలో ఓ ఫ్లైఓవర్, ఐసీఐసీఐ చౌరస్తాలో అండర్‌పాస్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.ఫోర్త్ సిటీ..హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ నగరాలతో పాటుగా.. కొత్తగా ఫోర్త్ సిటీ నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ఫోర్త్ సిటీ విషయంలో రేవంత్ గట్టి లక్ష్యాలను పెట్టుకున్నారు. ఓ ప్రణాళికాబద్ధమైన నగరంగా హైదరాబాద్ ఆధారంగా దాన్ని అభివృద్ధి చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే పలు రంగాల హబ్‌లను అక్కడ ఏర్పాటు చేయడానికి ప్రతిష్ఠాత్మక సంస్థలతో చర్చలు జరిపారు. ఫార్మా రంగానికి పెద్ద పీట ఉన్నా.

## ఈ ఎలక్ట్రిక్ బైక్ కొనాలనుకునే కస్టమర్లకు జనవరి 1న షాక్.. డిసెంబర్ 31లోపు కొంటేనే బెటర్



**హైదరాబాద్ :** బెంగళూరుకు చెందిన పెర్ఫార్మెన్స్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ బ్రాండ్ అల్ట్రావయొలెట్ ఎఫ్ 77 మ్యాక్ 2 ధరలను 2025 జనవరి 1 నుండి పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ ఎలక్ట్రిక్ బైక్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర స్టాండర్డ్ వేరియంట్ రూ .2.99 లక్షలుగా ఉంటుందని కంపెనీ స్పష్టం చేసింది. కంపెనీ రెకాన్ వేరియంట్‌ను ఖరీదైనదిగా చేస్తుంది. దీని ధర రూ .3.99 లక్షలు (ఎక్స్-షోరూమ్). మోటార్ సైకిల్ ధర 5 శాతం లేదా సుమారు రూ .20,000 పెరుగుతుంది.పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులు, మారుతున్న మార్కెట్ డైనమిక్స్ ధరల పెరుగుదలకు కారణమని కంపెనీ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ నెలలో ఎఫ్ 77 రెండు వేరియంట్లపై కంపెనీ రూ .14,000 వరకు పరిమిత కాల తగ్గింపును అంది స్తోంది. అల్ట్రావయొలెట్ ఎఫ్77 ఫీచర్లు చూస్తే.. బ్లూ, ఆస్టరాయిడ్ గ్రే, టర్బో రెడ్, ఆఫ్టర్బర్నర్ ఎల్లో, స్టెల్త్ గ్రే, కాస్మిక్ బ్లాక్, ప్లాస్మా రెడ్, సూపర్సోనిక్ సిల్వర్, స్టెల్లార్ వైట్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. పాత మోడల్‌తో పోలిస్తే ఛార్జింగ్ పోర్ట్ క్యాప్ ఇప్పుడు అల్యూమినియంతో తయారైంది.ఫ్రంట్ ఫోర్క్‌లలో ఉన్న ఎఫ్ 77 గ్రాఫిక్స్‌ను కూడా కొత్త రంగులతో జోడించారు. ఇందులో మూడు రైడ్ మోడ్లు, 5 అంగుళాల టీఎఫ్టీ, ఆటో-డిమ్మింగ్ లైట్లు, హిల్ హోల్డ్, ఏబీఎస్, డైనమిక్ స్టెబిలిటీ కంట్రోల్ ఉన్నాయి. అయితే రెకాన్ వేరియంట్ నాలుగు స్థాయిల ట్రాక్షన్ నియంత్రణను కూడా అందిస్తుంది.ఎఫ్ 77 మ్యాక్‌కు శక్తిని ఇవ్వడానికి 27 కిలోవాట్ల మోటారును ఉపయో గిస్తుంది. రెకాన్ 30 కిలోవాట్ల మోటారును ఉపయోగిస్తుంది. స్టాండర్డ్ బైక్ 7.1 కిలోవాట్ల బ్యాటరీని కలిగి ఉంది. రెకాన్ ట్రిమ్ 10.3 కిలోవాట్ల యూనిట్‌తో ఉంటుంది.

# వింటర్ వైరస్‌లకు వెరవొద్దు.. సీజనల్ వ్యాధుల్ని తప్పించుకుందాం ఇలా..

**హైదరాబాద్ :** శీతకాలంలో సహజంగానే వైరస్‌ల ప్రభావం ఎక్కువ. వీటితోపాటు బ్యాక్టీరియాలు కూడా తమ ప్రతాపం చూపుతున్నాయి. కొన్ని వైరస్‌లలోని జన్యువులలో ఉత్పరివర్తనలు (మ్యుటేషన్) జరగడం వల్ల కొత్తరకం వైరస్‌లు ఏర్పడతాయి. ఇవి మందులకు తొందరగా లొంగవు. వేగంగా వ్యాప్తి చెంది విజృంభిస్తాయి. ఒక్కోసారి ఆ వైరస్ మహమ్మారి (ఎపిడిమిక్)గా ప్రబలే ప్రమాదమూ ఉంది. గతేడాది చలి కాలంలో ఎడినో వైరస్ పిల్లలపై తీవ్రంగా ప్రభావం చూపింది. ఈ సంవత్సరం ఇన్‌ఫ్లూయెంజా, మైకోప్లాజ్మా, ఆర్ఎస్ వైరస్‌లు పిల్లలకు ఎక్కువగా సోకుతున్నాయి. వీటిలో మైకోప్లాజ్మా తీవ్రమైన ప్రభావం చూపుతున్నది. చలి కాలంలో చిన్నారులు ఎలాంటి సీజనల్ వ్యాధుల బారినపడే ప్రమాదముంది? వాటివల్ల కలిగే అనర్థాలేమిటి? ఈ సీజన్‌లో మైకోప్లాజ్మా బారినపడకుండా చిన్నారులను ఎలా కాపాడుకోవాలి? ఆ వైరస్‌కు గురైతే ఎలా గుర్తించాలో నేటి 'ఊపిరి'లో తెలుసుకుందాం.చలికాలంలో అనారోగ్యం కలిగించే వైరస్‌ని 'వింటర్ వైరస్' అంటారు. వీటిలో రైనో వైరస్, ఎంటిరో వైరస్, కరోనా వైరస్, ఇన్‌ఫ్లూయెంజా (ఫ్లూ) పిల్లలకు ఎక్కువగా సోకుతుంటాయి. ఈ సీజన్‌లో పిల్లలపై ఆర్ఎస్‌వీ, మైకోప్లాజ్మా బ్యాక్టీరియా అధికంగా ప్రభావం చూపుతాయి. వీటి తర్వాత ఇన్‌ఫ్లూయెంజా(ఫ్లూ) వైరస్ ఎక్కువమందిపై ప్రభావం చూపుతుంటుంది. 1-5 ఏండ్ల మధ్య వయసు పిల్లలు ఎక్కువగా ఆర్ఎస్ వైరస్ బారినపడుతుంటారు. అలాగే ఒక్కో సంవత్సరం ఒక్కో రకమైన వైరస్ మహమ్మారి (ఎపిడిమిక్)గా మారుతున్నది. ఇలా ఏడాదికి ఒక వైరస్ పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపుతుంది. నెలలు నిండకుండా పుట్టిన (ప్రీమెచ్యూర్డ్) పిల్లలు, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న చిన్నారులు, పుట్టుకతో గుండె సమస్యలు ఉన్న బాలలు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న పిల్లలకు ఈ వైరస్‌లు ఎక్కువగా సోకే ప్రమాదం ఉంది. వీటి ప్రభావం కూడా అధికంగా ఉంటుంది.మైకోప్లాజ్మాజిఈ సంవత్సరం మైకోప్లాజ్మా బ్యాక్టీరియా విజృంభిస్తున్నది. ఇది పిల్లల్లో



న్యుమోనియా కలిగిస్తుంది. సాధారణంగా మైకోప్లాజ్మా ఐదేండ్లు పైబడిన పిల్లలకు సోకుతుంది. కానీ, ఈ సీజన్‌లో 5 ఏండ్లలోపు పిల్లలకు కూడా వస్తున్నది. ఈ బ్యాక్టీరియా వల్ల న్యుమోనియా బారినపడుతున్న పిల్లల సంఖ్య పెరుగుతున్నది. మైకోప్లాజ్మా ఈ స్థాయిలో విజృంభించడం దేశంలో ఇదే తొలిసారి.మైకోప్లాజ్మా లక్షణాలు జ్వరం దగ్గుజి ఆయాసం శ్వాస సమస్య శరీరంపై ఎర్రని చారలు రక్త కణాలు త్వరగా క్షీణించడంనిర్ధారణ పద్ధతులు లక్షణాల ఆధారంగా వ్యాధి అంచనా ఐజీఎం పద్ధతిలో రక్త పరీక్షలు పీసీఆర్ పరీక్షలు చికిత్సా విధానంమైకోప్లాజ్మా సోకిన రోగికి ప్రత్యేక చికిత్సా విధానమంటూ లేదు. లక్షణాల ఆధారంగా సపోర్టివ్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలి. న్యుమోనియా బారినపడితే అది ఏ రకమైన వ్యాధి? దానికి కారణం ఏమిటి? తెలుసుకోవాలి. న్యుమోనియాకి కారణాన్ని గుర్తించకుండా గుడ్డిగా చికిత్స చేస్తే కోలుకోరు. కొందరికి ఐసీయూ చికిత్స అవసరం ఏర్పడవచ్చు. ఆలస్యం చేస్తే ప్రమాదకరంగా పరిణమించవచ్చు.ఆర్ఎస్ వైరస్‌రెస్పిరేటరీ సిన్సీషియల్ వైరస్ (ఆర్ఎస్‌వీ) ఒక సీజనల్ వైరస్. సీజన్ వ్యాధుల్లో మైకోప్లాజ్మా తర్వాత ఆర్ఎస్‌వీ రెండోస్థానంలో ఉంది. ఇది జూలై డిసెంబర్ మధ్య ప్రభావవంతంగా ఉంటుంది. గుండె సమస్యలున్న పిల్లలు, నెలలు నిండక ముందు (ప్రీ మెచ్యూర్డ్) పుట్టిన పిల్లలపై ఆర్ఎస్‌వీ ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. దగ్గడం, తుమ్మడం, నోటి తుంపర్లు ద్వారా వైరస్ వ్యాప్తి జరుగుతుంది. రోగి వాడిని వస్తువులు వినియోగించినా వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది.వ్యాధి లక్షణాలు జలుబుజి దగ్గుజి స్వల్ప జ్వరం ఆయాసం ఊపిరితిత్తుల్లోని వాయు నాళాలు మూసుకుపోయి శ్వాస సమస్యలు తలెత్తుతాయి. అప్పుడు శరీరానికి కావాల్సినంత ప్రాణవాయువు అందదు.చికిత్సా విధానంఆర్ఎస్‌వీ బారినపడిన రోగి కోసం ప్రత్యేకంగా మందులేవీ లేవు. లక్షణాలను బట్టి చికిత్స చేస్తారు. కొందరికి ఐసీయూ చికిత్స కూడా అవసరం పడవచ్చు. సాధారణంగా ఏడాదిలోపు వయసు పిల్లల్లో వస్తున్నందున అప్రమత్తంగా ఉండాలి. ఇటీవల 1- 5 సంవత్సరాల మధ్య వయసు పిల్లల్లో కూడా కనిపిస్తున్నది. తల్లిదండ్రులు ఈ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండటం అవసరం. వ్యాధి లక్షణాలు కనిపిస్తే సకాలంలో చికిత్స చేయించాలి.ఇన్‌ఫ్లూయెంజాఇన్‌ఫ్లూయెంజా సాధారణ సీజనల్ వ్యాధి. అలాగని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకంగానూ మారవచ్చు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఇన్‌ఫ్లూయెంజా వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. దీనివల్ల న్యుమోనియా వచ్చే ప్రమాదం ఉంటుంది. పిల్లల్లో ఊపిరితిత్తులు ఇన్‌ఫెక్షన్‌కు గురవుతాయి. అప్పుడు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడతారు. సకాలంలో సరైన చికిత్స అందించకపోతే పరిస్థితి చేయిదాటే ప్రమాదం ఉంది. ఇన్‌ఫ్లూయెంజా కూడా ఒక అంటు వ్యాధి. ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. ఫ్లూ ఉన్నవారు తుమ్మినా, దగ్గినా తుంపర్ల ద్వారా గాలిలో వ్యాపిస్తూ ఇతరులకు సోకుతుంది. ఇంట్లో ఒకరికి సోకితే దాదాపు అందరినీ చుట్టేస్తుంది.లక్షణాలుజి తీవ్రమైన జ్వరం దగ్గు, జలుబు ఒంటి నొప్పులు గొంతు నొప్పి ఆయాసం చికిత్సా పద్ధతులు ఇన్‌ఫ్లూయెంజాకు ప్రత్యేకమైన చికిత్స లేదు. లక్షణాలను బట్టి మందులతో చికిత్స చేస్తారు. ఇన్‌ఫ్లూయెంజాను గొంతు, ముక్కు ద్వారా స్వాబ్ పరీక్షలు నిర్వహించి ఏ రకమైన నిర్ధారించవచ్చు.

# మీ జుట్టు, చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే.. ఈ సూచనలు పాటించడం తప్పనిసరి..!

**హైదరాబాద్ :** ప్రస్తుత ఉరుకుల పరుగుల బిజీ యుగంలో చాలా మంది నిత్యం అనేక సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. పని ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ఆర్థిక సమస్యల కారణంగా తీ వ్రమైన ఒత్తిడి బారిన పడుతున్నారు. అలాగే అస్తవ్యస్తమైన జీవ న విధానాన్ని పాటిస్తున్నారు. దీంతో పోషకాహార లోపం ఏర్ప డుతోంది. అలాగే కాలుష్యానికి కూడా గురవుతున్నారు. దీర్ఘ కాలిక అనారోగ్య సమస్యలు కూడా చాలా మందికి వస్తు న్నాయి. అయితే వీటన్నింటి వల్ల శిరోజాలు, చర్మ సమస్యలను ఎదుర్కొంటున్నారు. జుట్టు రాలడం, చిట్లిపోవడం, చర్మం కాంతివిహీనంగా మారడం, మొటిమలు, మచ్చలు ఏర్పడడం వంటి సమస్యల బారిన పడుతున్నారు .ప్రోటీన్లు.. అయితే జుట్టు లేదా చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు ప్రోటీన్లు ఎంతగానో దోహదపడతాయి. ప్రోటీన్లు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల కెరాటిన్, కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇవి జుట్టు, చర్మానికి ఎంతగానో అవసరం. ప్రోటీన్లను రోజూ సరిగ్గా తీసుకోకపోతే జుట్టు సమస్యలు వస్తాయి. జుట్టు రాల ుతూ చిట్లిపోతుంది. కాంతివిహీనంగా మారుతుంది. చుండ్రు సమస్య ఇబ్బందులకు గురి చేస్తుంది. అలాగే చర్మం కూడా పాలిపోయినట్లు అవుతుంది. చర్మం పగులుతుంది. కాంతి పోతుంది. కనుక ప్రోటీన్లు ఉండే ఆహారాలను రోజూ తీసు కోవాల్సి ఉంటుంది. దీంతో



శిరోజాలు, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.తీపి పదార్థాలు..చాలా మంది స్వీట్లను అధికంగా తింటుంటారు. లేదా ఇతర తీపి పదార్థాలు, పిండి పదార్థాలను అధికంగా తింటుంటారు. దీని వల్ల శరీరంలో గ్లూకోజ్ నిల్వలు పెరిగిపోతాయి. దీంతో ఇన్సులిన్ అధికంగా ఉత్పత్తి అవుతుంది. ఇన్సులిన్ శరీరంలో ఎక్కువగా ఉంటే అది చర్మం, జుట్టుపై నెగెటివ్ ప్రభావాన్ని చూపిస్తుంది. చర్మం నల్లగా అయ్యేలా చేస్తుంది. అలాగే శిరోజాలు రాలిపో తుం టాయి. జుట్టు చిట్లుతుంది. చుండ్రు సమస్య ఇబ్బందులకు గురి చేస్తుంది. దీంతోపాటు శరీరంలో వాపులు వస్తాయి. కనుక తీపి పదార్థాలన తక్కువగా తినాలి. లేదా పూర్తిగా మానేస్తే శిరోజాలు, చర్మం ఆరోగ్యంగా ఉంటాయి.ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు..ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. ఇవి ఎక్కువగా అవకాడో, నట్స్, విత్తనాలు, చేపలు వంటి ఆహారాల్లో ఉంటాయి. కనుక ఈ ఆహారాలను తరచూ తింటుంటే శిరోజాలను, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు శిరోజాలను చిట్లకుండా చూస్తాయి. జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో జుట్టు పొడవుగా, ఒత్తుగా పెరుగుతుంది. దృఢంగా కూడా ఉంటుంది. అలాగే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మంపై ఉండే మొటిమలు, మచ్చలు పోతాయి. చర్మం కాంతివంతంగా మారుతుంది. కనుక ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది.నీళ్లు..రోజూ తగినన్ని నీళ్లను కూడా తాగాల్సి ఉంటుంది. తగినన్ని నీళ్లను తాగకపోతే చర్మం డల్‌గా మారుతుంది. శిరోజాలు కాంతిని కోల్పోతాయి. మృదువుగా ఉండలేవు. కాబట్టి రోజుకు తగినన్ని నీళ్లను తాగాల్సి ఉంటుంది. చాలా మంది ప్రాసెస్ చేయబడిన ఆహారాలను తింటుంటారు. ఇవి మనకు ఏమాత్రం లాభం కలిగించవు సరికదా, నష్టాన్నే కలిగిస్తాయి. ముఖ్యంగా జుట్టు, చర్మ సమస్యలను తెచ్చి పెడతాయి. కనుక ఇలాంటి ఆహారాలకు దూరంగా ఉంటే శిరోజాలు, చర్మాన్ని ఆరోగ్యంగా ఉం చుకో వచ్చు.

# భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగాలా.. వద్దా.. వైద్య నిపుణులు ఏమంటున్నారు..?



**హైదరాబాద్ :** భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగవద్దని కొందరు చెబుతు ంటారు. నీళ్లను తాగడం వల్ల జీర్ణ రసాలు సరిగ్గా ఉత్పత్తి కావని, తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాదని, దీంతో అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయని అంటు ంటారు. అయితే కొందరు మాత్రం భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగితేనే మంచిదని, ఇది ఆహారంతో సరిగ్గా కలుస్తు ందని, ఆహారం సులభంగా జీర్ణం అయ్యేందుకు నీళ్లు ఎంత గానో దోహదపడతాయని అంటుంటారు. అయితే వీటిలో ఏది నిజం, ఎవరు చెబుతున్నది అర్థం చేసుకోవాలి, దేన్ని పాటించాలి.. అని చాలా మంది కన్‌ఫ్యూజ్ అవుతుంటారు. అయితే ఈ విషయంలో డాక్టర్లు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.అర గ్లాసు చాలు..భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగితేనే మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. దీంతో మనం తిన్న ఆహారం సులభంగా పేగుల్లో కదులుతుంది. దీని వల్ల ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. అలాగే మలబద్దకం అన్నది ఉండదు. అయితే భోజనం చేసేటప్పుడు మరీ ఎక్కువ నీటిని తాగకూడదు. అర గ్లాసు నీళ్లను మాత్రమే తాగాలని అంటున్నారు. దీని వల్ల మనం తినే ఆహారం పేగుల్లో సులభంగా కదులుతుంది. అలాగే గొంతు పట్టేయకుండా ఉంటుంది. కాస్త నీటిని తాగితే ఫర్వాలేదు. జీర్ణాశయం అందుకు అనుగుణంగా ఆమ్లాలను ఉత్పత్తి చేస్తుంది. అయితే ఎక్కువ నీటిని మాత్రం తాగకూడదు. అలా చేస్తే కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు వస్తాయి.30 నిమిషాల ముందు..ఇక భోజనం చేయడానికి 30 నిమిషాల ముందు నీళ్లను తాగితే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా గ్రహిస్తుంది. అలాగే మలబద్దకం సమస్య ఉండదు. ఈ విధంగా నీళ్లను తాగడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఫలితంగా ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. అలాగే భోజనం చేసిన అనంతరం నీళ్లను 30 నిమిషాలు ఆగాక తాగాలి. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్ సమస్య ఉత్పత్తి అవకుండా ఉంటుంది. జీర్ణ సమస్యలు ఉండవు.కూల్ డ్రింక్స్, సోడాలు..అయితే చాలా మంది భోజనం చేసే సమయంలో కూల్ డ్రింక్స్, సోడా వంటి పానీయాలను సేవిస్తుంటారు. భోజనం చేసే సమయంలో ఎట్టి పరిస్థితిలోనూ వీటిని తాగరాదు. ఇవి జీర్ణ క్రియకు ఆటంకం కలిగిస్తాయి.

మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం శోషించుకోకుండా చూస్తాయి. దీంతో మనకు పోషకాలు సరిగ్గా లభించవు. అలాగే మనం తినే ఆహారం కూడా సరిగ్గా జీర్ణం కాదు. ఫలితంగా అది శరీరంలో కొవ్వుగా పేరుకుపోతుంది. ఇది బరువును పెంచుతుంది.

కనుక భోజనం చేసేటప్పుడు సోడాలు, కూల్ డ్రింక్స్ తాగకపోవడమే మంచిది. ఇలా ఆహారం, నీరు విషయంలో నియమాలను పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.

# ఉత్తరాదిపై చలి పంజా.. పడిపోయిన ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్ :** దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలపై చలి పంజా విసురుతున్నది. ఢిల్లీ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు చలికి గజగజ వణుకు తున్నారు. దేశ రాజధాని ఢిల్లీతోపాటు జమ్మూ కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, హర్యా ణా, యూపీలో చలి తీవ్రత పెరిగింది. పలు చోట్ల దట్టమైన పొగమంచు కమ్మేసింది. మంగళవారం ఉదయం ఢిల్లీలో కనిష్ట ఉష్ణో గ్రతలు 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి.జమ్మూ కశ్మీర్‌లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గరిష్టంగా 10 డిగ్రీల సెల్సియస్, కనిష్టంగా మైనస్ 2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఇక ఉత్తరప్రదేశ్‌లో కనిష్ట ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. దీంతో ప్రజలు చలి తీవ్రతకు గజగజ వణికిపోతున్నారు. చలి మంటలతో ఉపశమనం పొందుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో 19.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. అహ్మదాబాద్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు 18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

# 6 లక్షల మందికి పైగా కస్టమర్లు ఉన్న ఈ ఎస్‌యూవీ సరికొత్తగా రాబోతోంది

**హైదరాబాద్ :** కియా సెల్టోస్‌కు ఇండియాలో మంచి ఫ్యాన్ బేస్ ఉంది. కియా సెల్టోస్ అమ్మకాలను పెంచే ఉద్దేశంతో కియా అప్‌డేటెడ్ సెల్టోస్‌ను తీసుకువస్తుంది. 2025లో కంపెనీ దీనిని నవీకరించబోతోంది. సెల్టోస్ ఫేస్ లిఫ్ట్ విడుదలకు ముందు ఇది మొదటిసారి భారతీయ రోడ్లపై స్పాట్ టెస్ట్ చేశారు. కొత్త సెల్టోస్ లో వినియోగదారులు అప్‌డేటెడ్ ఫీచర్లు, హైబ్రిడ్ పవర్ ట్రెయిన్, రిఫ్రెష్డ్ లుక్‌తో చూసే అవకాశం ఉంది. న్యూస్ వెబ్‌సైట్ రష్లేన్ నివేదిక ప్రకారం కొత్త సెల్టోస్ వచ్చే ఏడాది ద్వితీయార్థంలో భారతదేశంలో లాంచ్ అయ్యే అవకాశం ఉంది.సెల్టోస్ బాక్సీ, ప్రొఫైల్ చెక్కుచెదరకుండా ఉంది. కానీ ప్రధాన డిజైన్ నవీకరణలు ఉండే అవకాశం ఉంది. అదే సమయంలో ఫ్రంట్ అండ్ రియర్ బంపర్, గ్రిల్, లైటింగ్ ఎలిమెంట్స్‌కు మోడ్రన్ టచ్ ఇచ్చారు. ఇది కాకుండా ఈ కారు కొత్త అల్లాయ్ వీల్స్‌ను కూడా పొందుతుంది.మరోవైపు కొత్త కియా సెల్టోస్ పూర్తిగా కొత్త క్యాబిన్‌ను పొందుతుందని భావిస్తున్నారు. ఇందులో డ్యూయల్ టోన్ సీట్లు, డోర్ ట్రిమ్స్‌తో పాటు హెడ్ రెస్ట్‌లు, యాంబియంట్ లైటింగ్ ఉన్నాయి. అయితే డ్యాష్ బోర్డు, కాక్ పిట్‌ను దాచిపెట్టారు. ఇది కాకుండా కారుకు ఎల్ఈడీ యాంబియంట్ లైటింగ్, ప్రీమియం మెటీరియల్స్‌తో కూడిన మల్టీ-లేయర్డ్ డ్యాష్ బోర్డును కూడా ఇవ్వవచ్చు.పవర్‌ట్రెయిన్ పరంగా కియా సెల్టోస్ ప్రస్తుతం ఉన్న పెట్రోల్, డీజిల్ ఇంజన్లలాగా వస్తుంది. అయితే కొత్త సెల్టోస్ లో హైబ్రిడ్ పవర్ ట్రెయిన్‌ను కూడా వినియోగదారులు పొందే అవకాశం ఉంది. కొత్త సెల్టోస్ 1.6-లీటర్ హైబ్రిడ్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది గరిష్టంగా 141 బిహెచ్‌పీ శక్తిని ఉత్పత్తి చేస్తు ంది.కియా సెల్టోస్ ఇప్పటికే 2024 ప్రారంభంలో 6 లక్షల యూనిట్ల అమ్మకాల మార్కును దాటింది. కంపెనీ 2019 సంవత్సరంలో సెల్టోస్‌ను లాంచ్ చేసింది. హ్యుందాయ్ క్రెటా, మారుతి సుజుకి గ్రాండ్ విటారా, టయోటా హైదర్ వంటి వాటికి కియా సెల్టోస్ గట్టి పోటీ ఇస్తుంది.



# రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం.. పార్లమెంటరీ చరిత్రలోనే తొలిసారి



**న్యూఢిల్లీ:** రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ పై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవే శపెట్టాయి. ఎగువ సభలో చైర్మన్ వ్యవహరిస్తున్న తీరు ఏకపక్షంగా ఉంటోందని ఎంపీలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. రాజ్యసభ నుంచి తాము తరచూ వాకౌట్ చేయాల్సిన పరిస్థితికి చైర్మన్ ధన్‌ఖర్ వైఖరే కారణమని విపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగ ళవారం ఉదయం చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు.ఈ తీర్మానంపై ఇండియా కూటమి పార్టీలైన తృణమూల్, ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్ వాదీపార్టీ, డీఎంకే, ఆర్జేడీ తదితర పార్టీలకు చెందిన 50 మందికిపైగా ఎంపీలు సంతకాలు చేశారు. ఎంపీలు సంతకాలు చేసిన ఈ నోటీసులను రాజ్యసభ సెక్రటేరియట్‌కు సమర్పించారు. చైర్మన్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం భారత పార్లమెంటరీ చరిత్రలోనే ఇది మొదటిసారి.రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేందుకు లేచి నిలబడినపుడు చైర్మన్ ఆయనకు అవకాశం ఇవ్వాలని, కాని కాంగ్రెస్ అధ్యక్షుడు, సభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే లేచి నిలబడగానే మైక్రోఫోన్‌ను చైర్మన్ తరచు కట్ చేస్తున్నారని విపక్ష ఎంపీలు వాదిస్తున్నారు. పార్లమెంటరీ నిబంధనలు, సాంప్రదాయాల ప్రకారం సభ నడవాలని, కాని తాము ఫిర్యాదు చేసిన ప్రతిసారి తమను ఛాంబర్‌లోకి పిలిచి సర్దుబాటు చేసేందుకు చైర్మన్ ప్రయత్నిస్తున్నారే తప్ప నిబంధనలను పాటించాలని భావించడం లేదని సీనియర్ ప్రతిపక్ష నాయకుడు ఒకరు తెలిపారు.

# అభివృద్ధిలో పోటీపడాలి.. విగ్రహాలు మార్చడంలో కాదు.. రేవంత్ సర్కారుపై పద్మాదేవేందర్ సెటైర్లు..

**హైదరాబాద్ :** అభివృద్ధిలో పోటీపడాలని.. విగ్రహాలను మార్చడంలో కాదంటూ రేవంత్ సర్కారుపై బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి సెటైర్లు వేశారు. కేటీఆర్ పిలుపు మేరకు మెదక్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 సంవత్సరా లతెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన బతుకమ్మను తీసేసి కేవలం చెయ్యి గుర్తు కోసమే తెలంగాణ అస్తిత్వమైన బతుకమ్మ, కిరీటం తీసేసి విగ్రహాన్ని మార్చారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన బతుకమ్మ ఆనవాలు లేకుండా చేశారని ఆరోపించారు. రజాకార్ల పాలన, ఉద్యమ సమయంలో కూడా ఇలాంటి పరిస్థితి లేదనా న్నరు. తెలంగాణ తల్లి దైవ స్వరూపినిగా, శక్తి స్వరూపిణిగా తీర్చిదిద్ది చర్చల తర్వాత.. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆమోదం పొందిం దన్నారు .చిన్నచిన్న గ్రామాలకు చెందిన వాళ్లు వివిధ సంఘాలకు చెందిన వాళ్లు చందాలు వేసుకుని తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకున్నారని గుర్తు చేశారు. దేశంలో ఆలిని మార్చిన వారిని చూశాం.. కానీ, తల్లిని మార్చిన వారిని చూడలేదన్నారు. దానికి తెరలేపింది కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి కోసం తీసుకొచ్చిన జీవోను అంగీకరించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరన్నారు. రాబోయే కాలంలో 14 సంవత్సరాల పాటు ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రజలు మమేకమై ఉంటారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశా కార్యకర్తలు, సమగ్ర శిక్ష ఉద్యోగులు రోడ్డెక్కారని ఆరోపించారు. రైతులను నిండా ముంచుతూ ఇప్పటివరకు రైతుబంధు ఇవ్వలేదన్నారు. విగ్రహాలు మార్చడంలో ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీలపై దృష్టి సారించి ప్రజలకు మేలు చేయాలని సూచించారు. శాసనసభ సమావేశంలో మాజీ సీఎం కేసీఆర్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ఎండ కడతారన్నారు.



# స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు, దివాళా తీసి కుటుంబం సూసైడ్ అంటెప్ట్

**హైదరాబాద్ :** స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు ఓ కుటుంబాన్ని నిండా ముంచాయి. ఆశించిన లాభాలు రాకపోవడం, అప్పులు తెచ్చిన చోట ఒత్తిళ్లు ఎక్కువవడంతో కుటుంబమంతా కలిసి ఆత్మహత్య చేసుకునేందుకు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు పురుగుల మందు తాగి సూసైడ్ అటెంప్ట్ చేయగా.. గమనించిన స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కాసిపేట గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకోగా.. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం మంచిర్యాల జిల్లాలో కలకలం రేపింది. బాధితులంతా ఇప్పుడు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.బాధిత కుటుంబ సభ్యులు ప్రాథమికంగా తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కాసీపేట గ్రామానికి చెందిన సముద్రాల మొండయ్య కిరాణా షాప్ నడిపిస్తుండేవాడు.



ఆయనకు భార్య శ్రీదేవి, కొడుకు శివ ప్రసాద్, కూతురు చైతన్య ఉన్నారు. కాగా కొద్దిరోజులుగా శివ ప్రసాద్ స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెట్టాడు. ఇందుకు తెలిసిన వారి దగ్గర పెద్ద మొత్తంలోనే అప్పులు చేశాడు. కానీ లాభాలు ఆశించినంతగా లేకపోవడంతో తీవ్రంగా నష్టపోయాడు. స్నేహితులు, సన్నిహితుల నుంచి తీసుకున్న అప్పులు, వడ్డీలు చెల్లించేందుకు వివిధ లోన్ యాప్ ల నుంచి కూడా వీలైనంత అప్పులు చేశారు. అయినా సమస్య తీరకపోవడం, అప్పులు ఇచ్చిన వ్యక్తుల నుంచి ఒత్తిళ్లు ఎక్కువవడంతో ఆత్మహత్య చేసుకునేందుకు నిర్ణయించుకున్నారు.స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు, లోన్ యాప్ ల అప్పులతో తీవ్రంగా నష్టపోయిన కుటుంబం సూసైడ్ చేసుకునేందుకు నిర్ణయించుకుంది. ఈ మేరకు మంగళవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో మొండయ్య (60), సముద్రాల శ్రీదేవి(50) కూతురు చైతన్య (30) కుమారుడు శివ ప్రసాద్(26) అంతా కలిసి గడ్డి మందు తాగి ఆత్మహత్యా ప్రయత్నం చేశారు. అనంతరం సముద్రాల మొండయ్య గడ్డి మందు తాగిన విషయాన్ని తన బావమరిది రమేష్ కు ఫోన్ చేసి చెప్పాడు. దీంతో వాళ్లు హుటాహుటిన మొండయ్య ఇంటికి చేరుకోగా.. వాళ్లంతా గడ్డి మందు తాగి కనిపించారు. అనంతరం వారిని 108 వాహనంలో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వెంటనే మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ఆసుపత్రికి తీసుకెళ్లారు. కానీ వారి పరిస్థితి మెరుగు పడకపోవడంతో నలుగురినీ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. శివ ప్రసాద్ పరిస్థితి విషమంఒకే కుటుంబంలో నలుగురు గడ్డి మందు తాగగా.. వారిని ఎంజీఎం ఎమర్జెన్సీ వార్డులో అడ్మిట్ చేసి ట్రీట్మెంట్ అందిస్తున్నారు. కాగా అందులో శివ ప్రసాద్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. మొండయ్య, శ్రీదేవి, చైతన్య ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతానికి నిలకడగానే ఉండగా.. మరికొన్ని గంటలు గడిస్తేగానీ వారి ఆరోగ్య పరిస్థితిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. కాగా స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు, లోన్ యాప్ లలో అప్పులతో కుటుంబం మొత్తం ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం మంచిర్యాల జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది.

# చలికాలంలో విటమిన్ సి అధికంగా ఉండే వీటిని తప్పక తినాల్సిందే..!

**హైదరాబాద్ :** చలికాలంలో మనకు సహజంగానే పలు అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. చలి ఎక్కువయ్యే కొద్దీ శరీరం మరింతగా శ్రమించాల్సి వస్తుంది. శరీరం తనను తాను వేడిగా ఉంచుకునేందుకు యత్నిస్తుంది. దీంతో పెద్ద మొత్తంలో శక్తిని ఖర్చు చేస్తుంది. అలాగే చలికి రక్తనాళాలు సైతం కుచించుకుపోతాయి. దీంతోపాటు రక్తం గడ్డ కడుతుంది. ఫలితంగా బీపీ పెరిగి హార్ట్ ఎటాక్ వస్తుంది. చలికాలంలో చాలా మంది అందువల్లనే హార్ట్ ఎటాక్ బారిన పడుతుంటారు. అలాగే ఈ సీజన్‌లో మన ఇమ్యూనిటీ పవర్ సైతం తగ్గుతుంది. దీంతో పలు రకాల వైరస్‌లు, బ్యాక్టీరియా మన శరీరంపై దాడి చేస్తుంటాయి. అందువల్ల చలికాలంలో మనం తీసుకునే ఆహారంపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. ముఖ్యంగా విటమిన్ సి ఉండే ఆహారాలను తింటే మనకు ఎంతో మేలు జరుగుతుంది. విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతుంది.విటమిన్ సి నీటిలో కరుగుతుంది..విటమిన్ సి నీటిలో కరిగే పోషక పదార్థం. అందువల్ల మనం విటమిన్ సి ని ఎక్కువగా తీసుకున్నా శరీరం తనకు కావల్సినంత విటమిన్ సి ని మాత్రమే ఉపయోగించుకుంటుంది.




మిగిలిన విటమిన్ సి మూత్రం ద్వారా బయటకు వస్తుంది. మనకు రోజూ శరీరానికి తగినంత విటమిన్ సి అవసరం ఉంటుంది. కెనడాకు చెందిన మెడికల్ అసోసియేషన్ జర్నల్‌లో ప్రచురితం అయిన అధ్యయనం ప్రకారం విటమిన్ సిని మనం తగినంతగా తీసుకుంటే చలికాలంలో మనకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చని తేలింది. కనుక ఈ సీజన్‌లో విటమిన్ సి ఉండే ఆహారాలను మనం ఎక్కువగా తినాల్సి ఉంటుంది.కివీ పండ్లు..మరో అధ్యయనం చెబుతున్న ప్రకారం విటమిన్ సి ఉన్న ఆహారాలను తీసుకోవడం వల్ల జలుబు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని తేల్చారు. కాబట్టి మన శరీరానికి సరిపడా విటమిన్ సి లభించేలా చూసుకుంటే జలుబు నుంచి దూరంగా ఉండవచ్చు. మనకు విటమిన్ సి అనేక రకాల ఆహారాల్లో సమృద్ధిగా లభిస్తుంది. ముఖ్యంగా కివీ పండ్లలో ఈ విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఈ పండ్లను 100 గ్రాముల మేర తింటే సుమారుగా 161.3 మిల్లీగ్రాముల మేర విటమిన్ సిని పొందవచ్చు. విటమిన్ సి మనకు కివి పండ్ల ద్వారా అధికంగా లభిస్తుంది. ఒక కివి పండును తింటే చాలు మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో 230 శాతం వరకు అదనంగా లభిస్తుంది.

# ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు.. పెరిగిన ఐటీ, మెటల్ షేర్లు..



**హైదరాబాద్ :** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళశారం ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన సూచీలు ఆ తర్వాత స్వల్పంగా దిగజారాయి. చివరకు స్వల్పంగా కోలుకొని ఫ్లాట్‌గా ముగిశాయి. సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే.. 81,575.96 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,726.34 పాయింట్లకు పెరిగిన సెన్సెక్స్.. చివరకు 81,182.69 పాయింట్లకు తగ్గింది. చివరక 1.59 స్వల్పంగా పెరిగి.. 81,510.05 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 8.95 పాయింట్లు తగ్గి.. 24,610.05 వద్ద ముగిసింది.ట్రేడింగ్‌లో దాదాపు 1,970 షేర్లు పెరిగాయి. 1,828 షేర్లు పతనమై.. మరో 122 షేర్లు మాత్రం మారలేదు. సెన్సెక్స్‌లో భారతీ ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ టాప్ లూజర్‌గా నిలిచాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, శ్రీరామ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.3శాతం చొప్పున పెరిగాయి. పవర్, టెలికాం, మీడియా 0.5శాతం నుంచి ఒకశాతం పతనం కాగా.. ఐటీ, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్, రియల్టీ 0.4-1 శాతం మధ్య ఎగిశాయి.

# సొంత వ్యాపారాన్ని ప్రారంభించేందుకు పర్సనల్ లోన్ ఇస్తారా ఇవి తెలుసుకోండి..

**హైదరాబాద్ :** సొంత బిజినెస్ స్టార్ట్ చేయాలని కలలు కంటున్నారా లేక ఇప్పటికే వ్యాపారం ప్రారంభించి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారామరి ఈ సమయంలో పర్సనల లోన్ తీసుకోవచ్చా వ్యాపారులకు పర్సనల్ లోన్ ఇస్తారా అంటే కచ్చితంగా ఇస్తారు. కానీ వ్యాపారులు ఈ తరహా లోన్‌లు తీసుకునే ముందు కొన్ని విషయాలను పరిగణలోకి తీసుకోవాలి. అవేంటంటే..బిజినెస్ కోసం పర్సనల్ లోన్ ఎందుకు తీసుకుంటారువ్యాపార అవసరాల కోసం పర్సనల్ లోన్‌లు ఆకర్షణీయంగా ఉంటాయి. ఎందుకంటే..పూచీకత్తు అవసరం లేదు: రుణం పొందడానికి, మీరు ఎటువంటి ఆస్తులను తాకట్టు పెట్టాల్సిన అవసరం లేదు.సులభంగా పొందొచ్చు : వ్యాపార రుణాల కంటే అప్రూవల్ విధానాలు సులభంగా ఉంటాయి.క్రెడిట్ స్కోర్లపై ఆధారపడుతుంది: అర్హతకు మంచి వ్యక్తిగత క్రెడిట్ హిస్టరీ తరచుగా సరిపోతుంది.ఈ విషయంపై రెలిగేర్ ఫిన్?వెస్ట్ సీఈఓ పంకజ్ శర్మ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు."వ్యాపారం కోసం వ్యక్తిగత రుణం తీసుకోవడం మంచి ఆలోచనే. అయితే, వ్యక్తిగత రుణాన్ని వ్యాపార ప్రయోజనాల కోసం ఉపయోగించడం చాలా మంది పారిశ్రామికవేత్తలకు విలువైన ఎంపిక. ముఖ్యంగా ఎంఎస్ఎంఈలకు, వ్యక్తిగత రుణాలు నిధుల అంతరాలను పూడ్చడానికి సహాయపడతాయి. వృద్ధి అవకాశాల్లో పెట్టుబడి పెట్టడానికి, నగదు ప్రవాహాన్ని నిర్వహించడానికి లేదా ఊహించని ఖర్చులను కవర్ చేయడానికి వీలు కల్పిస్తాయి. ఇన్వెంటరీ, ఎక్విప్‌మెంట్ లేదా ఆపరేషనల్ ఖర్చులకు తక్షణ మూలధనానికి అవసరమైన నిధులకు ఇవి యాక్సెస్‌ని అందిస్తాయి. కానీ వడ్డీ రేట్లు ఎక్కువగా ఉంటాయి. తిరిగి చెల్లించే నిబంధనలు తక్కువగా ఉంటాయి," అని అన్నారు.బిజినెస్ పర్సనల్ లోన్ కోసం అర్హత..బిజినెస్ కోసం రుణాలు ఇచ్చేవారు ఇవి చూస్తారు..మంచి క్రెడిట్ స్కోర్: మంచి



క్రెడిట్ చాలా అవసరం.తక్కువ రుణ-ఆదాయ నిష్పత్తి: అప్పులు మేనేజ్ చేసే విధంగానే ఉన్నాయా అన్నది కీలకం.డబ్బు వనరు: ఆదాయాలను ఉత్పత్తి చేసే స్థిరమైన సామర్థ్యాన్ని ఇది సూచిస్తుంది.వ్యాపార రుణం పొందడంలో ఇబ్బందులు..ఈజీ టు యాక్సెస్ అయినప్పటికీ, వ్యాపారం కోసం పర్సనల్ లోన్‌తీసుకునే సమయంలో కొన్ని అడ్డంకులు ఉంటాయి. అవి..1. క్రెడిట్ స్కోర్ అవసరాలు: చిన్న లేదా చాలా సూక్ష్మ వ్యాపారాలు, కొత్త కంపెనీల యజమానులు వ్యక్తిగత క్రెడిట్ స్కోరును కలిగి ఉండకూడదు. ఇది వారికి రుణాన్ని అందించడానికి అధికారంగా ఉంటుంది. అధిక క్రెడిట్ స్కోర్లు సాధించడానికి సరైన ఆర్థిక అలవాట్లతో సమయం, అంకితభావం అవసరం.2. ఆదాయ పరిమితులు: రుణదాతల ప్రకారం, మీ ఆదాయం రుణ చెల్లింపునకు మీ అర్హతను నిర్ణయిస్తుంది. లాభాలను నమోదు చేయని కంపెనీలకు రుణాలను పొందడం సవాలుగా ఉంటుంది.

3. బలహీనమైన బిజినెస్ ప్రొఫైల్: వ్యక్తిగత రుణం కోసం దరఖాస్తు చేసేటప్పుడు కూడా రుణదాతలు తక్కువ మూలధన పెట్టుబడి లేదా వ్యాపార అనుభవం లేకపోతే వెంచర్‌ని ప్రమాదకరంగా పరిగణించవచ్చు.4. రుణాల అసురక్షిత స్వభావం: పర్సనల్ లోన్‌లకు పూచీకత్తు అవసరం లేదు ఎందుకంటే అవి అసురక్షితమైనవి. మీ ఆస్తులు తక్కువ రిస్క్‌లో ఉన్నప్పటికీ, ఇది తరచుగా అధిక వడ్డీ రేట్లకు దారితీస్తుంది. ఇది మొత్తం రుణ వ్యయాన్ని పెంచుతుంది.వ్యాపారం కోసం పర్సనల్‌లోన్‌కి ఎలా దరఖాస్తు చేయాలి

మీ అవసరాలను అంచనా వేయండి: మీకు నిజంగా ఎంత అవసరమో, డబ్బు వస్తే కంపెనీని దాని కోరుకున్న లక్ష్యాలను సాధించే దిశగా ఎలా నడిపిస్తుందో నిర్ణయించండి.మీ అర్హతను ధృవీకరించండి: ఫైనాన్షియర్ నిర్దేశించిన ప్రమాణాలకు మీరు సరిపోతారని నిర్ధారించుకోవడానికి మీ సంపాదన, క్రెడిట్ హిస్టరీ- స్కోరును కూడా తనిఖీ చేయండి.రుణ ఆఫర్లను పోల్చండి: అందుబాటులో ఉన్న ఉత్తమ వడ్డీ రేట్లు, నిబంధనలు, ప్రయోజనాలను పోల్చడానికి వివిధ రుణదాతలను వ్యక్తిగతంగా, ఆన్‌లైన్‌లో పరిశోధించండి.డాక్యుమెంటేషన్ సేకరించండి: గుర్తింపు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు, పన్ను రిటర్నులు, ఆదాయ రుజువు వంటి దరఖాస్తుకు అవసరమైన అన్ని పత్రాలను సిద్ధం చేయండి.ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ దరఖాస్తు: ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి ఇది చివరి దశ.వ్యక్తిగత రుణాలు ఒక సంస్థకు సాపేక్షంగా సులభమైన నగదు ఇంజెక్షన్ కావచ్చు. ఏదేమైనా, అటువంటి రుణంలోకి ప్రవేశించే ముందు అధిక వడ్డీ రేట్లు, భారమైన రుణం, వ్యక్తిగత ఆర్థిక వ్యవస్థను నాశనం చేసే అవకాశం వంటి నష్టాలను ఎదుర్కోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లాభనష్టాలను బేరీజు వేసుకునేటప్పుడు నిపుణులైన ఆర్థిక సలహాదారుని సంప్రదించడం వల్ల దీర్ఘకాలంలో తమ సంస్థకు ప్రయోజనం చేకూర్చే మంచి నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది.

# ఈ ఏడాది మార్కెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన తోపు కార్లు.. ఈ లిస్టులో మీ ఫేవరెట్ ఉందా?



**హైదరాబాద్ :** 2024లో కొన్ని అత్యుత్తమ బడ్జెట్ కార్లు విడుదల అయ్యాయి. ఆటోమొబైల్ పరిశ్రమలో అందరి దృష్టిని ఆకర్షించాయి. అనేక కంపెనీల నుంచి మంచి మంచి కార్లు మార్కెట్‌లోకి వచ్చాయి. ఎస్‌యూవీలు, హ్యాచ్‌బ్యాక్‌లు, ఎలక్ట్రిక్ కార్ల సందడితో ఇండియాలో ఆటోమొబైల్ మార్కెట్ దూసుకెళ్లింది. ఈ ఏడాది విడుదలైన కొన్ని ముఖ్యమైన కార్లపై ఓ లుక్కేద్దాం..మారుతి సుజుకి డిజైర్ 2024మారుతి సుజుకి ఇటీవలే డిజైర్‌ను కొత్తగా విడుదల చేసింది. ఈ సెడాన్ ఎక్స్ షోరూమ్ ధర రూ. 6.79 లక్షల నుండి రూ. 10.14 లక్షల మధ్య ఉంటుంది. కొత్త డిజైర్ 1.2-లీటర్ పెట్రోల్, సీఎన్జీ ఇంజన్‌లతో వస్తుంది. ఇది 22 నుండి 32 కిమీల మైలేజీని ఇస్తుంది. కొత్త మారుతి డిజైర్‌లో 7 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లే కనెక్టివిటీ, క్రూయిజ్ కంట్రోల్, ఆటోమేటిక్ ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్‌లు, ఆటో ఫోల్డింగ్ పుష్ బటన్ ఇంజన్ స్టార్ట్ స్టాప్, రియర్ ఏసీ వెంట్‌లతో పాటు 6 ఎయిర్‌బ్యాగ్‌లు వంటి సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. .మహీంద్రా థార్ రోక్స్మహీంద్రా 14 ఆగస్టు 2024న 5 డోర్ల థార్ రోక్స్‌ను విడుదల చేశారు. ఈ ఆఫ్ రోడింగ్ ఎస్‌యూవీ ధర రూ. 12.99 లక్షల నుండి మొదలవుతుంది. టాప్ మోడల్ ధర రూ. 22.49 లక్షల ఎక్స్-షోరూమ్ వరకు ఉంటుంది. మహీంద్రా థార్ రోక్స్ అనేది పెట్రోల్, డీజిల్ ఇంజన్‌లలో వచ్చే ఏకైక ఆఫ్ రోడ్ ఎస్‌యూవీ. 2 లీటర్ పెట్రోల్, 2.2-లీటర్ డీజిల్ ఇంజన్లు ఇందులో వస్తాయి. ఇందులో పనోరమిక్ సన్‌రూఫ్, 6-వే పవర్డ్ డ్రైవర్ సీట్, వెంటిలేటెడ్ సీట్లు, హై-క్వాలిటీ హర్మాన్ కార్డాన్ ఆడియో సిస్టమ్, 10.25-అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ వంటి ఫీచర్లు ఉన్నాయి.టాటా కర్వ్‌టాటా మోటార్స్ ఈ ఏడాది మొదటిసారిగా కొత్త కర్వ్ ఎస్‌యూవీని పరిచయం చేసింది. ఇది కూపే స్టైల్ విభాగంలోకి వస్తుంది. ఐసీఈ, ఎలక్ట్రిక్ వేరియంట్‌లలో తీసుకువచ్చారు. దాని ఐసీఈ వేరియంట్ ధర రూ. 9.99 నుండి రూ. 17.69 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. టాటా కర్వ్ ఈవీ ధర రూ. 17.49 లక్షల నుండి రూ. 21.99 లక్షల ఎక్స్-షోరూమ్ వరకు ఉంటుంది. ఇందులో 45 కెపాసిటీ గల రెండు బ్యాటరీ ప్యాక్‌లు వస్తాయి. ఈ ఈవీ పరిధి 500 కిలో మీటర్ల వరకు ఉంటుంది.హోండా అమేజ్‌హోండా అమేజ్‌ను కొత్త అవతార్‌లో తీసుకువచ్చారు. ఈ సెడాన్ ఏడీఏఎస్ ఫీచర్‌తో విడుదల అయింది. కొత్త హోండా అమేజ్ వీ, వీఎక్స్, జెడ్ఎక్స్ వేరియంట్‌లలో వస్తుంది. దీని ధర రూ. 7.99 లక్షల నుండి రూ. 10.90 లక్షల ఎక్స్-షోరూమ్ వరకు ఉంటుంది. కొత్త హోండా అమేజ్ 1.2-లీటర్ న్యాచురల్లీ యాస్పిరేటెడ్ 4-సిలిండర్ పెట్రోల్ ఇంజన్‌ను పొందుతుంది. ఈ సెడాన్‌లో 6 ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, టీపీఎంఎస్, 3 పాయింట్ సీట్ బెల్ట్‌లు ఉన్నాయి.స్కోడా కైలాక్‌స్కోడా కైలాక్ కాంపాక్ట్ ఎస్‌యూవీని విడుదల చేసింది. ఈ కారు ధర రూ. 7.89 లక్షల నుంచి రూ. 14.40 లక్షల ఎక్స్ షోరూమ్ వరకు ఉంటుంది. కొత్త కైలాక్ 1 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజన్‌తో పరిచయం చేశారు. ఇందులో 6 ఎయిర్‌బ్యాగ్‌లు, టీపీఎంఎస్(టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్), ఈబీడీతో కూడిన ఏబీఎస్, ఈఎస్‌సీ, హిల్-హోల్డ్ అసిస్ట్, సెన్సార్‌లతో కూడిన రివర్స్ పార్కింగ్ కెమెరాతో పాటు 10వంటి ఫీచర్లతో వస్తుంది.

# ముగిసిన ఎమ్మెల్సీ ఓటర్ల గడువు, నేటి నుంచి అభ్యంతరాలపై పరిశీలన

**హైదరాబాద్ :** ఉత్తర తెలంగాణలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియ ముగిసింది. ఓటర్ నమోదు, అభ్యంతరాలపై దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 9తో ముగియడంతో నేటి నుంచి అభ్యంతరాలపై దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ చేపట్టారు.

ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలో గత నెల 23వ తేదీ నుంచి మొదలైన ఓటర్ నమోదు, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ సోమవారంతో ముగిసింది. ఈ నిర్ణీత వ్యవధిలో కొత్తగా ఓటరు నమోదు ప్రక్రియ కూడా కొనసాగింది. ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో మొత్తంగా 1,117 ఫిర్యాదులను పలువురు అందజేశారు. ఇందులో పట్టభద్రులకు సంబంధించినవి 942 ఉండగా.. మిగతా 175 ఉపాధ్యాయులకు సంబంధించినవి.




ఎక్కువగా పేర్లు, వివరాలకు సంబంధించిన మార్పుల కోసం అందాయి.పెరిగిన ఓటర్లుఈ ఏడాది సెప్టెంబరు 30న ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమై నవంబరు 6వ తేదీ వరకు కొనసాగింది. దీంతో పట్టభద్రులు 3,58,579 మంది ఓటును నమోదు చేసుకోగా, ఉపాధ్యాయులు 27,994 మంది ఓటును పొందడానికి ఉత్సాహాన్ని చూపించారు. తిరిగి గత నెల 23వ తేదీ నుంచి డిసెంబరు 9వ తేదీ వరకు కొత్తగా నమోదుతోపాటు అభ్యంతరాలకు సమయం ఇవ్వడంతో కొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి పలువురు ముందుకొచ్చారు. ఈ పక్షం రోజుల వ్యవధిలో పట్టభద్రులవి 28,111 ఓట్లు కొత్తగా చేరగా.. ఉపాధ్యాయుల పరంగా అదనంగా 5,054 మంది ఆసక్తిని చూపించారు. దీంతో మొత్తంగా పట్టభద్ర ఓటర్ల సంఖ్య 3,86,690కి చేరింది. ఉపాధ్యాయ ఓటర్ల సంఖ్య 33,048కి పెరిగింది. మలివిడతలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 10 నుంచి పరిశీలించి పక్కాగా ఉంటే ఆమోదం తెలుపుతారు. ఏవైనా తప్పుడు ధ్రువపత్రాలుంటే తిరస్కరిస్తారు. ఇంకా ఎవరైనా నమోదు చేసుకునేవారుంటే తుది జాబితా వచ్చిన తరువాత కొన్నాళ్లు ఎన్నికల సంఘం అవకాశం కల్పించనుంది.

పోలింగ్ కేంద్రాల మార్పు కోసం 99 దరఖాస్తులు..పోలింగ్ కేంద్రాల మార్పు, చేర్పుల కోసం 99 దరఖాస్తులు అందినట్లు అధికారులు ప్రకటించారు. వాటిపై నిర్ణయం తీసుకునే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. కరీంనగర్ డీఆర్వో ఈ ప్రక్రియకు ఇన్చార్జి అధికారిగా వ్యవహరిస్తుండటంతో ఇక్కడి నుంచే వీటికి సంబంధించిన ఆదేశాలు అన్ని జిల్లాలకు అందిస్తున్నారు. వచ్చిన ఆక్షేపణలకు సంబంధించి క్షేత్ర స్థాయిలో మండలాల వారీగా అధికారులు వాటిని పరిష్కరిస్తారు. ఇదే సమయంలో మొత్తంగా 121 మండలాల్లో మళ్లీ కొత్తగా నమోదైన ఓటర్ల వివరాలపై క్షేత్రస్థాయిలో పరిశీలనను కొనసాగించనున్నారు.30న తుది జాబితా..పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించి తుది ఓటరు ముసాయిదా జాబితాను ఈనెల 30వ తేదీన ఎన్నికల సంఘం ఆదేశాలతో విడుదల చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న 313 పోలింగ్ కేంద్రాల పరిధిలో జాబితాలో ఎక్కడ కూడా లోటుపాట్లు లేకుండా పర్యవేక్షించాలని ఆర్డీవోలకు, తహసీల్దార్లకు ఆదేశాలు అందాయి. ఇందుకు అనుగుణంగా పోలింగ్ బూత్ స్థాయిలో పక్కాగా పరిశీలనలు చేపట్టనున్నారు. 2019లో రూపొందించిన జాబితాలో తప్పుల తడక వల్ల అక్కడక్కడా పోలింగ్ రోజున ఇబ్బంది ఎదురైంది. గత అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ఈసారి ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా తుది జాబితాను సిద్ధం చేసే పనిలో యంత్రాంగం నిమగ్నమవుతోంది. ఇదే సమయంలో 700 మంది ఓటర్లు మించిన చోట మరో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనల్ని ప్రాథమికంగా సిద్ధం చేసి ఎన్నికల సంఘానికి అందించనుంది.

## చెన్నైలో కుండపోత.. 11 జిల్లాల్లో పాఠశాలలకు సెలవు.. అలర్ట్ ప్రకటించిన ఐఎండీ



**హైదరాబాద్ :**తమిళనాడు రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తమిళనాడు, పుదుచ్చేరి, కారైక్కల్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక తమిళనాడు రాజధాని చెన్నై కుం డపోత వర్షం పడుతోంది. భారీ వర్షం నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని పాఠశాలలకు అధికారులు సెలవు ప్రకటించారుచెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు, విళ్లుపురం, కళ్లకురిచ్చి, రామనాథపురం, అరియలూరు, కడలూరు, కరైక్కల్, తిరుచ్చి, నాగపట్టణం, కోయంబత్తూర్ సహా తదితర జిల్లాల్లో భారీ వర్షం కురుస్తోంది. భారీ వర్షం నేప థ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ముందు జాగ్రత్త చర్యగా పలు జిల్లాల్లోని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. చెన్నై, విల్లుపురం, తంజావూరు, మైలాదుతురై, పుదుకోట్టై, కడలూరు, దిండిగల్, రామనాథపురం, తిరువావూర్, రాణిపేట్, తిరువళ్లూరు జిల్లా ల్లోని అన్ని పాఠశాలలకు సెలవు ఇచ్చారు.ఇక ఇవాళ ఉదయం తూత్తుకుడిలోని కొన్ని ప్రాం తాల్లో వర్షం కురిసింది. మరోవైపు పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వేలూరు, పెరంబూర్, సేలం, నమక్కల్, శివగంగ, మదురై, దిండిగల్‌లో ఉరుములు, మెరు పులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఈ మేరకు అలర్ట్ ప్రక టిం చింది. అదేవిధంగా తూత్తుకుడి, తెన్కాసి, తెని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

## సాంకేతిక లోపంతో చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం.. ఇబ్బందుల్లో యూజర్లు..!




**హైదరాబాద్ :**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) బేస్డ్ చాట్‌బోట్ చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా లక్షలాది మంది యూజర్లు చాట్ జీపీటీ సేవలు లభించక పోవడంతో ఇబ్బందుల పాలవుతున్నారు. దీనిపై యూజర్లకు 'ఎక్స్ (మాజీ ట్విటర్)' వేదికగా క్షమాపణ చెప్పిన ఓపెన్ ఏఐ.. సమస్య గుర్తించామని, దాని పరిషా ్కరానికి ప్రయత్నిస్తున్నామని తెలిపింది. త్వరలోనే చాట్‌జీపీటీ గ్లోబల్ ఔటేజ్‌పై అప్‌డేట్ ఇస్తామని పేర్కొంది. స్థానిక కాలమానం ప్రకారం గురువారం తెల్లవారు జాము నుంచి చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం ఏర్పడింది. చాట్‌జీపీటీతోపాటు సంస్థకు చెందిన ఏపీఐ, సోరా సేవల్లో ఈ సమస్య తలెత్తిందని ఓపెన్ ఏఐ తెలిపింది. అయితే, ఎప్పటిలోగా సమస్య పరిష్కారం అవుతుందో వెల్లడించలేదు. దీనివల్ల ఓపెన్ ఏఐ చాట్‌జీపీటీపై ఆధార పడిన సంస్థల కార్యకలాపాలపై ప్రభావం పడుతుందని చెబుతున్నారు.2022 చివర్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా పని చేసే చాట్‌జీపీటీని ఓపెన్ ఏఐ అందుబాటులోకి తెచ్చింది. ఈ చాట్‌బోట్ సాయంతో యూజర్లు తమకు అవసరమైన ఖచ్చితమైన సమాచారాన్ని సెకన్లలోనే అందుకోవచ్చు. కాగా, బుధవారం రాత్రి మెసేజింగ్ యాప్ వాట్సాప్‌తోపాటు ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్ సేవల్లో అంతరాయం నెలకొంది. సాంకేతిక లోపం వల్ల యూజర్లు తమ యాప్స్ సేవలు ఉపయోగించుకోలేదని మెటా పేర్కొంది. సాధ్యమైనంత త్వరగా సేవలు పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్నామని వివరించింది.

## డ్యుయల్ స్క్రీన్‌తో త్వరలో లావా బ్లేజ్ డ్యూ.. ఇవీ డిటెయిల్స్..!





**హైదరాబాద్ :**ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ లావా ఇంటర్నేషనల్ భారత్ మార్కెట్లో త్వరలో తన లావా బ్లేజ్ డ్యూ ఫోన్ ఆవిష్కరి ంచనున్నది. ఆర్కిటిక్ వైట్, సెలెస్టియల్ బ్లూ కలర్ ఆప్ష న్లలో లభిం చనున్న లావా బ్లేజ్ డ్యూ ఫోన్ ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్ అమెజాన్ ద్వారా విక్రయిస్తారు.ఈ నెల 16వ తేదీ మధ్యా హ్నాం 12 గంటలకు భారత్ మార్కెట్లో లావా బ్లేజ్ డ్యూ ఆవిష్కరిస్తారని అమెజాన్ మైక్రో సైట్ వెల్లడించింది. లావా బ్లేజ్ డ్యూ ఫోన్ డ్యు యల్ డిస్ ప్లేలు కలిగి ఉంటుంది. రేర్ ప్యానెల్ పై చిన్న రెక్టాంగులర్ సెకండరీ స్క్రీన్ ఉంటుంది. లావా బ్లేజ్ డ్యూ ఫోన్ 6.67 అంగుళాల 3డీ కర్వ్డ్ అమోలెడ్ మెయిన్ డిస్ ప్లే విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 1.58 అంగుళాల సెకండరీ అమోలెడ్ స్క్రీన్ కలిగి ఉంటాయి. ఈ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7025 ప్రాసెసర్ కలిగి ఉంటుంది. 64-మెగా పిక్సెల్ రేర్ కెమెరా సెన్సర్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కో సం 16-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా, 33 వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎం ఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, సెక్యూరిటీ కోసం ఇన్ డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటాయి.

## మళ్లీ అధికారంలోకి వస్తే.. ప్రతి మహిళకు రూ.2,100 : కేజ్రీవాల్



**హైదరాబాద్ :**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడు పెంచింది. ఓటర్లను ఆకట్టు కునేందుకు అనేక హామీలు ప్రక టిస్తోంది. ఇప్పటికే ఆటో డ్రైవర్లకు ఐదు కీలక హామీలు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మహి ళలకు ఆమ్ ఆద్మీ పార్టీ గుడ్ న్యూస్ చెప్పింది. వచ్చే ఎన్నికల్లో ఆప్‌ను గెలిపిస్తే 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకూ నెలకు రూ.2,100 అందజేస్తామని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు.గురువారం సీఎం అతిశీతో కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేజ్రీవాల్ మాట్లా డుతూ.. 'ప్రతి మహిళకు రూ.1, 000 ఇస్తామని గతంలో హామీ ఇచ్చాము. అయితే, కొంత మంది మహిళలు నా వద్దకు వచ్చి ద్రవ్యోల్బణం కారణంగా రూ.1,000 సరిపోవడం లేదని చెప్పారు. అందుకే వారి అభ్యర్థన మేరకు 18 ఏళ్లు పైబడిన మహిళలందరికీ నెలకు రూ.2,100 ఇస్తాం' అని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలోకే ఈ మొత్తా జమ చేయనున్నట్లు వెల్లడించారు.

## జమ్ముకశ్మీర్‌పై మంచు వర్షం.. శ్వేత వర్ణంతో పర్యాటకులను ఆహ్వానిస్తున్న రహదారులు



**హైదరాబాద్ :**జమ్ము కశ్మీర్ మంచు వర్షం కురుస్తోంది. బారాముల్లా, సోనమార్గ్, బందిపోర సహా అనేక ప్రాంతాల్లో విపరీ తంగా మంచు పడు తోంది. దీంతో ఆయా ప్రాంతాలు కను చూపు మేర శ్వేత వర్ణాన్ని సంతరి ంచు కున్నాయి. జమ్ముకశ్మీర్‌లోని ఎత్తైన ప్రాం తాల్లో నిరంతరంగా మంచు కురుస్తున్నది. రహదారులు, ఇళ్లు, భవన ాలు, చెట్లు, వాహనాలు, ఎత్తైన కొండలపై పడుతున్న మంచు దృశ్యాలు ఆకట్టుకుంటున్నాయి. స్థానిక ప్రజలు, సందర్శకులు మంచు వర్షాన్ని ఆస్వాదిస్తున్నారు.మరోవైపు భారీగా మంచు పడుతుండటంతో శ్రీనగర్ సహా ప్రధాన ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ఠానికి చేరాయి.

# కొడుకు అప్పులకు బలైన కుటుంబం..



**హైదరాబాద్ :** కొడుకు చేసిన అప్పులకు కుటుంబం మొత్తం ప్రాణాలు బలితీ సుకోవాల్సి వచ్చింది. స్టాక్ మార్కెట్‌లో లాభాల కోసం అప్పులు చేసి మరీ పెట్టుబడులు పెట్టడంతో నిండా మునిగిపోయిన యువకుడు అప్పులు తీర్చే మార్గం లేకపోవ డంతో తనతో పాటు తల్లిదండ్రుల ప్రాణాలను కూడా బలితీ ుకున్నాడు. షేర్ మార్కెట్ మాయలో పడిన యువకుడు అందులో పెట్టుబడుల కోసం ఎడా ా ఎడా అప్పులు చేసిన యువకుడు తల్లిదండ్రులు, సోదరితో కలిసి ఆత్మహత్య చేసుకున్నాడు. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కాసిపేట గ్రామానికి చెందిన శివప్రసాద్ బుధవారం తల్లిదండ్రులు సోదరితో కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.కాసిపేట గ్రామానికి చెందిన సముద్రాల మొండయ్య(60), శ్రీదేవి(50) దంపతులకు కుమార్తె చైతన్య(30), కుమారుడు శివప్రసాద్(26) ఉన్నారు. మొండయ్య తన ఇంట్లోనే కిరాణా దుకాణం నడప ంతో పాటు తోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఇంటింటికీ పాల ప్యాకెట్లు సరఫరా చేసేవాడు. వచ్చిన డబ్బుతో వారి జీవనం సజా వుగా సాగిపోతోంది. మొండయ్య కుమారుడు శివప్ర సాద్ గత ంలో బెల్లంపల్లిలోని ఓ ల్యాబ్లో టెక్నీషియన్‌గా పని చేసి మాన ేశాడు. ఉద్యోగం చేసే సమయంలో షేర్ మార్కెట్‌లో పెటు ్టబడులు అలవాటైంది.ఉద్యోగం మానేసిన తర్వాత ఇంటి దగ్గరే ఓ గదిలో స్టాక్ బ్రోకింగ్ కోసం ఏర్పాట్లు చేసుకొని షేర్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాడు. వ్యాపారంలో పెట్టుబ డుల కోసం గ్రామంలో తెలిసిన వారి నుంచి అధిక వడ్డీలకు సుమారు రూ.60 లక్షలు వరకు అప్పులు చేశాడు. మార్కెట్‌లో నష్టాలు వస్తూ డబ్బులు పోగొట్టుకుంటున్నా ప్రతిసారి మళ్లీ రాకపోతాయా అనే నమ్మకంతో పెట్టుబడులు పెడుతూ పోయాడు. ఈ క్రమంలో ఆదాయం లేకపోగా వరుస నష్టాలు రావడంతో అప్పులు తీర్చలేకపోయాడు. అప్పులు తీర్చాలని గ్రామంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు జరిగాయి. అప్పులిచ్చిన వారి ఒత్తిళ్లు తాళలేక మంగళవారం దివ్యాంగురాలైన అక్క చైతన్య, తల్లిదండ్రులతో కలిసి కూల్ డ్రింక్‌లో గడ్డి మందు కలుపుకొని తాగాడు. వీరిని గమనించిన స్థానికులు బెల్లంపల్లి ఆసుప త్రికి తరలించారు. వారి పరిస్థితి విషమించడంతో మంచిర్యాలకు తర్వాత వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తుండగానే బుధవారం తెల్లవారుజామున మొండయ్య, శ్రీదేవి, చైతన్య, మధ్యాహ్నాం శివప్రసాద్ ప్రాణాలు కోల్పోయారు.శివప్రసాద్ మేనమామ కోలేటి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అప్పులిచ్చిన వారి నుంచి ఎదురవుతున్న ఒత్తిడి తట్టుకోలేక శివప్రసాద్ ఏడాది క్రితం ఇంటి నుంచి పారి పోయాడు. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద ఆత్మహ త్యా యత్నం చేయడంతో తాడేపల్లి పోలీసులు రక్షించి ఆ తర్వాత కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# ఏపీలో కొత్త సమస్య.. ఆ కులాల్లో ఆడపిల్లల కొరత, కులాంతరమైనా ఫర్లేదంటున్న అబ్బాయిలు

**ఆంధ్రప్రదేశ్:** ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని సామాజిక వర్గాల్లో మగపిల్లలకు పెళ్లిళ్లుకావడమే కష్టమైపోతోంది. మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లు, పెళ్లిళ్ల బ్రోకర్లు అడిగినంత చెల్లిస్తున్నా సరైన సంబంధాలు కుదరడం లేదు.అయా కులాల్లో ఆడపిల్లలకు తీవ్రమైన డిమాండ్ నెలకొంది. సామాజిక హోదా, కుటుంబ నేపథ్యం, ఆర్థిక స్థితిగతులు, గుణగణాలను పరిగణలోకి తీసుకుని గతంలో పెళ్లి సంబంధాలు కుదిరేవి.ఇప్పుడు ఏ కులమైన ఫర్లేదు అందమైన ఆడపిల్ల దొరికితే చాలనే పరిస్థితి వచ్చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ సమస్య ఉంది. ప్రధానంగా రెండు ప్రధాన సామాజిక వర్గాలకు చెందిన యువకులు ఈ ముప్పును ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. తమ సామాజిక వర్గం వారు ఎంత దూరంలో ఉన్నా పెళ్లి చేసుకోడానికి సిద్ధం అవుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన సామాజిక వర్గాల్లో కమ్మ, రెడ్డి, కాపు, బ్రహ్మణ, క్షత్రియ, వైశ్య కులాలు ముందుంటాయి. వీరిలో ఆర్థికంగా, సామాజికంగా మిగిలిన వారికంటే కమ్మ, రెడ్డి కులాలు బలమైన వర్గాలుగా ముద్రపడ్డాయి. రెండు, మూడు దశాబ్దాలుగా ఈ రెండు కులాల్లో ఒకరిద్దరు సంతానానికి చాలామంది పరిమితం అయ్యారు.ప్రస్తుతం 30-35ఏళ్ల వయసు దాటిన పురుషుల సంఖ్య గణనీయంగా పెరిగిపోయింది. చదువుకుని, మంచి ఉద్యోగాలు చేస్తున్నవారు, ఐటీ సెక్టార్‌లో భారీ జీతాలు అందుకుంటున్న వారిలో కూడా 30కు చేరువ అవుతున్నా పెళ్లికు కావడం లేదు. చదువు లేని వారు, ఉద్యోగాల్లో స్థిరపడకుండా సొంతంగా సంపాదించుకుంటున్న వారికైతే మరీ కష్టమైపోతోంది.ఆస్తిపాస్తులున్నా పెళ్లి కావట్లేదు..

గ్రామాల్లో ఇళ్లు, పొలాలు, ఆస్తులు, మంచి కుటుంబ నేపథ్యం ఉన్నా సొంత సామాజిక వర్గంలో పెళ్లి సంబంధాలు దొరకడం గగనమైపోతోంది. సొంత వ్యాపారాలు చేసుకుంటున్న వారు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్న వారికి కూడా ఈ రకమైన



సమస్యను ఎదుర్కొంటున్నారు. పిల్ల దొరికితే చాలు, పెళ్లైతే మన కులమే వస్తుంది కదా అనుకుంటున్నారు. కులాంతర వివాహమైనా ఫర్లేదు, కట్న కానుకలు అక్కర్లేదు, కాస్త చదువుకుని, అందంగా ఉంటే చాలని దిగి వస్తున్నారు. ఇతర కులాల వారైనా సంబంధం కలుపుకోడానికి సై అంటున్నారు.ఈ తరహా పెళ్లి సంబంధాల కోసం పెద్ద సంఖ్యలో డిమాండ్ ఉందని గుంటూరు జిల్లాలో పెళ్లిళ్ల బ్రోకర్‌గా పనిచేసే మార్కండేయులు చెప్పారు. అగ్రకులాల యువకులు ఇతర కులాల సంబంధాలు, బీసీ కులాల వారితో సంబంధం కలుపుకోడానికి ఏ మాత్రం వెనకాడటం లేదని చెప్పారు. దీనికి ప్రధాన కారణం అయా కులాల్లో ఆడపిల్లల సంఖ్య తక్కువగా ఉండడంతో పాటు ఇతర కారణాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు.భవిష్యత్తులో ఎదురు కట్నం ఇవ్వాల్సి ఉంటుందేమో.ఆడపిల్లల కొరత ఎదుర్కొంటున్న సామాజిక వర్గాల్లో ఆడపిల్లలు ఉన్న ఇళ్లకు బాగా డిమాండ్ ఏర్పడింది. పెళ్లి కుదరాలంటే అమ్మాయి తరపు వారు పెట్టే కండిషన్లకు తలొగ్గుతున్నారు. ఆస్తిపాస్తులు లేకపోయినా ఆడపిల్లను ఇవ్వడమే ఆస్తిగా భావిస్తున్నారు. అమ్మాయి అందంగా ఉండి, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ అయితే ఎదురుకట్నం ఇచ్చి పెళ్లి చేసుకునే పరిస్థితులు ఉన్నాయి. దీంతో ఆడపిల్లల తరపు వారు అన్ని రకాల కండిషన్లకు తలొగ్గుతున్నారు. కట్నం ప్రస్తావనే తీసుకురావడం లేదు.అమ్మాయి తల్లిదండ్రులు మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి వారైతే కట్నం లేకపోవడంతో పాటు, పెళ్లికి అయ్యే ఖర్చు మొత్తం భరించడానికి కూడా అదే సామాజిక వర్గానికి చెందిన పెళ్లి కొడుకు కుటుంబం సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ఆడపిల్లల తల్లిదండ్రులు ఆస్తిపాస్తులు ఉన్న వారికే ప్రాధాన్యమిస్తున్నారు. ఒకే కులానికి చెందినా వారైనా తమ కుమార్తె భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెద్దింటికి పంపడానికి ప్రాధాన్యమిస్తున్నారు. దీంతో మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి కుటుంబాలు ఇతర కులాల సంబంధాలను చూడాల్సి వస్తోంది.ఏపీలో కులాంతర వివాహాల ట్రెండ్ ఎప్పటి నుంచో ఉన్నా విధిలేని పరిస్థితుల్లో ఇతర సామాజిక వర్గాల అమ్మాయిలతో సంబంధం కలుపుకోడానికి అగ్రకులాలు సంకోచించడం లేదు. కమ్మ-రెడ్డి, కమ్మ-కాపు, కాపు-రెడ్డి సంబంధాలు సాధారణంగా మారిపోయాయి. బీసీకులాల మధ్య కులాంతర పెళ్లిళ్లు కూడా గణనీయంగా పెరిగాయి. యువతీయువకులు ఉద్యోగాల్లో స్థిరపడిన వారైతే కులానికి ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ప్రేమ వివాహాలకు కూడా యువతీ యువకుల తల్లిదండ్రులు అభ్యంతరం చెప్పడం లేదు.కులాల హద్దులు చెరిపేసి సామాజికంగా అగ్రకులాలుగా భావించే రెండు మూడు ప్రధాన కులాల్లో ఇటీవల మరో ధోరణి కనిపిస్తోంది. తమ కులంలో అమ్మాయిల కొరత నేపథ్యంలో బీసీ కులాలకు చెందిన వారైనా ఫర్లేదని పెళ్లిళ్ల బ్రోకర్లను ఆశ్రయించే వారి సంఖ్య పెరిగింది. గ్రామాల్లో సామాజిక హోదా ఉన్నా ఉద్యోగాలు చేయకుండా సొంత వ్యాపారాలు చేసేవారు, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన యువకులు 30-35 ఏళ్ల వయసు సమీపిస్తున్న వారు పెళ్లైతే చాలనే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. సమీప భవిష్యత్తులో అసలు ఏ కండిషన్ లేకుండా పెళ్లైతే సమీపంలో ఉన్నాయి.

# టెస్లా మోడల్ వైకి పోటీగా షియోమీ వైయూ7 ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ.. సింగిల్ ఛార్జ్‌తో 800 కిలోమీటర్లు




**హైదరాబాద్ :**టెక్ కంపెనీ షియోమీ నుంచి ఎలక్ట్రిక్ కారు షియోమీ వైయూ7 ఎస్‌యూవీ వస్తోంది. వచ్చే ఏడాది నుంచి మార్కెట్‌లో ఈ కారు సందడి చేయనుంది. చైనాలో మొదట లాంచ్ అవుతుంది. ఈ ఎలక్ట్రిక్ కారు చైనా మార్కెట్లో విక్రయించే టెస్లా మోడల్ వైతో నేరుగా పోటీ పడనుంది. షియోమీ ఈ ఎలక్ట్రిక్ కారును ఇప్పట్లో భారత మార్కెట్లో లాంచ్ చేసే ఆలోచన లేదు. ఇప్పుడు ఈ కారును ఇక్కడకు తీసుకొచ్చే ఆలోచన లేదని షియోమీ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ తెలిపారు. మొదట చైనా మార్కెట్ పై దృష్టి సారించి ఆ తర్వాత ప్రపంచవ్యాప్తంగా లాంచ్ చేయను ంది.షియోమీ వైయూ7 ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ డిజైన్ గురించి చూస్తే.. ఇది గొప్ప డిజైన్‌తో వీల్స్ కలిగి ఉంటుంది. ఇది మరి ంత స్టైలిష్ గా కనిపిస్తుంది. వెనుక భాగంలో వైయూ7తో ఎల్‌ఈడీ టెయిల్ ల్యాంప్స్‌ను అమర్చారు. షియోమీ వైయూ7 సు మారు 5 మీటర్ల పొడవు ఉంటుంది. ఇది ప్రీమియం సెడాన్ కాగా, టాప్ ఎండ్ వేరియంట్ డ్యూయల్ మోటార్ సెటప్ ను కలిగి ఉంది. ఇందులో 101 కిలోవాట్ల పెద్ద క్విలిన్ బ్యాటరీ ప్యా క్ లభిస్తుంది.చైనాలోని రెగ్యులేటరీ ఫైలింగ్స్ ఇచ్చిన సమాచారం ప్రకారం, వైయూ 7 ఎస్‌యూవీ డ్యూయల్ మోటార్ సెటప్‌తో వస్తుంది. 299 బిహెచ్‌పీ (ముందు), 392 హెచ్‌పీ(వెనుక) ఉండి.. ఇది 691 హెచ్‌పీ కంబైన్డ్ అవుట్‌పుట్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ సెటప్ 2,405 కిలోల (కెర్బ్ వెయిట్) ఎస్‌యూవీని గరిష్టంగా గంటకు 253 కిలోమీటర్ల వేగంతో నడిపించగలదు. గరిష్టంగా గంటకు 265 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుందని చెబుతున్నారు.ఈ కారు ఒక్కసారి ఫుల్ ఛార్జ్ చేస్తే సుమారు 800 కిలోమీటర్ల రేంజ్ అందిస్తుంది. డ్యూయల్ మోటార్ సెటప్‌తో ఉన్న ఈ కారు గరిష్టంగా 600 బిహెచ్‌పీ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. వైయూ7 ఎంట్రీ లెవల్ ఆర్ డబ్ల్యూడీ వేరియంట్ ఎల్ఎఫ్‌పీ-కెమిస్ట్రీ బ్యాటరీని ఉపయోగిస్తుంది. టూ వీల్ డ్రైవ్ వెర్షన్ అందుబాటులోకి వస్తే అదే యూనిట్ను షియోమీ యూ7లో వాడుకోవచ్చు. భారత్ విషయానికి వస్తే బీవైడీతో ఇది పోటీ పడగలదు. షియోమీ నుండి వచ్చిన ఈ ఎలక్ట్రిక్ కారు రేంజ్, పవర్‌తో అద్భుతమైన డిజైన్ ను కలిగి ఉంది.

# కాస్త పక్కకు జరగాలమ్మా.. 2025లో దూసుకొస్తున్న స్టైలిష్ ఎలక్ట్రిక్ కార్లు, రేంజ్‌లో సూపర్

**హైదరాబాద్ :**ఎలక్ట్రిక్ కార్లు వాడితే ఇంధనం ఖర్చు ఉండదు. కాలుష్యం సమస్య లేదు. దీంతో చాలా మంది వీటివైపే మొగ్గుచూపుతున్నారు. కొన్ని నెలలుగా చూసుకుంటే.. భారతీయా మార్కెట్‌లో ఎలక్ట్రిక్ కార్లు, ఎస్‌యూవీలకు డిమాండ్ పెరుగుతోంది. కంపెనీల సేల్స్ రిపోర్ట్ చూస్తే ఈ విషయం అర్థమవుతుంది. ఈ కారణంగా కంపెనీలు సైతం.. మార్కెట్‌లోకి కొత్త మోడళ్లను తీసుకొస్తున్నాయి. పాత ఇంధన కార్లను ఈవీలుగా మార్చి వదులుతున్నాయి. 2025 కొత్త ఏడాదిలో సైతం కొత్త ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలు మార్కెట్‌లోకి వస్తున్నాయి.

హ్యుందాయ్ క్రెటా ఈవీహ్యుందాయ్ దగ్గర సరసమైన ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ లేదు. భారతీయ మార్కెట్లో కంపెనీ త్వరలో క్రెటా




ఈవీని పరిచయం చేసేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఉన్న ఐసీ ఇంజిన్ క్రెటా, అల్కాజార్ నుండి డిజైన్ స్ఫూర్తిని తీసుకోనుంది. దీని అంచనా రేంజ్ దాదాపు 450 కి.మీ ఉండను ంది.టాటా హారియర్ ఈవీహారియర్ ఈవీ చాలా కాలంగా లైనప్‌లో ఉంది. త్వరలో భారతీయ రోడ్లపైకి రానుంది. టాటా మోటార్స్ 2024 25 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి హారియర్ ఈవీని విడుదల చేసేందుకు ప్రణాళికలు వేస్తోంది. ఇది 4 డ్రైవ్‌ట్రెయిన్‌తో దాదాపు 500 కిలోమీటర్ల రేంజ్‌తో వస్తుంది .మహీంద్రా ఎక్స్‌యూవీ700 ఈవీమహీంద్రా లగ్జరీ ఎస్‌యూవీ ఆధారంగా ఎలక్ట్రిక్ కారును కూడా పరిచయం చేయడానికి రెడీ అవుతోంది. దీనిపై ఇప్పటివరకు అవుతుందని అంచనా.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పోలీసులకు చుక్కలు చూపిస్తున్న మర్డర్ కేస్ వంద మందికిపైగా విచారణ, ఏడాదైనా వీడని మిస్టరీ..!

**వరంగల్ :** నగరంలో హర్రర్ సినిమా తరహాలో జరిగిన ఓ మర్డర్ కేసు పోలీసులకు చుక్కలు చూపిస్తోంది. ఓ వృద్ధురాలిని దారుణంగా హతమార్చిన దుండగులు, సాక్ష్యాధారాలు దొరక్కకుండా జాగ్రత్త పడగా%ొ% కేసును ఛేధించేందుకు పోలీసులు తలలు పట్టుకోవాల్సి వస్తోంది. ఇప్పటికే వంద మందికిపైగా అనుమానితులను విచారించినా ఫలితం లేకపోవడంతో ఏడాదైనా వృద్ధురాలి మర్డర్ కేసు మిస్టరీగానే మిగిలిపోయింది. ఈ ఘటన జరిగి ఏడాది అవుతున్న నేపథ్యంలో స్థానికుల్లో ఇప్పుడిదే చర్చ నడుస్తోంది.

క్రైమ్ సినిమా తరహాలో హత్యవరంగల్ ట్రై సిటీలోని కాజీపేట రహమత్ నగర్ కు చెందిన కన్నె విజయ(68) వడ్డీ వ్యాపారం నిర్వహిస్తుండేది. ఆమె భర్త భద్రయ్య అంతకు ఆరు సంవత్సరాల కిందటే చనిపోగా, విజయ తన కొడుకు కన్నె వీరఅశోక్ ఇంట్లో ఉంటూ వడ్డీల వ్యాపారం నడిపిస్తుండేది. ఈ క్రమంలో 2023 డిసెంబర్ 14న ఉదయం 10 గంటల ప్రాంతంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయిన విజయ ఆ తరువాత కనిపించకుండా పోయింది. సాయంత్రమైనా ఇల్లు చేరకపోవడంతో ఆమె కొడుకు, ఇతర కుటుంబ సభ్యులు రాత్రి 12.30 గంటల వరకు చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికారు. అయినా ఫలితం లేకపోవడంతో ఇంటికి చేరుకున్నారు.

ఈ క్రమంలో అర్ధ రాత్రి 2 గంటల ప్రాంతంలో వారి ఇంటికి కొద్ది దూరంలోని మరో గల్లీలో కుక్కలు విపరీతంగా మొరగడం మొదలు పెట్టాయి. ఒక్కసారిగా కుక్కల శబ్ధం కావడంతో అనుమానం వచ్చిన విజయ కొడుకు వీరఅశోక్, ఇతర కుటుంబ సభ్యులంతా కుక్కల వైపు పరుగులు తీశారు. దీంతో వారికి



తమ ఇంటి వైపు ఉన్న ఓ స్ట్రీట్ లైట్ కింద డెడ్ బాడీ కనిపించింది. విజయ మృతదేహం అర్ధనగ్నంగా ఉండగా, ఆమె జాకెట్ కొద్దిదూరంలో ఉన్న డ్రైనేజీ వద్ద రక్తంతో తడిసి ఉంది. విజయ తల వెనుక భాగంతో పాటు కుడి చేతి మధ్య వేలు కూడా పగిలిపోయి ఉన్నాయి. ఆమె ఒంటిపై ఉండాల్సిన రెండు తులాల బంగారం కనిపించకపోవడంతో బంగారం కోసమే ఆమెను హతమార్చి ఉంటారని అనుమానాలు వ్యక్తమయ్యాయి.ఆధారాలు చిక్కకుండా మర్డర్విజయను హతమార్చిన దుండగులు ఎలాంటి ఆధారాలు చిక్కకుండా చాలా జాగ్రత్త పడ్డారు. డిసెంబర్ 14న ఉదయం విజయ ఇంటి ముందు నుంచి బయటకు వెళ్లిపోగా, ఆ దృశ్యాలు ఆ మార్గంలోని ఓ ఇంటి సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. కానీ ఆమెను హత్య చేసిన దుండగులు ఎలాంటి సీసీ కెమెరాలు లేని, విజయ ఇంటి వెనకవైపు ఉన్న గల్లీ నుంచి వచ్చి డెడ్ బాడీని పడేసి వెళ్లిపోయారు. దీంతో ఆ కాలనీ వ్యవస్థ గురించి తెలిసిన వ్యక్తులే ఈ దారుణానికి పాల్పడి ఉంటారనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. అంతేగాకుండా విజయను హత్య చేసిన దుండగులు ఆమె ఒంటిపై రక్తపు మరకలు లేకుండా తుడిచేశారు. పోలీస్ డాగ్ స్క్వాడ్ కూడా వాసన పసిగట్టకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతోనే మర్డర్ జరిగిన అనంతరం పోలీస్ శునకాలు ఘటనా స్థలాన్ని పరిశీలించినా ఫలితం లేకుండా పోయిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.వంద మందిని విచారించినా ఫలితం శూన్యం..!వడ్డీ వ్యాపారం చేసే విజయ హత్యకు గురి కావడంతో ఆమె వద్ద అప్పు తీసుకున్న వారెవరైనా ఈ హత్య చేసి ఉంటారా అనే అనుమాలు వ్యక్తమయ్యాయి. అంతేగాకుండా పాత కక్షలు, కుటుంబ పరిస్థితులపై కూడా పోలీసులు ఆరా తీసి, మొత్తంగా ఈ కేసులో వంద మందికిపైగా విచారణ జరిపారు. అయినా అసలు ఆమెను చంపింది ఎవరు.. ఎందుకు చంపారనే విషయాలపై మాత్రం క్లారిటీ రాలేదు.నగల కోసం చంపిన వ్యక్తులు మృతదేహాన్ని సీసీ కెమెరాలు లేని మార్గంలో తీసుకు రావడానికి వారికి ఎవరైనా సహకరించారా.. ఆధారాలు దొరకకుండా జాగ్రత్త పడ్డారంటే చంపింది ప్రొఫెషనల్సా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సంచలనం కలిగించిన పెద్ద పెద్ద కేసులనే రోజుల వ్యవధిలో పరిష్కరించి ఎవర్ విక్టోరియస్ గా పేరుగాంచిన వరంగల్ పోలీసులు విజయ మర్డర్ కేసును సాల్వ్ చేయకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాజీపేట పోలీసులు విజయ మర్డర్ కేసును నీరుగారుస్తున్నారనే విమర్శలు వినిపిస్తుండగా, ఒక క్రైమ్ సినిమా తరహాలో చూడాలి.

# పోలీసులు బెదిరిస్తున్నారా.. అయితే ఈ నంబర్లకు కాల్ చేయండి!




**హైదరాబాద్ :** సమస్య పరిష్కారం కోసం ఎంతో మంది బాధితులు పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతున్నారు. కానీ.. అందరికీ న్యాయం లభించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా.. బాధితులనే పోలీసులు బెదిరించిన ఘటనలు లేకపోలేదు. దీంతో సమస్య పరిష్కారం కాక.. ఫిర్యాదు చేసే దారిలేక చాలామంది బాధలు పడుతున్నారు. అలాంటి వారి కోసం పోలీస్ ఉన్నతాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఇటీవలి కాలంలో పోలీస్ స్టేషన్లలో అధికారులు ఫిర్యాదు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో.. పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం, కేసుల నమోదులో పారదర్శకత పెంపొందించేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. నేరుగా ఫిర్యాదు చేసేందుకు డీపీవో, సీపీ కార్యాలయాల్లో ప్రత్యేకంగా కంప్లైంట్ సెల్ ఏర్పాటుచేశారు. దీంట్లో 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా సెల్ ఫోన్ నంబర్లు ఏర్పాటు చేశారు.కొన్ని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ ఫిర్యాదులను స్వీకరిస్తూ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. కానీ కొందరు పోలీస్ అధికారులు మాత్రం కంప్లైంట్ తీసుకోకుండా బెదిరింపు ధోరణితో వ్యవహ రిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో పైస్థాయి అధికారికి ఫిర్యాదు చేసేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ ఎదుట పైస్థాయి అధికారుల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల విభాగం నంబర్లను ప్రదర్శిస్తున్నారు. తాజాగా నిజామాబాద్ జిల్లాలో దీన్ని అమలు చేస్తున్నారు.ఫిర్యాదుల విభాగానికి వచ్చిన కంప్లైంట్‌లను పరిశీలించి చర్యలు చేపట్టేందుకు ప్రత్యేకంగా ఓ అధికారికి బాధ్యతలు అప్పగించారు. ఏదైనా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఫిర్యాదు అందితే.. బాధితుడి వివరాలు గోప్యంగా ఉంచుతూ కంప్లైంట్ తీసుకునేలా చర్యలు చేపడుతున్నారు. సర్కిల్‌లో ఫిర్యాదు చేసేలా అవగాహన కల్పిస్తున్నారు. అక్కడా కుదరకపోతే డివిజన్ స్థాయి అధికారికి సమస్యను విన్నవించుకునేందుకు ఉన్న అవకాశాన్ని తెలియజేస్తున్నారు.ఈ మూడు స్థాయిల్లోనూ కుదరకపోతే.. జీరో ఎఫ్ఐఆర్ కింద సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు సమాచారం. ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదులో పారదర్శకత పెంపొందించేందుకు కంప్లైంట్‌సెల్‌ను ఏర్పాటు చేశామని.. పోలీస్ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఇప్పటికే బాధితులు ఈ సెల్‌కు సమాచారం అందిస్తున్నారు. వాట్సప్ ద్వారా సమస్యలకు సంబంధించిన వీడియోలు, చిత్రాలను పంపే వీలు కూడా ఉంది.ప్రస్తుతం ఈ విధానం రాష్ట్ర వ్యాప్తంగా అమల్లో లేదు. అన్ని పోలీస్ స్టేషన్లలో ఇలాంటి నంబర్లు ప్రదర్శిస్తే.. న్యాయం జరగని బాధితులు ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇది మంచి ఫలితాలను ఇస్తోంది. ఇలాంటి విధానాన్నే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలనే డిమాండ్ ఉంది. అప్పుడే బాధితులను వినిపిస్తున్నాయి.

# ఫార్ములా ఈరేస్ కేసు ఏంటి..? కేటీఆర్ పై విచారణ అందుకేనా..?

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాలు హాట్ హాట్ గా సాగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరాడుతుండగాఅదే స్థాయిలో అధికార పార్టీ వైపు నుంచి రీసౌండ్ వస్తోంది. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చోటు చేసుకున్న అక్రమాలపై విచారణ జరుపుతామని పదే పదే చెబుతున్న కాంగ్రెస్ సర్కార్.. ఆ దిశగానే అడుగులు వేస్తోంది. ఇప్పటికే చాలా విషయాలపై ఏసీబీ విచారణ జరుగుతోంది. ఇందులో ఒకటిగా హైదరాబాద్ ఫార్ములా ఈరేసు కూడా ఒకటిగా ఉంది.ఈ కేసు విచారణ ఏసీబీ చేతుల్లోకి వెళ్లింది. అయితే ఈ కేసులో అప్పటి మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ ను విచారించాలని దర్యాప్తు సంస్థ యోచిస్తోంది. ఈక్రమంలోనే కేటీఆర్ విచారణకు కోసం ప్రభుత్వం గవర్నర్ అనుమతి కోరింది. అనుమతి కోసం కొద్దిరోజులుగా వేచిస్తుండగాతాజాగా రాజ్ భవన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో ఏసీబీ విచారణ స్పీడప్ అయ్యే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి.నోటీసులా..? అరెస్టాఈ కేసులో ప్రధానంగా కేటీఆర్ పేరు తెరపైకి వస్తోంది. ప్రభుత్వంలోని పెద్దలు కూడా ఆయన్నే టార్గెట్ చేస్తూ పలు ప్రశ్నాస్త్రాలను సంధిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రూ. 50 కోట్లపైకు పైగా నిధుల చెల్లింపులు జరిగాయని ప్రధానంగా ఆరోపిస్తున్నారు. ప్రభుత్వంలోని కీలక మంత్రులు కూడా కొద్దిరోజులుగా ఇదే అంశంపై కీలక వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు.కొద్దిరోజులు కిందటే సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు రాజ్ భవన్ కు వెళ్లి గవర్నర్ ను కలిశారు. పలు అంశాలపై చర్చించగా ఫార్ములా ఈ రేస్ కేసు విచారణ అంశం కూడా చర్చకు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. కేటీఆర్ ను విచారించేందుకు గవర్నర్ అనుమతి కోరినట్లు తెలిసింది. అయితే దీనిపై న్యాయసలహా తీసుకున్న రాజ్ భవన్ కార్యాలయం.. తాజాగా విచారణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.రాజ్ భవన్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన



నేపథ్యంలో%ొ% ఫార్ములా ఈ రేస్ వ్యవహారం మళ్లీ హాట్ టాపిక్ గా మారింది. అయితే ఈ కేసులో కేటీఆర్ ను విచారించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. దర్యాప్తు సంస్థ ముందుగా నోటీసులు ఇస్తుందా..? లేక అదుపులోకి తీసుకుంటుందా అనేది ఉత్కంఠను రేపుతోంది.

ఫార్ములా ఈరేసింగ్ కేసు ఏంటి..?గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా ఫార్ములా ఈ రేసింగ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ మేరకు విదేశీ సంస్థతో ఒప్పందం చేసుకుంది. 2023లో తొలిసారిగా ట్యాంక్ బండ్ పై భారీ ఏర్పాట్లు చేసి ఈవెంట్ నిర్వహించారు. 2023 ఫిబ్రవరి 11న నిర్వహించిన మొదటి ఫార్ములా-ఈ కార్ల పోటీకి మంచి స్పందన క్కూడా వచ్చింది. ఇది సక్సెస్ కావటంతో 2024 ఫిబ్రవరి 10న మరోసారి(సెషన్-10) నిర్వహించేందుకు ఫార్ములా-ఈ ఆపరేషన్(ఎఫ్ఈవో)తో పురపాలక పట్టణాభివృద్ధి సంస్థ (ఎంఏయూడీ) 2023 అక్టోబరులో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు హెచ్ఎండీఏ రూ.55 కోట్లు ఎఫ్ఈవోకు చెల్లించింది.

రెండోసారి ఈవెంట్ జరగాల్సి ఉండగా.. అప్పటికే రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి రావటంతో ఈ ఒప్పందాన్ని రద్దు చేసింది. ఎఫ్ఈవోకు చెల్లించిన రూ. 55 కోట్లపై విచారణకు ఆదేశించింది. ఆర్థిక శాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండానే ఈ డబ్బులను చెల్లించాలని గుర్తుంచింది. విదేశీసంస్థకు నిధుల బదిలీ ప్రక్రియలో కూడా ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా వ్యవహరించినట్లు ప్రాథమికంగా గుర్తించటంతో ఈ మొత్తం వ్యవహారపై దర్యాప్తునకు ఆదేశించింది. ఈ మేరకు ఈ కేసును ఏసీబీకి చేతికి అప్పగించింది.ఈ కేసు వ్యవహారంపై కేటీఆర్ పలుమార్లు స్పందించారు. ఈ-రేస్‌కు కోసం ప్రభుత్వం తరపున చేసిన ఖర్చు కేవలం రూ. 40 కోట్లు మాత్రమే అని కానీ హైదరాబాద్‌కు వచ్చిన ప్రయోజనం రూ. 700 కోట్లు అని క్లారిటీ ఇచ్చారు. ఇదే విషయాన్ని నీల్సన్ అనే సంస్థ కూడా చెప్పిందని గుర్తు చేశారు. ఫార్ములా ఈ-రేస్, మొబిలిటీ వీక్ అనే కార్యక్రమం ద్వారా దాదాపు రూ. 2,500 కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు.ఈ-రేస్‌ను ప్రభుత్వం తరపున కార్యక్రమంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు రూ. 55 కోట్లు ఖర్చు చేశామని కూడా చెప్పుకొచ్చారు. ఇందులో అరవింద్ కుమార్ తప్పు ఏం లేదని నేను ఈ మొత్తానికి బాధ్యత తీసుకుంటానని కూడా స్పష్టం చేశారు. పురపాలక శాఖలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, పురపాలక శాఖలో ఇంటర్నల్‌గా డబ్బు అడ్జస్ట్‌మెంట్ చేసుకోవచ్చని దీనికి కేబినెట్ అప్రూవల్ అవసరం లేదన్నారకు. హెచ్ఎండీఏ స్వతంత్ర బోర్డు అన్న కేటీఆర్ఈ-రేస్ కారణంగా 49 దేశాల్లో హైదరాబాద్ పేరు తెలిసేలా చేశామన్నారు. ఈ కేసులో ఎలాంటి విచారణకైనా సిద్ధమేనంటూ కామెంట్స్ కూడా చేశారు.

## జనవరి 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు
# అన్ని రకాల ప్రత్యేక దర్శనాలు రద్దు



**తిరుమల :** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10 నుంచి 19వ తేది వరకు వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యమిస్తూ పలు నిర్ణయాలు తీసుకుంది.

దర్శన టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తామని స్పష్టం చేసింది. టోకెన్లు లేని భక్తులను తిరుమలకు అనుమతిస్తామని, దర్శనం అవకాశం ఉండదని వెల్లడించింది. ఈ పది రోజుల పాటు చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, రక్షణ శాఖ, ఎన్ఆర్ఐ మొదలైన విశేష దర్శనాలు రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నామన్నారు. భారీ క్యూలైన్లు నివారించి గరిష్ట సంఖ్యలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు చేయించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. గోవిందమాల ధరించిన భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవని తెలిపారు.భక్తులకు కేటాయించిన టైంస్లాట్ ప్రకారమే క్యూలైన్ల వద్దకు చేరుకోవాలని , మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ బ్యూరోక్రాట్లు, మాజీ చైర్మన్ లను వైకుంఠ ఏకాదశి రోజున దర్శనాలకు అనుమతించబోమని స్పష్టం చేశారు. 3వేల మంది యువ శ్రీవారి సేవకులను, అవసరమైన మేరకు యువ స్కౌట్స్, గైడ్స్ ను నియమించుకుని వారి సేవలను క్యూలైన్ల నిర్వహణకు వినియోగించుకోనున్నట్లు అధికారులు వివరించారు.

# కేంద్రంలో ప్రభుత్వాన్ని రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి: అఖిలేష్ యాదవ్



**న్యూఢిల్లీ:** జమిలి ఎన్నికలకు సంబంధించిన 'ఒక దేశం, ఒకే ఎన్నిక' బిల్లు ప్రతిపాదనపై సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. ఇంత హడావిడి చేస్తున్న ప్రధాని మోదీ కేంద్రంలో ప్రభుత్వాన్ని రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. శనివారం పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చ జరిగింది. ప్రధాని మోదీ హాజరై ఈ చర్చలో పాల్గొని ప్రసంగించారు.కాగా, అఖిలేష్ యాదవ్ ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై మండిపడ్డారు. 'ఈ నివేదికలో 2,000 పేజీలు ఉంటాయని నేను అనుకుంటున్నా. నివేదిక ఏమిటో కూడా మాకు తెలియదు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' తీసుకురావడానికి వారు ఇంత హడావిడి చేస్తున్నారు. ప్రధాని మోడీ ఇవాళ (పార్లమెంట్‌కు) వస్తున్నారు. ప్రభుత్వాన్ని ఆయన రద్దు చేయాలి. రాజ్యాంగంపై చర్చ జరుగుతున్నప్పుడు ఇదే మంచి సమయం. మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి' అని మీడియాతో అన్నారు.

## దేశంలో ఈ నాలుగు రాష్ట్రాల్లోనూ అత్యధిక రోడ్డు ప్రమాదాలు..!
# వెల్లడించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ..!

**న్యూఢిల్లీ:** రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే దేశంలోని నాలుగు రాష్ట్రాల వివరాలను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో గడ్కరీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఏటా 1,78,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వీరిలో 60 శాతం మంది 18-34 ఏళ్ల మధ్య వయస్కులేనని తెలిపారు. 2024 చివరి నాటికి ప్రమాదాలు, మరణాలు 50 శాతం తగ్గుతాయని తాను చెప్పానన్నారు. ప్రమాదాల సంఖ్య తగ్గింపు విషయాన్ని పక్కనపెడితే.. పెరిగిందన్న విషయం ఒప్పుకోవడంలో తనకు ఎలాంటి సందేహం లేదన్నారు. ప్రభుత్వం తరపున ఎంత చేసినా ఇప్పటికీ చాలా మంది ప్రజలు చట్టానికి



భయపడడం లేదన్నారు. అత్యధిక రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ ముందున్నది. ఉత్తరప్రదేశ్‌లో 23,652, తమిళనాడులో 18,347, మహారాష్ట్రలో 15,366, మధ్యప్రదేశ్‌లో 13,798 ప్రమాదాలు జరిగాయన్నారు.దేశ రాజధాని ఢిల్లీలో 1,457 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని.. ఆ తర్వాత బెంగళూరులో 915 మంది, జైపూర్‌లో 850 మృతి చెందారన్నారు. ప్రమాదాల్లో ఇంత మంది చనిపోతున్నాయని చట్టానికి ఎవరూ పడడం లేదంటూ ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. కొందరు హెల్మెట్ ధరించడం లేదని.. కొందరు ట్రాఫిక్‌లో సిగ్నల్స్‌ని ఉల్లంఘిస్తున్నారని లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమసయంలో వివరించారు. భారతదేశంలో బస్సు బాడీలను తయారు చేయడంలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. బస్సుల్లో కిటికీలకు దగ్గరలో సుత్తి ఉండాలని.. ప్రమాదం జరిగిన సమయంలో సులువుగా బయటపడవచ్చన్నారు. అంతర్జాతీయ సదస్సులకు హాజరయ్యేందుకు వెళ్లినప్పుడల్లా భారత్‌లో రోడ్డు భద్రతా వ్యవస్థ గురించి మాట్లాడేందుకు ఇబ్బందికరంగా ఉంటుందని.. తలెత్తుకునే పరిస్థితి లేదని.. ముఖాన్ని దాచుకునే ప్రయత్నం చేస్తున్నానన్నారు. కొద్దిరోజుల కిందట కుటుంబం సైతం ప్రమాదం బారినపడ్డామని.. దేవుడి దయతో బతికి బయటపడ్డామన్నారు.

# ఆర్జీ కర్ మాజీ ప్రిన్సిపాల్‌కు బెయిల్‌పై.. కోల్‌కతాలో నిరసనలు



**హైదరాబాద్ :** లేడీ డాక్టర్ హత్యాచారం కేసులో ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌కు బెయిల్‌పై కోల్‌కతాలో నిరసనలు వెల్లువెత్తాయి.బాధిత ట్రైనీ డాక్టర్ తల్లిదండ్రులు, పలు వైద్య సంఘాలు, రాజకీయ పార్టీలు శనివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 'సీబీఐ ఏం ప్లాన్ చేస్తుందో మాకు తెలియదు. అయినప్పటికీ మేం ఆశ కోల్పోవడం లేదు. న్యాయం కోసం చివరి వరకు పోరాడుతాం. న్యాయ పోరాటం, వీధుల్లో పోరాటం కొనసాగుతాయి' అని బాధితురాలి తండ్రి అన్నారు.కాగా, పశ్చిమ బెంగాల్ జూనియర్ డాక్టర్స్ ఫ్రంట్ (డబ్ల్యూబీజేడీఎఫ్) శనివారం మధ్యాహ్నం కరుణామోయి నుంచి సాల్ట్ లేక్‌లోని సీబీఐ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించింది. సందీప్ ఘోష్‌కు బెయిల్ మంజూరు చేయడంపై జూనియర్ డాక్టర్లు మండిపడ్డారు. 'ఇవాళ ఘోష్ వంటి వ్యక్తులకు బెయిల్ మంజూరు చేశారు. రేపు ప్రసిద్ధ వైద్య కాలేజీలో తిరిగి నియమిస్తారు. మాకు న్యాయం జరిగే వరకు రోడ్లపైనే ఉంటాం. సీబీఐపై మాకు నమ్మకం ఉంది, కానీ ఆ సంస్థ ఏం చేస్తోంది?' అని ఆందోళన వ్యక్తం చేశారు.మరోవైపు కాంగ్రెస్, వామపక్ష అనుబంధ విద్యార్థి సంఘాలు కూడా పలు చోట్ల నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. సందీప్ ఘోష్‌కు బెయిల్ మంజూరు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 90 రోజుల వ్యవధిలో చార్జిషీట్ దాఖలు చేయడంలో సీబీఐ విఫలమైందని ఆరోపించారు.

## యూపీఐ చెల్లింపుల్లో మైలురాయి.. 11 నెలల్లో రూ.223 లక్షల కోట్ల పేమెంట్స్..!



**హైదరాబాద్ :** యూపీఐ లావాదేవీల్లో కీలక మైలురాయి రికార్డైంది. ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ నెలాఖరు వరకూ 15,547 కోట్ల లావాదేవీలు జరిగితే రూ.223 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ శనివారం 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా పోస్ట్ చేసింది. 'భారత్ ఆర్థిక వ్యవస్థ చడిజిటల్ పేమెంట్ విప్లవం దిశగా ప్రయాణిస్తోంది. 2024 జనవరి– నవంబర్ మధ్య 15,547 కోట్ల లావాదేవీల్లో రూ.223 లక్షల కోట్ల చెల్లింపులు జరి గాయి. ఇది భారత్ ఆర్థిక పరివర్తనపై ప్రభావం చూపుతుంది' అని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా కూడా యూపీఐ పేమెంట్స్‌కు ప్రాముఖ్యత పెరుగుతున్నదని పేర్కొంటూ 2024 అనే హ్యాష్ ట్యాగ్ జత చేసింది.ప్రస్తుతం ఏడు దేశాల్లో యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్ దేశాల్లోనూ యూపీఐ చెల్లింపులు జరుగుతున్నాయి. ఇది భారత్‌లో పెరిగిపోతున్న డిజిటల్ పేమెంట్స్ ప్రాధాన్యాన్ని తెలియజేస్తోంది. మొబైల్ ఫోన్ల ద్వారా వ్యక్తులు, వ్యాపారుల మధ్య రియల్ టైం లావాదేవీల దిశగా డిజిటల్ చెల్లింపుల పరివర్తన సాగుతోంది. 2015లో ఆర్బీఐ మద్దతుతో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) ప్రారంభించారు. యూఐడీఏఐ చైర్మన్, ఇన్ఫోసిస్ కో–ఫౌండర్ నందన్ నిలేకని సారథ్యంలోని కమిటీ.. దేశంలో సమర్థవంతమైన డిజిటల్ చెల్లింపుల ఫ్రేమ్ వర్క్ స్థాపించాలని ప్రతిపాదించింది. తదనుగుణంగా యూపీఐ ఏర్పాటు జరిగింది.

## నేను ఎలాంటి రాజీనామా చేయలేదు.. క్లారిటీ ఇచ్చిన మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్



మహారాష్ట్ర : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలే రాజీనామా చేశారంటూ వచ్చిన వార్తలను ఆయన కొట్టివేశారు. తాను ఎలాంటి రాజీనామా చేయలేదని క్లారిటీ ఇచ్చారు. వాస్తవానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా తన పదవీకాలం మూడేళ్లు మాత్రమేనని, కానీ తాను నాలుగేళ్లుగా అధ్యక్ష పదవిలో కొనసాగుతున్నానని ఆయన చెప్పారు.అయినా తాను పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ చేయడం, చేయకపోవడం అనేది తమ పార్టీ అంతర్గత వ్యవహారమని పటోలే వ్యాఖ్యానించారు. అయితే ప్రతి ఒక్కరికీ పార్టీ కోసం పనిచేసే అవకాశం దక్కాలని ఆయన అభిప్రాయపడ్డారు. మా పార్టీ గెలిచిన క్రెడిట్ తాను ఎన్నడూ తన ఖాతాలో వేసుకోలేదని, అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కూడా ప్రతి ఒక్కరూ బాధ్యులేనని ఆయన అన్నారు.కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతృ త్వంలోని ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి విజయం సాధిస్తుందని అంతా భావించారు. కానీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ మళ్లీ బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమికే మరాఠీ ప్రజలు పట్టంకట్టారు. దాంతో దేవేంద్ర ఫడ్నవీస్ నేతృత్వంలో సంకీర్ణ సర్కారును ఏర్పాటు చేశారు. ఏక్‌నాథ్ షిండే శివసేన పార్ట అధ్యక్షుడు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ ఎన్సీపీ పార్టీ చీఫ్ అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## రాత్రి పూట డిన్నర్ చేశాక వాకింగ్ చేస్తే.. ఎన్నో అద్భుతమైన ఫలితాలు..!

**హైదరాబాద్ :** మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వ్యాయామం చేయాలన్న సంగతి తెలిసిందే. అయితే వ్యాయామం అంటే మరీ కష్టపడి జిమ్‌లలో కసరత్తులు చేయాల్సిన పనిలేదు. రోజూ కనీసం 30 నిమిషాల పాటు సాధారణ వాకింగ్ చేసినా చాలు. ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఉదయం వాకింగ్ చేయడం వల్ల రోజంతా మెటబాలిజం ఎక్కువగా ఉంటుంది. ఇది క్యాలరీలను కరిగిస్తూనే ఉంటుంది. కనుకనే ఉదయం వ్యాయామం చేయాలని వైద్యులు చెబుతుంటారు. అయితే కేవలం ఉదయం మాత్రమే కాదు.. రాత్రి పూట భోజనం అనంతరం కూడా వాకింగ్ చేయాలి. దీంతో మరింత ఎక్కువ ప్రయోజనం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. రాత్రి పూట డిన్నర్ చేసిన అనంతరం వాకింగ్ చేయడం ఎన్నో మంచి ఫలితాలను ఇస్తుందని వారు అంటున్నారు.అధిక బరువు, షుగర్ లెవల్స్..రాత్రి పూట భోజనం చేసిన అనంతరం కనీసం 10 నిమిషాల పాటు తేలికపాటి నడక కొనసాగించాలి. రాత్రి పూట మన మెటబాలిజం తగ్గుతుంది. కానీ వాకింగ్ చేస్తే మెటబాలిజంను పెంచుకోవచ్చు. దీంతో రాత్రి మనం నిద్రించినా కూడా మన శరీరం క్యాలరీలను ఖర్చు చేస్తూనే ఉంటుంది. ఫలితంగా మనం నిద్రలో ఉన్నా కూడా మన శరీరంలోని కొవ్వు కరుగుతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా రాత్రి పూట డిన్నర్ తరువాత వాకింగ్ చేస్తే ఎన్నో మంచి ఫలితాలను పొందవచ్చు. ఇక రాత్రి పూట భోజనం అనంతరం వాకింగ్ చేయడం వల్ల షుగర్ లెవల్స్‌న అదుపులో ఉంచుకోవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం రాత్రి డిన్నర్ తరువాత వాకింగ్ చేసేవారి ఫాస్టింగ్ షుగర్ లెవల్స్ చాలా వరకు తగ్గాయని తేల్చారు. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఫాస్టింగ్ షుగర్ లెవల్స్‌ను



తగ్గించుకునేందుకు గాను రాత్రి పూట డిన్నర్ చేసిన అనంతరం వాకింగ్ చేయాలి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేసే విషయం.కొలెస్ట్రాల్ లెవల్స్..కొలెస్ట్రాల్ లెవల్స్ అధికంగా ఉన్నవారు రోజూ కచ్చితమైన డైట్‌ను పాటిస్తూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అప్పుడే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. అయితే రాత్రి పూట భోజనం చేసిన అనంతరం కాసేపు వాకింగ్ చేయడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ గణనీయంగా తగ్గుతాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు రోజూ రాత్రి వాకింగ్ చేస్తే ఎంతగానో ఫలితం ఉంటుంది. అలాగే రోజూ రాత్రి వాకింగ్ చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. అజీర్తి ఉండదు. భోజనం చేసిన వెంటనే గ్యాస్ వస్తుందని, కడుపు ఉబ్బరంగా ఉంటుందని భావించే వారు రాత్రి పూట భోజనం చేసిన అనంతరం కాసేపు వాకింగ్ చేస్తే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. రాత్రి పూట డిన్నర్ అనంతరం వాకింగ్ చేయడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.గుండె ఆరోగ్యానికి..సాధారణంగా భోజనం చేసిన వెంటనే శరీరంలో రక్త సరఫరా మొత్తం జీర్ణాశయం వైప చేరుతుంది. కానీ రాత్రి తిన్న అనంతరం వాకింగ్ చేస్తే రక్త సరఫరా మెరుగు పడుతుంది. హైబీపీ ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేస్తుంది.

## అన్నదాతకు తీపి కబురు.. వచ్చే నెల నుంచి తాకట్టు లేకుండా రూ.2లక్షల లోన్ మంజూరు..!



**హైదరాబాద్ :** అన్నదాతలకు భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) శుభవార్త చెప్పింది. ఎటువంటి ఆస్తుల తాకట్టు లేకుండా తీసుకునే రుణ పరిమితిని రూ.2 లక్షలకు పెంచేసింది. 2025 జనవరి ఒకటో తేదీ నుంచి తాకట్టు లేకుండా రూ.2 లక్షల వరకూ పంట రుణం తీసుకో వచ్చు. చిన్న, సన్నకారు రైతులకు పంటల సాగు వ్యయం భారం కాకుండా ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. రోజురోజుకు ద్రవ్యోల్బణం పెరిగిపోవడం, ఖర్చులు పెరగడంతో రైతులకు రుణ పరపతి సౌకర్యం మెరుగు పర్చాల్సిన అవసరం ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ తెలిపింది. తాజా నిర్ణయం వల్ల 86 శాతం మంది రైతులకు లబ్ధి చేకూ రుతుందని పేర్కొంది.తాజా నిర్ణయం మేరకు ఆదేశించింది.

# ఈసారి వేగవంతంగా ఫలితాలు

**హైదరాబాద్ :** తెలంగాణ గ్రూప్–2 పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. నాంపల్లి టీజీపీఎస్సీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్ 2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రకటించారు. గత 10 రోజులుగా పరీక్షల నిర్వహణ ప్రతి అంశాన్ని సమీక్షిస్తున్నా మన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతా యన్నారు. అభ్యర్థులు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై నమ్మకముంచి పరీక్షలు రాయాలని కోరారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోవద్దని సూచించారు.2022లో నోటిఫికేషన్ విడుదల, సుప్రీంకోర్టు, హైకోర్టు కేసుల్లో గెలిచి పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తున్నామని బుర్రా వెంకటేశం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1368 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పరీక్షలు రాయాలని సూచించారు.ఈసారి వేగంగా ఫలితాలురాష్ట్ర వ్యాప్తంగా 5.51 లక్షల మందికి పైగా అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలు రాయనున్నారని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ప్రశ్నా పత్రాలకు సంబంధించి 58 స్టోరేజ్



పాయింట్లు పెట్టామన్నారు. 2015లో గ్రూప్ 2 నోటిఫికేషన్ అమలుకు చాలా సమయం పట్టిందని, కానీ ఈసారి చాలా వేగంగా ఫలితాలు ఇస్తామని బుర్రా వెంకటేశం తెలిపారు."గ్రూప్–2 పరీక్షలను పూర్తిస్థాయి సన్నద్ధతతో పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తుంది. అభ్యర్థులు తమ మెరిట్ ను నమ్ముకుని పరీక్షలు రాయండి. సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశాము. ఇవాళ్టి నుంచే సీసీ కెమెరాలు వర్కింగ్ లో ఉన్నాయి. పరీక్ష పేపర్ ఓపెన్ దగ్గర నుంచి ప్రతి విషయాన్ని మోనిటర్ చేస్తాము. పరీక్ష పేపర్ లో ఏముందనేది అభ్యర్థికి తప్ప ఇంకెవ్వరికీ తెలియదు"–బుర్రా వెంకటేశం783 పోస్టులకు 5.51 లక్షల మంది దరఖాస్తులు"65 వేల మంది సిబ్బంది పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థుల పరీక్షలు రాసేందుకు ఉంటారు. పోలీసులు, ఇతర సిబ్బందితో కలిసి మొత్తం 75 వేల మంది సిబ్బంది గ్రూప్–2 విధుల్లో ఉంటారు. 783 పోస్టులకు 5,51,847 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకూ 70–80 శాతం హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారు. 4 లక్షలకు పైగా అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతారని భావిస్తున్నాం.
ఎవరి ఓఎమ్ఆర్ షీట్ లో వాళ్లే పరీక్ష రాయాలి. బయోమెట్రిక్ వేయకుండా పరీక్ష రాసేందుకు వీలుండదు.యూపీఎస్సీ తరహాలో పరీక్షలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఈ నెల 18, 19 తేదీల్లో పబ్లిక్ కమిషన్ సభ్యులు ఢిల్లీకి వెళ్తున్నాము. ఈ రెండు రోజులు యూపీఎస్సీ, చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషన్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ...సభ్యులతో చర్చించి కాంపిటేటివ్ పరీక్షల నిర్వహణపై సమగ్ర నివేదిక రూపొందిస్తాం. జనవరి నెలాఖరుకు ప్రభుత్వానికి యాక్షన్ ప్లాన్ ఇస్తాం"–టీజీపీఎస్సీ చైర్మన్, బుర్రా వెంకటేశం

# పులి దాడిలో మహిళకు తీవ్ర గాయాలు..

**హైదరాబాద్ :** ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం దేద్రా గ్రామంలో తెల్లవారుజామున చిరుతపులి దాడిలో ఒక మహిళ గాయపడింది. అడవి సమీపంలో ఉన్న పశువుల కొట్టం దగ్గరికి మహిళ వ్యక్తిగత అవసరాల కోసం వెళ్లింది. ఈ సమయంలో ఒక్కసారిగా చిరుతపులి దాడి చేసింది.బాధితురాలిని భీమా బాయిగా గుర్తించారు. పులి దాడి చేసిన సమయంలో భీమాబాయి కేకలు వేసింది. వెంటనే స్థానికులు ఆమెను రక్షించారు. అటవీ అధికారులకు సమాచారం అందించారు. ఆమెను ఆదిలాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) కు తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. అటవీ శాఖ ఆమె చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించింది. ఆమె ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తూనే ఉంది.పశువులను వేటాడేందుకు చిరుతపులి గ్రామంలోకి ప్రవేశించిందని, కానీ భీమాబాయిని చూసి దాడి చేసిందని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలోని అడవుల్లో దాదాపు 13 చిరుతపులులు



ఉన్నాయి. ఇవి తరచుగా పశువులను వేటాడుతున్నాయని అంటున్నారు.ఇటీవల ఈ ప్రాంతంలో పులుల దాడులు దడ పుట్టిస్తున్నాయి. నవంబర్ 29న, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో పత్తి కోస్తుండగా 21 ఏళ్ల మోర్లే లక్ష్మి అనే మహిళ పులి దాడిలో మరణించింది. మరుసటి రోజు సమీపంలోని గ్రామంలో రౌతు సురేష్ అనే రైతుపై కూడా అదే పులి దాడి చేసింది.కొండా సురేఖ దిగ్భ్రాంతి..భీమా బాయిపై చిరుతపులి దాడి ఘటన పట్ల మంత్రి కొండా సురేఖ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (పిసిసిఎఫ్) ఆర్.ఎం. డోబ్రియాల్‌తో మాట్లాడారు. సంఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.మహారాష్ట్ర నుండి ఆదిలాబాద్‌లోకి చిరుతపులి ప్రవేశించి.. పశువుల కోసం తిరుగుతుందని అటవీ శాఖ అధికారులు మంత్రికి వివరించారు. పశువుల మంద వద్దకు వస్తున్నప్పుడు ఆ మహిళ కదలికలపై భయపడి చిరుత దాడి చేసినట్లు వివరించారు. గాయపడిన మహిళకు రిమ్స్‌లో తక్షణ వైద్య సహాయం అందించామని చెప్పారు.ఆమె పరిస్థితి మెరుగు పడుతోందని.. పూర్తిగా కోలుకున్న తర్వాత ఆమెను డిశ్చార్జ్ చేస్తామని చెప్పారు. బాధితురాలికి ఇప్పటికే ఆర్థిక సహాయం అందించినట్లు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మంత్రికి వివరించారు.

# గురుకుల విద్యార్థులకు గుడ్ న్యూస్, ఇకపై లంచ్ లో మటన్ కూడా



**హైదరాబాద్ :** గురుకుల పాఠశాలల్లో ఇటీవల వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు కలకలం రేపాయి. ఓ విద్యార్థిని సైతం మృతి చెందడం, విషయం హైకోర్టు వరకూ వెళ్లడంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌పై ఫోకస్ పెట్టింది. తనిఖీల పేరిట గురుకులాల బాటపట్టింది. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో పరిస్థితులను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులతో పాటు ప్రభుత్వ యంత్రాంగం హాస్టల్స్, గురుకులాల్లో తనిఖీలు చేపట్టారు.హాస్టళ్లలో ఇకపై మటన్ కూడాఇకపై హాస్టల్ విద్యార్థులకు రుచికరమైన, పోషకాహారం అందించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ప్రస్తుతం అందిస్తున్న డైట్‌లో పలు మార్పులు చేస్తూ పౌష్టికాహార మెనూ సిద్ధం చేసింది. ప్రభుత్వ హాస్టళ్లలో ప్రతి ఆదివారం చికెన్ పెడుతున్నారు. అయితే ఇకపై విద్యార్థులకు మటన్ కూడా పెట్టబోతున్నారు. లంచ్ లో నెలలో రెండు సార్లు మటన్, నాలుగు సార్లు చికెన్ పెట్టనున్నారు. నాన్ వెజ్ ఆహారం పెట్టినప్పుడు సాంబార్, పెరుగు కూడా పెడతారు. నాన్ వెజ్ తినని విద్యార్థులకు ఆ రోజుల్లో మీల్ మేకర్ వంటకం పెడతారు. నాన్ వెజ్ లేని మిగతా రోజుల్లో మధ్యాహ్న భోజనంలో గుడ్డు అందిస్తారు.సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో పిల్లల చదువుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఖర్చును భవిష్యత్తు తరాలను నిర్మించడానికి పెడుతున్న పెట్టుబడిగా మాత్రమే చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం కామన్ డైట్‌ను ప్రారంభించారు. పలువురు విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధికారులతో కలిసి భోజనం చేశారు.అంతకముందు జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...సాంఘిక సంక్షేమ పాఠశాలల ప్రమాణాలను పెంచాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పెంచడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రైవేటు విద్యా సంస్థలతో పోల్చితే ప్రభుత్వ స్కూళ్లల్లో క్వాలిఫైడ్ టీచర్లు, మంచి వసతులు, మంచి జీతాలు ఉన్నా, ఎందుకు ప్రమాణాలు పెంచలేకపోతున్నామో ఆత్మవిమర్శ చేసుకోవలసిన అవసరం ఉందన్నారు.వాళ్లే రాష్ట్ర సంపద"రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 లక్షల మంది చదువుతుంటే, 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో టాలెంట్ ఎక్కువగా ఉంటుందని, ప్రభుత్వ స్కూళ్లలో తక్కువగా ఉంటదన్న అపోహను తొలగించాల్సిన అవసరం ఉంది. ఈ స్కూళ్లల్లో చదువుతున్న వారు అనాథలు కాదు. వాళ్లు రాష్ట్ర సంపద అన్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. 8 ఏళ్ల నుంచి డైట్ ఛార్జీలను పెంచలేదు. 16 ఏండ్లుగా కాస్మోటిక్ ఛార్జీలను పెంచలేదు. ప్రజా ప్రభుత్వం అన్నీ పరిశీలించి 40 శాతం మేరకు డైట్ ఛార్జీలను 212 శాతం కాస్మోటిక్ ఛార్జీలను పెంచాం"– సీఎం రేవంత్ రెడ్డిప్రతి నెలా డైట్ ఛార్జీలు విడుదలగతంలో ఆరు నెలలకో సంవత్సరానికో ఒకసారి డైట్ ఛార్జీలు విడుదల ఆరోపించారు.

# ఒక సంవత్సరంలో బ్యాంక్ సేవింగ్స్ ఖాతాలో ఎంత మొత్తంలో డిపాజిట్ చేయొచ్చు?

**హైదరాబాద్ :** ఆదాయ పన్ను అధికారుల దర్యాప్తు నుండి తప్పించుకోవడానికి మీరు ఒక ఆర్థిక సంవత్సరంలో మీ బ్యాంక్ పొదుపు ఖాతాలో ఎంత నగదును డిపాజిట్ చేయవచ్చు?.. అలాగే, ఒక ఆర్థిక సంవత్సరంలో ఎంత మొత్తాన్ని ఉపసంహ రించుకోవచ్చో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం, ఒక ఆర్థిక సంవత్సరంలో పొదుపు ఖాతాలో మొత్తం నగదు డిపాజిట్లు లేదా ఉపసంహరణలు రూ .10 లక్షలకు మించకూడదని పర్సనల్ ఫైనాన్స్ నిపుణులు అంటున్నారు. అలాగే, ఒక రోజులో ఒక వ్యక్తి నుంచి గరిష్ఠంగా రూ. 2 లక్షలకు మించి నగదును సేవింగ్స్ ఖాతాలోకి పొందడం సాధ్యం కాదు. ఒక ఆర్థిక సంవత్సరంలో (ఏప్రిల్ 1–మార్చి 31) మీ పొదుపు ఖాతాల్లో రూ .10 లక్షలకు మించి నగదు డిపాజిట్ చేస్తే ఆదాయ పన్ను శాఖకు నివేదించాలి. ఇలాంటి లావాదేవీలు అనేక ఖాతాల్లో విస్తరించినప్పటికీ బ్యాంకులు వాటిని బహిర్గతం చేయాల్సి ఉంటుంది.ఒక ఆర్థిక సంవత్సరంలో రూ .10 లక్షలకు మించి వస్తే ఏమి జరుగుతుంది?"రూ. 10 లక్షల పరిమితిని




మించితే అధిక విలువ కలిగిన లావాదేవీగా పరిగణిస్తారు. ఆదాయపు పన్ను చట్టం, 1962 లోని సెక్షన్ 114 బి కింద బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు ఈ విషయాన్ని ఆదాయపు పన్ను శాఖకు నివేదించాలి. ఒక్క రోజులో రూ.50,000 కంటే ఎక్కువ మొత్తంలో డిపాజిట్ చేస్తే, పాన్ నంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. మీకు పాన్ లేకపోతే ప్రత్యామ్నాయంగా ఫారం 60/61 సమర్పించాలి" అని ట్యాక్స్ 2విన్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు అభిషేక్ సోనీ అన్నారు.ఐటీ నోటీసులకు ఎలా స్పందిస్తారు?
అధిక విలువ కలిగిన నగదు లావాదేవీలకు సంబంధించి ఆదాయ పన్ను శాఖ నుంచి ఒకవేళ నోటీసు వస్తే, ఆ లావాదేవీలకు సంబంధించి, తగిన ఆధారాలు ఉండాలి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily



# వైవిధ్యభరితమైన పాత్రలో వస్తున్న అనుష్క 'ఘాటీ'

కెరీర్ బిగినింగ్‌లో గ్లామర్ పాత్రల్లో ఓ వెలుగు వెలిగింది అనుష్క. అయితే.. 'అరుంధతి' తర్వాత ఆమె నుంచి రెగ్యులర్ గ్లామర్ పాత్రలు కాకుండా, అభినయానికి ఆస్కారమున్న పాత్రల్నే ఆడియన్స్ ఆశించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఆమె చేసిన వేదం, బాహుబలి ఫ్రాంచైజీ, రుద్రమదేవి, సైజ్ జీరో, భాగమతి, నిశ్శబ్దం, మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాలు ఆమెను నటిగా గౌరవప్రదమైన స్థానంలో కూర్చోబెట్టాయి. ఆ వరుసలో ఆమె చేస్తున్న మరో వైవిధ్యమైన సినిమానే 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఉత్తరాంధ్ర గంజాయి తోటల నేపథ్యంలో సాగే విభిన్న కథాచిత్రమని తెలుస్తున్నది. ఇందులో అనుష్క పాత్ర ఊహలకు అతీతంగా ఉంటుందని సమాచారం. ఇటీవల విడుదలైన టీజర్‌లో.. అనుష్క బస్‌లో ఓ వ్యక్తిని మర్డర్ చేసే సన్నివేశం సినిమాపై అంచనాలు పెంచేసింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ 80 శాతం పూర్తయింది. ట్కక్లైమాక్స్ షూట్ మాత్రమే మిగిలివుంది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా నడుస్తున్నది. జనవరి చివరివారం నుంచి ట్కక్లైమాక్స్ షూట్ ఉంటుందని తెలుస్తున్నది. ఏప్రిల్ 18న చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సాయిమాధవ్ బుర్రా ఈ సినిమాకు సంభాషణలు అందిస్తున్న విషయం తెలిసిందే.



# యానిమల్ బ్యూటీ చేసేవన్నీ ఆ పాత్రలే..!

తెలుగు దర్శకుడు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో వచ్చిన 'యానిమల్' సినిమాతో తృప్తి డిమ్రి ఓవర్ నైట్ స్టార్ అయ్యింది. ఆ సినిమాలో రణబీర్ కపూర్‌తో చేసిన రొమాంటిక్ సీన్స్‌తో పాటు, నటనతోనూ మెప్పించింది. యానిమల్ సినిమా వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సొంతం చేసుకున్న నేపథ్యంలో హీరోయిన్‌గా నటించిన రష్మిక మందన్న కంటే తృప్తి డిమ్రికి ఎక్కువ ఫేం దక్కింది. బాలీవుడ్‌లో ఈ అమ్మడు ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. 2023లో యానిమల్ సినిమా వచ్చింది. ఆ ఏడాది చివర్లో వచ్చిన యానిమల్ తర్వాత వరుసగా సినిమా ఆఫర్లు త్రిప్తి తలుపు తట్టాయి అంటూ బాలీవుడ్ మీడియాలో కథనాలు వచ్చాయి. యానిమల్ వంటి బిగ్గెస్ట్ మూవీ తర్వాత చిన్నా చితకా సినిమాలు చేయకూడదు అనే ఉద్దేశ్యంతో వచ్చిన ప్రతి ఒక్క ఆఫర్‌ని ఓకే అని చెప్పకుండా ఆచితూచి ఎంపిక చేసుకుంటూ నటించింది. ఈ ఏడాది తృప్తి నుంచి మూడు సినిమాలు వచ్చాయి. బ్యాడ్ న్యూస్ కి మంచి స్పందన వచ్చింది. భూల్ భులయ్యా 3 బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఈ ఏడాదిలో మూడు సినిమాలతోనూ మంచి పేరును సొంతం చేసుకోవడంతో పాటు డీసెంట్ హిట్‌లను సొంతం చేసుకున్న తృప్తి వచ్చే ఏడాది మరిన్ని సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇక్కడ తృప్తి ని అభిమానించే వారు కొందరు ఆమె విషయంలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 2024లో ఆమె నటించిన మూడు సినిమాల్లోనూ అందాల ఆరబోతకి పరిమితం అయ్యింది. కొన్ని సీన్స్‌లో యాక్టింగ్‌తో మెప్పించినా మొత్తంగా ఆమెను గురించి మాట్లాడితే స్కిన్ షో గురించి మాట్లాడుతూ ఉన్నారు. అందుకే ముందు ముందు ఆమె చేస్తున్న సినిమాలు, చేయబోతున్న సినిమాల విషయంలో కాస్త జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. స్కిన్ షో వరకే చేస్తే తక్కువ కాలంకే ఆమె ఫేడ్ ఔట్ అయ్యే ప్రమాదం ఉంది. కనుక నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంపిక చేసుకోవడం మాత్రమే కాకుండా సినిమా కథలో ప్రాముఖ్యత ఉన్న పాత్ర అయితేనే ఎంపిక చేసుకోవాలని అభిమానులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బాహుబలి చూసి ప్రభాస్‌కు అభిమానిని అయ్యా..

**మాళవికా మోహనన్**



ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కిస్తోన్న చిత్రం 'ది రాజాసాబ్' ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా నటిస్తున్నారు నటి మాళవికా మోహనన్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ప్రభాస్‌తో యాక్ట్ చేయడం గురించి మాట్లాడారు. అంతేకాకుండా ఆయనపై తనకున్న ఇష్టాన్ని తెలియజేశారు. 'బాహుబలి 1, 2' చిత్రాలు చూసిన తర్వాత నేను ప్రభాస్‌కు అభిమానిని అయ్యా. ఆయనతో ఒక్కసారైనా వర్క్ చేయాలని కలలు కన్నా. అలాంటి సమయంలో నాకు 'సలార్' నుంచి అవకాశం వచ్చింది. ప్రశాంత్ నీల్ ఒక రోల్ కోసం అడిగారు. ఆ క్షణం ఎంతో సంతోషించా. నా కల నెరవేరుతుం దనుకున్నా. అనుకోని కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ చేయలేకపోయా. కొన్ని నెలల తర్వాత మారుతి నుంచి 'రాజాసాబ్' కోసం ఆఫర్ వచ్చింది. నేను ఆశ్చర్యపోయా. ప్రభాస్ మూవీతో నేను తెలుగు లోకి ఎంట్రీ ఇవ్వాలని రాసి పెట్టి ఉన్నట్టు ఉంది అనుకున్నా" అని మాళవికా మోహనన్ తెలిపారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861